Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 78 | గురువారం | నవంబర్ 27, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 01 | Issue No :78 | Thursday | 27 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



**దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో**

## రాజ్యాంగమే మార్గదర్శి

» రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ : దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగమే మార్గదర్శి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ సభలో ఆమె ప్రసంగిస్తూ . శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా.. రాజ్యాంగానికి లోబడి ఉన్నామన్నారు. రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందని, మన ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం ఇది అని చెప్పారు.

2 పేజీలో..



**బలమైన ప్రజాస్వామ్యానికి**

## రాజ్యాంగ విధులు పునాది

» ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ దేశ పౌరులనుద్దేశించి రాసిన లేఖలో దేశంలోని పౌరులందరూ రాజ్యాంగ విధులను నెరవేర్చాలని కోరారు. ఇది వికసిత్ భారత్ నిర్మాణానికి అర్థవంతంగా దోహదపడు తుంది అని ఆయన లేఖలో పేర్కొన్నారు. మన రాజ్యాంగం ఒక స్పష్టత, దృఢనిశ్చయంతో దేశ పురోగతికి మార్గనిర్దేశం చేస్తున్న పవిత్ర పత్రం.

2 పేజీలో..




## దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

- తుపాన్‌గా బలపడిన తీవ్రవాయుగుండం.
- ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు అలర్ట్
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వార్నింగ్
- తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర- వాయువ్య దిశగా కదులుతూ తీవ్రఅల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. మలక్కా జలసంధి ప్రాంతంలో సెన్యార్ తుపాన్ గా బలపడిన తీవ్రవాయుగుండం.

- మిగతా 2లో..

# రాజ్యాంగం హక్కులే కాదు.. విధులూ ఇచ్చింది



**విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకే మాక్ అసెంబ్లీ నిర్వహణ**

- మాక్ అసెంబ్లీలో విద్యార్థులు అదరగొట్టారు
- మహిళలను అవమానించేలా విమర్శలు ఉండకూడదు
- సంవిధాన్ దివస్-రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- రాజ్యాంగ విలువలు పుస్తకాన్ని స్పీకర్, మంత్రులతో కలిసి ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుని ముందుకెళ్తేనే ఏదైనా సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సంవిధాన్ దివస్-రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై తిలకించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "మాక్ అసెంబ్లీలో విద్యార్థులు అదరగొట్టారు. సమర్థవంతంగా మాక్ అసెంబ్లీని నిర్వహించిన విద్యార్థులను చూస్తోంటే ముచ్చటేస్తోంది. ఎక్కడా తడబడకుండా ఆత్మ విశ్వాసంతో చక్కగా మాట్లాడిన విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అసెంబ్లీని మరిపించేలా సెటప్ వేశారు. విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడమే మాక్ అసెంబ్లీ నిర్వహణ ముఖ్య ఉద్దేశం. 28 ఏళ్ల వయసులోనే నేను ఎమ్మెల్యేగా అసెంబ్లీలోకి అడుగుపెట్టాను.

2 లో



**చంద్రబాబుగారూ ఇకనైనా రైతులను**

## పట్టించుకోండి

- వ్యవసాయ రంగం సమస్యలపై దృష్టి పెట్టండి
- లేని పక్షంలో వారితో కలిసి ఉద్యమం చేస్తాం
- వైసీపీ అధినేత వైయస్ జగన్ హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి,కడప/పులివెందుల : రాష్ట్రంలో వ్యవసాయ రంగం, రైతాంగం దుస్థితికి అద్దం పడుతున్న అరటి రైతుల కడగండ్లను మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ వైయస్సార్ కడప జిల్లాలో స్వయంగా చూశారు. పులివెందుల నుంచి బ్రాహ్మణపల్లి చేరుకున్న ఆయన, అక్కడ అరటి రైతులను కలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి జరిగిన నష్టాన్ని ఆరా తీశారు. కిలో అరటికి చివరకు 50 పైసలు కూడా రాకపోవ డంతో, దాన్ని అలాగే వదిలేస్తున్నామని, లేదా పశువులకు వేస్తున్నామన్న రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇంత జరుగుతున్నా, ప్రభుత్వం ఏ మాత్రం ఆదుకోవడం లేదని చెప్పారు.

2 పేజీలో..



## 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే..

- 2029లో మళ్లీ మేమే వస్తాం
- వైసీపీ నేతలు రాసిపెట్టుకోండి
- రాజోలు గడ్డపై పవన్ సవాల్

5వ పేజీలో

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ప్రజా క్షేత్రంలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో మార్పు రావడం లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వైసీపీ నేతలపై మండిపడ్డారు. రాజోలులో పల్లె పండుగ 2.0 పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వైసీపీ వాళ్ల బూతులు మారడం లేదు. వాళ్ల బుద్ధి మారడం లేదు.

**అరటి రైతుల పేరుతో**

## జగన్ మళ్లీ మోసం..

- రైతుల్ని మోసం చేసిన జగన్ కు రైతు కోసం మాట్లాడే హక్కు లేదు
- వైసీపీ హయాంలోనే రైతులు వీధులపైకి, మాజీ సీఎంకు మార్కెట్ ఇన్‌టర్వెన్షన్ అనే పదం కూడా తెలియదు
- ఎక్స్‌పోర్టుల పేరుతో ఇంకో అబద్ధం, గణాంకాలు, అవార్డులు అన్నీ కల్పితం
- 2,500 కోట్లు పెట్టామంటారు- ఒక్క యూనిట్ అయినా కనిపిస్తుందా?
- ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వని వైసీపీ ప్రభుత్వం, ఇప్పుడు విపత్తుల కథలు
- మంత్రిగా అచ్చెన్నాయుడు



**గత ఐదేళ్ల పాలన మరచిపోయారా?**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : కడప జిల్లాలో అరటి రైతుల పేరుతో మళ్లీ అబద్ధాల ప్రచారం ప్రారంభించిన జగన్ తీరు ప్రజలను మోసం చేసే మరో ప్రయత్నమే తప్ప వాస్తవాలతో ఎలాంటి సం బంధం లేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఐదేళ్ల పాటు వ్యవసాయ రంగాన్ని అధ్వాన్న స్థితికి నెట్టిన జగన్ ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం కామెడీగా ఉందన్నారు.

2 పేజీలో..

జగన్ పాలనలోనే రైతులు వీధులపైకి వచ్చారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ అంటే ఏమిటో ఆయన ప్రభుత్వానికి తెలియదు. రైతులను ఆదుకోవాల్సిన ఆర్బీకేలను లంచాల గూళ్లుగా మార్చి అరటి, టమోటా, ఉల్లి వంటి పంటలను నేలమట్టం చేసిన ప్రభుత్వం జగన్‌దే అని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో రైతులు కన్నీళ్లు పెట్టుకుని, ఎంత క్షోభకు గురయ్యారన్న విషయాన్ని గుర్తుచేసుకోవాలని అన్నారు.

**గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు**

## అలసత్వం

**23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు**

» నారా లోకేష్ సంచలన నిర్ణయం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ జోనల్ కో-ఆర్డినేటర్లతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. పార్టీపై నిర్లక్ష్యం, కార్యకర్తలను పట్టించుకోని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్, గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు ఫార్మల్ నోటీసులు జారీ చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు.

మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దని నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి పార్టీ శ్రేణులకు శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో, 10 రోజుల్లో పార్టీ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని, అంతకు ముందు అన్ని పెండింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

2 పేజీలో..

**కర్ణాటక సిఎం మార్పు ఉంటుందనే**

## ఊహాగానాలు..

» అలాంటి సమస్యల్ని మేము పరిష్కరిస్తాం : ఖర్గే

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధిష్టానం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను తొలగించి.. ఆ పదవిని ఉపముఖ్యమంత్రి డి.కె శివకుమార్‌కు కట్టబెడుతుందని ఊహాగానాలు ఊపందుకున్నాయి. 2023 ఎన్నికల ఫలితాల అనంతరం సిద్ధరామయ్య, డికె శివకుమార్ చెరి రెండున్నరేళ్లు సిఎం పదవిలో ఉండాలని ఒప్పందం చేసుకున్నట్లు వార్తలొస్తున్నాయి.

2 పేజీలో..





## సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఏఈవో ధర్మారెడ్డి

**హైకోర్టు ఆదేశాలతో కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ**

వివరాలు 2లో..

## ట్రక్కును ఢీ కొట్టిన కారు.. ఐదుగురు మృతి




ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చంపా జిల్లాలో ఓ కారు, ట్రక్కు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

# సంపాదకీయం

## రాజకీయ రణక్షేత్రాలుగా గ్రామాలు !




గ్రామాల్లో మళ్లీ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ హడావిడి జోరందుకుంది. పార్టీ రహితంగానే ఎన్నికలు జరగనున్నప్పటికీ అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే సర్పంచ్ పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో గ్రామాలు ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా పల్లె పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించగా, మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో నిర్వహించే గ్రామ పంచాయతీల పేర్లను యంత్రాంగం ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. కాగా, దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి పార్టీ రహితమే అయినా, పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే ఇప్పటికే ఓసారి సర్కారు చేసిన హడావుడిని నమ్మి ఆశావహులు, భారీగా ఖర్చు చేసి షెడ్యూల్ రద్దు కావడంతో నిరాశ చెందారు. ఇప్పుడు మరోసారి షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. కోర్టులో కేసు ఉందని తెలిసినా సర్కారు చేసిన హడావుడిని నమ్మిన ఆశావహులు, ఇప్పటికే తమ ప్రయత్నాల్లో మునిగి తేలారు. ఆ మేరకు భారీగా ఖర్చు చేశారు. నిజానికి ఎన్నికల నిబంధనల ప్రకారం చూస్తే.. సర్పంచ్, వార్డు మెంబర్ల విషయానికొస్తే ఐదు వేలకు పైగా జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థి 2.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 50వేలు.. అలాగే ఐదు వేల లోపు జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 30వేలలోపు ఖర్చు చేయాలి. అయితే ఆచరణలో జరిగే ఖర్చులకు ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనలకు ఎప్పుడూ పొంతన ఉండదన్న విషయం తెలిసిందే. అయితే సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గుచూపుతారు. కానీ, గతంలోనే షెడ్యూల్ జారీచేయగా, అప్పుడు చాలా మంది అభ్యర్థులు భారీగా ఖర్చు పెట్టారు. తీరా ఆ షెడ్యూల్ రద్దుకావడంతో తీవ్ర నిరాశ చెందారు. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇది లా ఉంటే పల్లెల్లో పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహలాడుతున్నాయి. పార్టీ రహిత ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు అప్పడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. గతంలో ఓ మారు నోటిఫికేషన్ విడుదల, రద్దు కావడంతో అప్పటికే సిద్ధంగా ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీకి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు జరుగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తరవాత నిర్వహించాలని నిర్ణయించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే ఎన్నికలు జరుగబోతున్నాయి. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మూడు వారాల సమయంలోనే మొత్తం పక్రియ ముగియనుండంతో గ్రామాలు కేంద్రంగా రాజకీయ పార్టీలు బలాబలాలకు రంగం సిద్ధం అయ్యింది. 27తో తొలి దశ ఎన్నికల పక్రియ మొదలై డిసెంబర్ 17తో మూడో దశ పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. అదికూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పోలింగ్ జరగ నుండడంతో గ్రామాల్లో ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు. డిసెంబర్ 11న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ

ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో నామినేషన్ల పర్వం కూడా వెంటనే మొదలయ్యింది. సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇక మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల సంఘం నుంచి ఎన్నికల ప్రకటన ఉంటుందని తెలిసి హడావిడిగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిందని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. మరోవైపు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కూడా పంపిణీ చేశారు. కొన్ని చోట్ల రుణాల పంపిణీ సంపూర్ణంగా అందివ్వలేదు. మొత్తానికి చీరల పంపిణీని ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో మహిళా లోకం నుంచి స్పందన ఎలా ఉంటుందన్నది చూడాలి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుండటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. తొలి విడతలో ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. రెండో విడతలో పోటీ చేసే వారికి షెడ్యూల్ జారీ నుంచి మొదలు పెడితే అదనంగా నాలుగైదు రోజులు కలిసి వస్తోంది. తుది విడతలో పోటీ చేసే వారికి దాదాపుగా మూడు వారాల సమయం దక్కుతోంది. ప్రచారానికి అధిక సమయం దక్కడం ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా తుది విడత అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా గ్రామాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

### సీఐడీ విచారణకు హాజరైన

## మాజీ ఏఈవో ధర్మారెడ్డి

**హైకోర్టు ఆదేశాలతో కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ**

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి,** తిరుమల శ్రీవారి పరకామణి డాలర్ల చోరీ కేసు విచారణలో భాగంగా టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మారెడ్డి ఈరోజు సీఐడీ ఎదుట హాజరయ్యారు. విజయవాడలోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో ఏడీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలోని అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. ఈ కేసులో భాగంగానే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని నిన్న సీఐడీ అధికారులు ప్రశ్నించిన విషయం తెలిసిందే. 2023 ఏప్రిల్ 7న తిరుమల పరకామణిలో 920 అమెరికన్ డాలర్లను సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తూ పట్టుబడ్డారు. అప్పట్లో టీటీడీ విజిలెన్స్ విభాగంలో ఎస్సైగా ఉన్న సతీశ్ కుమార్ ఫిర్యాదుతో తిరుమల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అదే ఏడాది మే 30న రవికుమార్‌పై చార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. అయితే, తదనంతర పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీఐడీ చేపట్టింది. డిసెంబర్ 2వ తేదీలోగా దర్యాప్తు నివేదికను సమర్పించాల్సి ఉంది. ఈ కేసులో అత్యంత కీలకమైన విషయం ఏమిటంటే, తొలుత ఫిర్యాదు చేసిన ఎస్సై సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ కేసుకు సంబంధించి విచారణ కోసం రైలులో తిరుపతి వస్తుండగా, ఆయన రైల్వే ట్రాక్‌పై శవమై కనిపించడం ఇటీవల తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో సీఐడీ విచారణలో పలువురు ఉన్నతాధికారులను ప్రశ్నిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## కర్ణాటక సిఎం మార్పు ఉంటుందనే ఊహాగానాలు..

ఈ నేపథ్యంలో ఇలాంటి సమస్యల్ని రాహుల్‌గాంధీ, సోనియాగాంధీతో కూడిన పార్టీ హైకమాండ్ పరిష్కరిస్తుంది అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం అన్నారు. ఈ ఊహాగానాలపై ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. 'అక్కడ ప్రభుత్వం ఏమి చేస్తుందో అక్కడి ప్రజలు మాత్రమే చెప్పగలరు' అని పార్టీలో తలెత్తిన అంతర్గత సంఘర్షణను ఆయన తక్కువ చేసి మాట్లాడారు. కానీ అలాంటి సమస్యల్ని మేము పరిష్కరిస్తాము. హైకమాండ్‌లోని వ్యక్తులు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ నేను కలిసి కూర్చుని దీనిపై చర్చిస్తాము. అవసరమైన మధ్యవర్తిత్వం మేము అందిస్తాము అని ఖర్గే అన్నారు.

### రాజ్యాంగం హక్కులే కాదు...

# విధులూ ఇచ్చింది

ఏ పని అయినా పద్ధతిగా చేయడం చిన్నతనం నుంచే అలవాటు చేసుకున్నాను. మా యూనివర్సిటీ వీసీ నన్ను లెక్చరర్ అవ్వమంటే నేను రాజకీయాల్లోకి వెళ్లి ఎమ్మెల్యే అవుతానని చెప్పాను. అయితే ఒక్క విజన్ ఉంటే చాలదు. దాన్ని ఆచరణలో పెట్టగలగాలి. అతి చిన్న వయసులోనే నేను ఎమ్మెల్యే అయ్యాను. 9 సార్లు ఎమ్మెల్యేగా ప్రజలు నాకు అవకాశం ఇచ్చారు. 30 ఏళ్లకే మంత్రి, 45 ఏళ్లకే ముఖ్యమంత్రినయ్యాను. నాలుగోసారి సీఎంగా పనిచేస్తున్నాను. స్పీకర్ అయ్యన్నపాత్రుడు 7 సార్లు ఎమ్మెల్యేగా, 2 సార్లు ఎంపీగా పనిచేశారు."అని సీఎం చంద్రబాబు అన్నారు.

**రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకెళ్లాలి**

'మనది ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దారు. దేశ పౌరులకు ఆయన ఇచ్చిన ఆయుధం రాజ్యాంగం. రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రతి భారత పౌరుడు తెలుసుకోవాలి. ఓటు హక్కు వజ్రాయుధం . దీంతో ప్రభుత్వాలను మార్చవచ్చు. మన భవిష్యత్ కు రూపకల్పన చేసుకోవచ్చు. వచ్చే ఎన్నికల నాటికి మాక్ అసెంబ్లీ నిర్వహించిన విద్యార్థులందరికీ ఓటు హక్కు వస్తుంది. మాక్ అసెంబ్లీలో ఎక్కువమంది మహిళలు ఉండటం సంతోషాన్ని కలిగిస్తోంది. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక దేశం మనదే. అమెరికాలో ఇప్పటి వరకూ మహిళ ప్రెసిడెంట్ కాలేదని, మనదేశంలో రాష్ట్రపతి, ప్రధానులయ్యారని'అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఛాయ్ వాలా దేశానికి ప్రధాని**

'ఛాయ్ వాలా దేశానికి ప్రధాని అవ్వడమే కాకుండా దేశ దశ, దిశ మార్చారంటే అది మన రాజ్యాంగం గొప్పతనం. సాధారణ కుటుంబం నుంచి అబ్దుల్ కలామ్ రాష్ట్రపతి అయ్యారు. భారతరత్నగా నిలిచారు. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్మ రాష్ట్రపతి అయ్యారు. సాధారణ కుటుంబంలో పుట్టిన నేను 4వసారి ముఖ్యమంత్రి అయ్యానంటే అది రాజ్యాంగం ఇచ్చిన అవకాశమే. రాజ్యాంగం మనకు ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధుల్ని అందించింది. కొందరు హక్కుల కోసం పోరాడతారు కానీ బాధ్యతలు మాత్రం నిర్వర్తించరు. దేశంలో ఎవరూ రాజ్యాంగానికి అతీతులు కాదు. అందరూ రాజ్యాంగానికి బద్ధులై ఉండాలి. శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు రాజ్యాంగం చూపిన బాటలో నడవాలి. సమాజహితం కోసం చట్ట సభలకు రావాలి. కానీ వ్యక్తిగత కక్షల కోసం కాదు. ఏ దేశానికైనా పబ్లిక్ పాలసీలు అవసరం. నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ విప్లవానికి నాంది పలికాం. ఇంజనీరింగ్ కాలేజీలు, జిల్లాకో మెడికల్ కాలేజీ పెట్టాం. నాలెడ్జ్ ఎకనామీలో తెచ్చిన ఐటీ పాలసీ వల్ల తలసరి ఆదాయం పెరిగింది. నేడు వందల దేశాల్లో మన తెలుగువారు ఉద్యోగాలు పొందుతున్నారు.' అని సీఎం అన్నారు.

**ఆకతాయిలు హేళన చేస్తే ధైర్యంగా ఎదుర్కోవాలి :** 'మహిళలంటే ఒకప్పుడు చిన్నచూపు ఉండేది. మొదటిసారిగా మహిళలకు న్యాయం జరగాలని ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది ఎన్టీఆర్. మహిళా యూనివర్సిటీ తెచ్చారు. నేను వచ్చాక డ్వాక్రా వ్యవస్థను స్థాపించి మహిళల ఆర్థిక ప్రగతికి బాట వేశాను. విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాం. సోషల్ మీడియాకు అడ్డూ, అదుపూ లేకుండా పోతోంది. ఇష్టానుసారంగా పోస్టులు పెడుతున్నారు. మహిళలపై వ్యక్తిత్వహననం చేస్తున్నారు. దీనికి అడ్డుకట్ట పడాలి. ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలి. ఆకతాయిలు అవహేళన చేస్తే ధైర్యంగా ఎదుర్కోవాలి. సమాజంలో ఆడపిల్లల్లా ఏడవద్దు, గాజులు తొడుక్కున్నావా లాంటి మాటలు మాట్లాడటం మానుకోవాలి'అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మోదీ నాయకత్వంలో దేశానికి ప్రపంచఖ్యాతి**

'భిన్న కులాలు, మతాలు, జాతులు ఉన్న భారత దేశం ఐక్యంగా ఉండలేదని ఆ నాటి బ్రిటిష్ ప్రధాని విన్ స్టన్ చర్చిల్ మనల్ని అవహేళన చేశాడు. ప్రధాని మోదీ బలమైన నాయకత్వంలో ప్రపంచంలోనే 4వ ఆర్థిక వ్యవస్థగా భారత్ మారింది. అతి త్వరలో ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా మారనుంది. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాకారం చేసుకుందాం. చిన్నతనంలో లాంతరు వెలుగులో చదువుకున్న నేను 1999లో విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చాను. ఇప్పుడు ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకునే స్థాయికి వచ్చాం. విద్యార్థులు వినూత్నంగా ఆలోచన చేయాలి. ఏది మంచి, ఏది చెడు అనే ఆలోచన శక్తి పిల్లలకు రావాలి. వారికి విలువల గురించి తెలియజేయాలనే ఉద్దేశంతోనే చాగంటి కోటేశ్వరరావుని నియమించాం.'అని ముఖ్యమంత్రి అన్నారు. మాక్ అసెంబ్లీ తర్వాత విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి ప్రతిజ్ఞ చేశారు. కాన్సిటిట్యూషన్ ఆఫ్ ఇండియా ఫర్ చిల్డ్రన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబుగారూ ఇకనైనా రైతులను పట్టించుకోండి

మొదటి పేజీ తరువాయి

వారి బాధలన్నీ విన్న వైయస్ జగన్, ఆ తర్వాత అక్కడే మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం, రైతుల సమస్యల పట్ల, ప్రభుత్వ ఉదాసీనతను ప్రశ్నించిన ఆయన, ఇకనైనా సీఎం చంద్రబాబు మారకపోతే, రాబోయే రోజుల్లో అందరితో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.
"రైతు ఏ పరిస్థితుల్లోనూ కష్టపడకూడదు. వారికి అగచాట్లు రాకూడదు అని చెప్పి, తపన పడిన ప్రభుత్వం మాది. అదే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతుల బ్రతుకులు మొత్తం తిరోగమనమే. ఈ 18 నెలల కాలంలో దాదాపు 16 సార్లు ప్రకృతి వైపరీత్యాలు.. అతివృష్టి, అనావృష్టితో రైతులు చాలా నష్టపోయారు. వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం ఉన్నా, వారికి చంద్రబాబు ఇచ్చింది బోడి సున్నా.
మొన్నటి మొంథా తుపాన్ నష్టాన్ని కూడా తక్కువ చేసి చూపుతున్నారు. దాదాపు రూ.1100 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సి ఉంది. అది కూడా ఎగరగొట్టిన పరిస్థితి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా ఎగ్గొడుతూ, రైతులకు హక్కు అయిన, ఉచిత పంటల బీమా ఇవ్వకుండా, వారి హక్కులు కాలరాశారు.
**ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. ఉచిత పంటల బీమా ఊసే లేదు:** మా ప్రభుత్వ హయాంలో 80 లక్షల రైతులకు ఉచిత పంటల బీమా సదుపాయం కల్పించాం. ఆ విధంగా దాదాపు రూ.7400 కోట్లు అందించాం. ఈరోజు రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులు ఉంటే, కేవలం 18 లక్షల మంది రైతులకు పంటల బీమా సదుపాయం ఉంది. మరి మిగిలిన వారి పరిస్థితి ఏమిటి?. విపత్కర పరిస్థితుల్లో రైతులను ఆదుకునే నాథుడే లేడు. ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. హక్కు అయిన ఉచిత పంటల బీమా లేదు. చంద్రబాబు వచ్చాక, ఎరువులు సైతం బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి. మరోవైపు పెట్టుబడి ఖర్చులు దారుణంగా పెరిగాయి. వారికి పెట్టుబడి సాయం కూడా అందడం లేదు. నాడు మా ప్రభుత్వ హయాంలో రైతులకు ఏటా రూ.13,500 క్రమం తప్పకుండా ఇచ్చాం. పంట వేసే సమయాల్లో మూడు విడతల్లో ఆ మొత్తం ఇచ్చాం. ఏ ఏడాది కూడా దాని ఎగ్గొట్టలేదు. ఈ పెద్దమనిషి చంద్రబాబుగారు, రైతు భరోసా ఎగ్గొట్టి, అన్నదాతా సుఖీభవ అన్నాడు. పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేలు ఇస్తానని చెప్పి, తొలి ఏడాది పూర్తిగా ఎగ్గొట్టాడు. రెండేళ్లకు మొత్తం రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.10 వేలు ఇచ్చి, మిగిలింది ఎగ్గొట్టాడు.
అలా రైతులకు పెట్టుబడి సాయం తగినట్లు లేదు. ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. ఉచిత పంటల బీమా లేదు.
చంద్రబాబు, మీకు ఒకే విషయం చెబుతున్నాం. ఇంకా మీరు రైతులను పట్టించుకోకపోతే, వారితో కలిసి ఉద్యమం చేస్తాం. మీరు ఇకనైనా మారకపోతే, రాబోయే రోజుల్లో వీళ్లందరి తరపున తీవ్రమైన ఉద్యమాలు జరుగుతాయి. ఇంకా చంద్రబాబునాయుడుని గద్దె దింపే కాలం త్వరలోనే వస్తుంది. దేవుడు కూడా మొట్టికాయలు వేస్తాడు. ప్రజలు కూడా ఆయన్ను దింపే రోజులు త్వరలోనే వస్తాయని" వైయస్ జగన్ అన్నారు.

## గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు అలసత్వం

మొదటి పేజీ తరువాయి

పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు కార్యకర్తలను, ప్రజలను విస్మరిస్తున్నారని లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డేస్ నిర్వహించకపోవడం, ప్రజా దర్బార్‌లు ఏర్పాటు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంమన్నారు. ఇలాంటి 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు గుర్తించామని.. వారికి జోనల్ కో-ఆర్డినేటర్లు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ఇది ముందస్తు హెచ్చరిక అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది మంగళగిరి ప్రజా దర్బార్‌కు రావడం ఎందుకని ప్రశ్నించిన లోకేశ్, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో వారాంతాపు గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించాలని, మంత్రులు కూడా టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ సెషన్లలో పాల్గొనాలని సూచించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన కార్యకర్తలను మరచిపోకూడదన్నారు. వారికి ప్రాధాన్యత, గౌరవం ఇవ్వడం మా బాధ్యత. ఈ బాధ్యతను తానే తీసుకుంటానన్నారు. అని చెప్పుకొచ్చారు. జోనల్ కో-ఆర్డినేటర్లు డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథి కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని, పెన్షన్ పంపిణీ స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాలు, క్యాడర్ రివ్యూలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై వివరణాత్మక రిపోర్టులు సమర్పించాలని, నాయకత్వం రివ్యూ చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కారం కావాలని నారా లోకేష్ భావిస్తున్నారు. అయితే చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. దాని వల్ల వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలు చెప్పుకునేందుకు నారా లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నప్పుడు వస్తున్నారు.

### బలమైన ప్రజాస్వామ్యానికి

# రాజ్యాంగ విధులు పునాది

అందుకే 2015లో ఎన్‌డిఎ ప్రభుత్వం నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా గుర్తించింది అని మోడీ గుర్తు చేశారు. మన రాజ్యాంగం ఎంత శక్తివంతమైనదంటే.. ఒక సాధారణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం నుండి వచ్చిన నాలాంటి వ్యక్తిని 24 సంవత్సరాలకు పైగా నిరంతర ప్రభుత్వ అధిపతిగా పనిచేయడానికి వీలు కల్పించింది. 2014లో నేను మొదటిసారి పార్లమెంటుకు వచ్చి, ప్రజాస్వామ్యానికి గొప్ప దేవాలయం మెట్లను తాకి నమస్కరించిన క్షణాలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. మళ్లీ 2019లో ఎన్నికల ఫలితాలు తర్వాత, నేను సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులోకి ప్రవేశించినప్పుడు నేను రాజ్యాంగానికి నమస్కరించి, గౌరవ సూచికంగా దాన్ని నా నుదుటిపై ఉంచుకున్నాను. ఈ రాజ్యాంగం నాలాగే చాలా మందికి కలలు కనే శక్తిని, దాని దిశగా పనిచేసే శక్తిని ఇచ్చింది అని మోడీ అన్నారు. ఈ రాజాంగ దినోత్సవం చాలా ప్రత్యేకమైనది. సర్దార్ వల్లభాయి పటేల్, భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని సూచిస్తుంది. వీరిద్దరూ మన దేశానికి మహత్తరమైన కృషి చేశారు. సర్దార్ పటేల్ దార్శనిక నాయకత్వం భారతదేశ రాజకీయ ఏకీకరణను నిర్ధారించింది. పటేల్ చూపిన స్ఫూర్తి ధైర్యసాహసాలే ఆర్టికల్ 370, 35 (ఎ)లకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు మాకు మార్గనిర్దేశం చేశాయి. జమ్మూకాశ్మీర్‌లో భారత రాజ్యాంగం ఇప్పుడు పూర్తిగా అమలులో ఉంది. ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, అణగారిన వర్గాలకు అన్ని రాజ్యాంగ హక్కులను నిర్ధారిస్తుంది. మన గిరిజన వర్గాలకు న్యాయం, గౌరవం, సాధికారత కల్పించాలనే భారతదేశం యొక్క సంకల్పానికి భగవాన్ బిర్సా ముండా జీవితం ప్రేరణనిస్తూనే ఉంది అని మోడీ అన్నారు. ఈ సంవత్సరం మనం వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నాము. బకించంద్ర చటర్జీ రాసిన మాటలు యుగయుగాలుగా భారతీయుల సమిష్టి సంకల్పంతో ప్రతిధ్వనిస్తాయి. అదే సమయంలో మనం శ్రీ గురు తేగ్ బహదూర్ జీ 350వ బలిదానం వార్షికోత్సవాన్ని స్మరించుకుంటున్నాము. ఆయన జీవితం, త్యాగం, మనల్ని ధైర్యం, కరుణ, శక్తితో ప్రకాశింపజేస్తూనే ఉన్నాయి. ఇంతటి గొప్ప వ్యక్తిత్వాలు, మనం సాధించుకున్న మైలురాళ్లు.. మన విధుల యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ ప్రాథమిక విధులను తెలియజేస్తాయి. 2049 నాటికి రాజ్యాంగం ఆమోదించి వంద సంవత్సరాలవుతుంది. మనం రూపొందించే విధానాలు, నేడు మనం తీసుకునే నిర్ణయాలు, మన సమిష్టి చర్యలు రాబోయే తరాల జీవితాలను రూపొందిస్తాయి అని మోడీ లేఖలో తెలిపారు. అలాగే దేశ పౌరులు ఎల్లప్పుడూ తమ మనస్సులలో దేశం పట్ల విధులను ప్రధానంగా ఉంచుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండి మొదటిసారి ఓటర్లుగా తమ ఓటును వేసిన వారిని గౌరవించాలి. పాఠశాలలు, కాలేజీల్లో రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని సూచించారు. మన యువతలో బాధ్యతను, దేశ పౌరులమనే గర్వాన్ని మనం ప్రేరేపించినప్పుడు, వారు జీవితాంతం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటారు. ఈ నిబద్ధత భావన బలమైన దేశానికి పునాది అని మోడీ దేశ పౌరులనుద్దేశించి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగమే మార్గదర్శి

ప్రజల స్వాభిమానాన్ని కాపాడే ఎన్నో హక్కులను కల్పించిందన్నారు. రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు అని తెలిపారు. సామాజిక న్యాయం సాధనలో భాగమే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అని ద్రౌపది ముర్మ అన్నారు.

## దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. 24 గంటల తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. విశాఖపట్నం, కొనసీమ, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెం.మీ. వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తమిళనాడులో పలు జిల్లాలకు అలర్ట్ ప్రకటించారు. మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్రవాయుగుండం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది.అల్పపీడనం, తుపాను ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరి కోతలు జోరుగా సాగుతున్న క్రమంలో వెంటనే కుప్పలు వేసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచించింది.పండిన ధాన్యాన్ని తడవకుండా భద్రపరచుకోవాలని, తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి సూచించింది. రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని అన్నదాతలకు సూచించింది.


## అరటి రైతుల పేరుతో జగన్ మళ్లీ మోసం...

ఎగుమతుల పేరుతో జగన్ చెబుతున్న సంఖ్యలన్నీ వంద శాతం అబద్ధం. తన హయాంలో 3 లక్షల టన్నులు ఎగుమతి చేశామని చెప్పడం పూర్తిగా కల్పితం. కేంద్రం నుంచి అవార్డులు తీసుకువచ్చామన్న మాటకే ఎలాంటి రికార్డు లేదు. ఇదంతా జగన్ ప్రచార బృందం తయారు చేసిన అబద్ధాల మేళా మాత్రమే అని అన్నారు.
కూటమి ప్రభుత్వ హయాంలో మార్కెట్ స్టెబిలైజేషన్, సబ్సిడీలు, ఎరువుల పంపిణీ అన్ని పూర్తిగా పారదర్శకంగా జరుగుతున్నాయి. రైతు బతికితేనే రాష్ట్రము బతుకుతుంది అన్నది మా ప్రభుత్వ నిజమైన సంకల్పం. కాబట్టి జగన్ అబద్ధాలు పక్కనపెట్టి ఆత్మపరిశీలన చేసుకోవాలి. మీ ఐదేళ్ల పాలనలో రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇప్పుడు మీరు మాట్లాడే ప్రతి మాట, మీ పాలనలో జరిగిన దారుణాలకు మీరే ఇచ్చుకునే సర్టిఫికేట్ లాంటిదే. కాబట్టి జగన్ రాజకీయ ప్రయోజనాల కోసం అబద్ధాలు ప్రచారం చేయకుండా, నిజాలు అర్థం చేసుకొని మాట్లాడాలి. రైతుల కోసం పనిచేయడం అంటే నాటకీయ ఆరోపణలు చేయడం కాదు. కూటమి ప్రభుత్వం రైతు బతుకును కాపాడేందుకు, వారికి గిట్టుబాటు ధరలు అందించేందుకు, అంతర్జాతీయ మార్కెట్లను తెరవడానికి పటిష్టమైన అడుగులు వేస్తోంది. ఈ ప్రభుత్వ లక్ష్యం రైతు సుఖమే కానీ జగన్ లక్ష్యం మాత్రం రైతు కష్టాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకోవడం మాత్రమే అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## ట్రక్కును ఢీ కొట్టిన కారు..

### ఐదుగురు మృతి

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎదురుగా వస్తున్న ట్రక్కును ఎస్‌యూవీ కారు బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. జంజగీర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుక్తి గ్రామంలో మంగళవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.**



# రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత



**- పీఠికలోని ప్రతి అక్షరం రాజ్యాంగ విశిష్టతను చాటిచెప్పేదే- రాజ్యాంగం స్ఫూర్తి బాటలో నడిచి.. ఉత్తమ పౌరులుగా ఎదగాలి- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

భారత ప్రజలకు అనుక్షణం తోడుగా, నీడగా ఉంటూ వస్తున్న రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమున్నత భారత రాజ్యాంగం చూపిన బాటలో నడిచి ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠిక స్ఫూర్తిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వతంత్ర భారతావనిని అత్యుత్తమ ప్రజాస్వామ్య వ్యవస్థతో సగర్వంగా నిలిపిన రాజ్యాంగాన్ని 1949, నవంబర్ 26న ఆమోదించుకోవడం జరిగిందని.. దేశ చరిత్రలో అపూర్వమైన ఈ ఘట్టానికి గుర్తుగా ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని వేడుకగా జరుపుకుంటున్నామని వివరించారు. రాజ్యాంగ పీఠికలోని ప్రతి అక్షరం రాజ్యాంగ విశిష్టతను చాటిచెబుతోందని.. ఈ పీఠికలో పొందుపరిచిన రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాలు, ఆదర్శాలను తెలుసుకోవడం ద్వారా మనం ఎంత గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామనేది స్పష్టమవుతుందన్నారు. రాజ్యాంగ విశిష్టతను తెలుసుకోవడమనేది ఏదో ఒక్క రోజుకే పరిమితం చేసుకోకుండా ప్రతి రోజూ రాజ్యాంగం గొప్పదనాన్ని గుర్తు చేసుకుంటూ ప్రగతి పథంలో పయనించాలని సూచించారు. రాజ్యాంగ రూపకల్పనకు విశేష కృషిచేసిన డా. బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల బాటలో యువత నడుస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

# రైతుల ఇంటింటి వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్న అధికారులు



ప్రజాభూమి, ముదిగుబ్బ

సంకేపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమం అధికార వ్యవస్థను నేరుగా రైతు గడపదాకా తీసుకెళ్లింది. గ్రామస్థాయిలోనే రైతుల సమస్యలు తెలుసుకుని, తక్షణ సూచనలు ఇవ్వాలన్న లక్ష్యంతో అధికారులు ఇంటింటా సర్వే నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కేంద్రీకరణ చేసుకుని అమలు చేస్తున్న పథకాలు, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పంట బీమా, నష్టపరిహారం, పంటల సాంకేతిక సలహాలు... గ్రామంలో ఎలా పనిచేస్తున్నాయో పరిశీలించారు. ఏ పథకం ఏ రైతుకు చేరింది? ఏ సమస్య ఎక్కడ అడ్డంకి అవుతోంది? అన్న వివరాలను సిబ్బంది నమోదు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు చదివి వినిపిస్తూ... పంట దశల వారీగా రైతులకు అవసరమైన మార్గదర్శకాలు, ధాన్య నష్టాలకు సరైన రక్షణ, సంక్షేమ పథకాల ప్రయోజనాలు వేగంగా అందేలా చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. MPDO శకుంతల, వ్యవసాయాధికారి రవీంద్ర, వ్యవసాయ సిబ్బంది ఆషా, భువనేశ్వరి, ప్రియాంక, నాగరాజు రైతులతో ప్రత్యక్ష సమావేశం నిర్వహించారు. పంటల్లో కనిపిస్తున్న పురుగు వ్యాధులు, నీటి సమస్యలు, విత్తన నాణ్యత, ఎరువుల లభ్యత, మార్కెట్ ధరలు వంటి అంశాలను విపులంగా తెలుసుకుని, తక్షణ సూచనలు అందించారు. పర్యటనలో భాగంగా అధికారులు రైతుల పొలాల్లో పంటల పెరుగుదలను పరిశీలించి, ఎక్కడ ఏ సమస్య ముందు పరిశీలించి అక్కడే పరిష్కార మార్గాలు చెప్పారు. కార్యక్రమంతో గ్రామంలో "ఇలా నేరుగా వచ్చి వింటేనే మా సమస్యలు బయటపడతాయి, పరిష్కారం దొరుకుతుంది" అని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు.సంకేపల్లిలో నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమం... ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నదని రైతులకు నమ్మకం కలిగించినట్లయింది. కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 13న జాతీయ మెగా లోక్ అదాలత్

## -రాజీ మార్గంలో కేసులు పరిష్కరించడమే లక్ష్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించడం కోసం అందరూ సహకరించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. బుధవారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మీ హారిక కోట, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యతో కలిసి జాతీయ మెగా లోక్ అదాలత్ పై ఏడీజే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీజే మాట్లాడుతూ, పోలీసులు తమ తమ పోలీస్ స్టేషన్ల రాజీ కాదగిన కేసులను పరిశీలించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఉన్నత న్యాయస్థానం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగానే కేసులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ముందస్తుగానే కేసులను గుర్తించి న్యాయాధికారుల దృష్టికి తీసుకువస్తే కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆయా న్యాయస్థానాల సిబ్బంది సైతం ఎప్పటికప్పుడు కేసుల పరిష్కారంలో సహకారం అందించాలని సూచించారు. డిసెంబర్ 13వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ లో సాధ్యమైనంత మేర ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించి విజయవంతం చేద్దామని కోరారు. సమావేశంలో ఏపీపీ నగేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఆంజనేయులు, వివిధ స్టేషన్ల ఎస్సైలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగుబ్బలో ఘనంగా 79వ రాజ్యాంగ దినోత్సవం

## రాజ్యాంగ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించిన తుమ్మల మనోహర్



ప్రజాభూమి, ముదిగుబ్బ

భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని ముదిగుబ్బ మండలంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, మండల విద్యాశాఖ అధికారులు రమణప్ప, వెంకటాచలపతి, అంబేద్కర్ పరిరక్షణ సమితి నాయకులు రంగనాయకులు కలిసి పూలమాలలు అర్పించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తుమ్మల మనోహర్ మాట్లాడుతూ... "1949 నవంబర్ 26 భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచే రోజు. డా. బిఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ సంఘం ఈరోజున భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో భారతదేశం గణతంత్రంగా మారింది" అని పేర్కొన్నారు. మొదట ఈ తేదీని 'లా డే' గా పాటించేవారని, 2015లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దీన్ని అధికారికంగా రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. అంబేద్కర్ ప్రతిభకు ప్రతీకగా నిలిచే భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 2 సంవత్సరాలు, 11 నెలలు, 18 రోజులు పట్టిందని, ఇది ప్రపంచంలోనే అతి విస్తృతమైన లిఖిత రాజ్యాంగాల్లో ఒకటని వివరించారు. పౌరసత్వం, ఎన్నికలు, తాత్కాలిక నిబంధనలకు సంబంధించిన కొన్ని ప్రవిధానాలు ఆమోదించిన రోజున (1949 నవంబర్ 26) నుంచే అమల్లోకి వచ్చాయని గుర్తుచేశారు. ప్రజలతో కలిసి రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ అనంతరం తుమ్మల మనోహర్ నేతృత్వంలో ప్రజలందరూ రాజ్యాంగ విలువలు, సూత్రాలను కాపాడాలని, సమానత్వం-ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిష్ రామంజి, 950చంద్ర, ఆనంద్, రామయ్య, మల్లెల నారాయణస్వామి పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ఎంఈఓలు, అంబేద్కర్ పరిరక్షణ సమితి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఉచిత కంటి శిబిరం కరపత్రాలు విడుదల



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 7వ తేదీన నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం యొక్క కరపత్రాలను స్వాతి క్లినిక్ లో యువర్ ఫౌండేషన్ సంస్థ కమిటీ సభ్యులు విడుదల చేశారు. యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శిలా నాగేంద్ర, సహకారదర్శి రమేష్ బాబు, పి ఆర్ ఓ రాధాకృష్ణ మాట్లాడుతూ.. పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు పామిశెట్టి నాగభూషణం, కీర్తిశేషులు పామిశెట్టి నారాయణస్వామిల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రామిశెట్టి లక్ష్మీకాంతమ్మ, పామిశెట్టి నందకుమార్, ముదిరెడ్డిపల్లి వారు వ్యవహరిస్తున్నారని తెలిపారు. కావున పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.కే శ్రీనివాసులు, డాక్టర్ బి.వి సుబ్బారావు, వి ఆర్ సి గుప్తా, కోటేశ్వరరావు, ఖలీల్, కౌన్సిలర్ కేత లోకేష్, ఓవి ప్రసాద్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మక ఉపాధ్యాయురాలు నాగరత్న

## 'షీరోస్' తో ఘన సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పిల్లల భావ వికాసం, భావ వ్యక్తీకరణకు ఉపాధ్యాయులు నాగరత్న సృజనాత్మక విద్యను అందిస్తోందని మండల విద్యాశాఖ అధికారులు డాక్టర్ గంగప్ప, ప్రసన్న లక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ముద్దిరెడ్డిపల్లి పాఠశాలలో పుస్తక మిత్ర కమిటీ ఆధ్వర్యంలో షీరోస్ ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిల్లలతో కథల పుస్తకాలు చదివిస్తూ, వారితోనే చెప్పిస్తూ గుణాత్మక విద్యసాధనకు నాగరత్న కృషి చేయడం అభినందనీయమన్నారు. పిల్లలకు కథలు చెబుతూ ఆ కథలను చదివించడం వల్లనే భవిష్యత్తులో ఉత్తమ సమాజం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముద్దిరెడ్డిపల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు సుధామణి, పుస్తక మిత్ర హిందూపురం కమిటీ ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి, నాగమణి, సి.ఆర్.పి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటి నిర్మాణానికి భూమిపూజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ హిందూపురంలో శాశ్వత గృహ నిర్మాణానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు, వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ బుధవారం భూమిపూజ చేశారు. పట్టణం పరిధిలోని కొట్నూరు చెరువు ఎదురుగా ఎకరా స్థలంలో ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు. పేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నూతన ఇంటి నిర్మాణానికి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, బాలకృష్ణ అభిమానుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు ఉపసంహరించుకోవాలి

## -ఏఐటియూసి నాయకులు నిరసన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర ప్రభుత్వం ఎన్నో ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాన్ని సవరించి పని గంటలను పెంచడం తగదని ఏఐటియూసి రాష్ట్ర నాయకులు బండి ఆనందరాజు, జిల్లా కార్యనిర్వణ అధ్యక్షులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. వెంటనే పెంచిన పని గంటల ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు పనిగంటలను పెంచి కార్మికుల హక్కులను కాలరాస్తున్న విధానాలను విడనాడి యథావిధంగా కొనసాగించాలన్నారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని, విద్యుత్ ప్రైవేట్ పరం చేయటాన్ని వెంటనే ఆపాలని కోరతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కోశాధికారి డి. బాబు, జిల్లా ఉపాధ్యక్షులు చౌళూరు రవికుమార్, హిందూపురం తాలుకా కార్యదర్శి మారుతీ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, ఆటో యూనియన్ కార్యదర్శి నౌషాద్, ఏఐటియూసి నాయకులు అన్సార్, జియా తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, హిందూపురం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణకు ఆసక్తి ఉన్న యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ నాయుడు సూచించారు. స్కిల్ హబ్ సెంటర్ లో కస్టమర్ కేర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ కోర్సు, కంప్యూటర్, సాఫ్ట్ స్కిల్ లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్, ఆ పైన చదివిన అభ్యర్థులు ఈ కోర్సులను నేర్చుకోవడానికి అర్హులన్నారు. నాలుగు నెలల శిక్షణ అనంతరం మంచి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ కే.శివప్రసాద్ ను 9676706976 లో సంప్రదించాలన్నారు.



# పెద్ది రమేష్ దంపతులు చేతులు మీదుగా వైభవంగా సుబ్రహ్మణ్య షష్ఠి

## సొరంగంపై కొండ ప్రాంతానికి బారులు తీరిన భక్తులు



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

శ్రీ మీనాక్షి కన్స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ దంపతులు చేతులు మీదుగా చిట్టినగర్ సొరంగం పై కొండప్రాంతంలో "సుబ్రహ్మణ్య షష్ఠి" బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మార్గశిర మాసంలో వచ్చే శుక్ల పక్ష షష్ఠి రోజున జరుపుకునే పండుగ. ఈ రోజును "స్కంద షష్ఠి" అని కూడా అంటారు. అందుకే హైన్దవులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆరాధిస్తారు. ఈ రోజు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహణ జరిగింది. జీర్ణావస్థలో ఉన్న ఆలయాన్ని పెద్ది రమేష్ దంపతులు ఆధునిక హంగులతో కొత్త రూపం సంతరింపజేశారు.సుమారు రూ 2 లక్షల వ్యయంతో కళ్యాణ మండపం నిర్మించిన సందర్భంగా ఈ ఏడాది విజయవాడలోని సొరంగం పైన కొండప్రాంత శ్రీ వల్లి సుబ్రహ్మణ్య స్వామి వార్ల దేవస్థానంలో బుధవారం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించారు.బుధవారం ఉదయం పెద్ది రమేష్ దంపతులు విరాళంతో నిర్మించిన కల్యాణ మండపంలో శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణం జరిగింది. స్వామివారికి వస్త్రాలు సమర్పించి ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించగా ఈ పూజల్లో రమేష్ దంపతులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. కళ్యాణానికి విచ్చేసిన ప్రతి భక్తుడికి ఉచితంగా అక్షింతలు, ప్రసాదం పంపిణీ చేశారు.

# విద్యార్థులు రాజ్యాంగం పట్ల, సామాజిక విలువల పట్ల అవగాహన కలిగి ప్రజాస్వామ్య యుతంగా జీవించాలి

## శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





జగ్గయ్యపేట,ప్రజా భూమి ప్రతినిధి

విద్యార్థులు రాజ్యాంగం పట్ల సామాజిక విలువలు పట్ల అవగాహన కలిగి ప్రజాస్వామ్య యుతంగా ఉండాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పాఠశాలలో మాక్ అసెంబ్లీ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని గంటేల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , నందిగామ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి శ్యాంసుందరరావు మరియు పలువురు స్థానిక పెద్దలు హాజరయ్యారు. కార్యక్రమానికి సోషల్ ఉపాధ్యాయిని భాగ్యలక్ష్మి అతిథులకు స్వాగతం పలికారు.కరుణాకరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు నాగేశ్వరరావు సభను అధ్యక్షత వ హించి రాజ్యాంగం పట్ల ప్రతి పౌరుడికి గౌరవ భావన ఉండాలని సూచించారు. అనంతరం ఆయన రాజ్యాంగ ప్రవేశికను చదివి వినిపించారు.తదుపరి సోషల్ ఉపాధ్యాయులు శంకరరావు గారు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ ప్రాథమిక విలువలను విద్యార్థులకు వివరిస్తూ, ఇవి ప్రతి వ్యక్తిలో పెంపొందాలని అన్నారు._సోషల్ ఉపాధ్యాయులు శంకరరావు, భాగ్యలక్ష్మి, శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో విద్యార్థులు స్పీకర్, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష సభ్యుల పాత్రల్లో పాల్గొంటూ అద్భుతంగా మాక్ అసెంబ్లీ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆద్యాంతం వీక్షించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విద్యార్థుల ప్రతిభను అభినందించి,విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకొని, సామాజిక విలువలను అనుసరిస్తూ ప్రజాస్వామ్య యుత జీవన విధానాన్ని అలవరచుకోవాలి" అని సందేశం ఇచ్చారు.కార్యక్రమంలో డిప్యై ఈవో పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో 29వ వార్డ్ కౌన్సిలర్ కంచేటి గీతారాణి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





# భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా పట్టణ సమీపంలోని వి.ఎస్.పి క్వార్టర్స్ ప్రాంగణంలో గల శ్రీ భూ సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉన్న వ ల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలను అభిషేకాలను నిర్ణయించారు. బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి వివిధ రకాల పండ్ల రసాలు తో పంచామృత అభిషేకం , అనంతరంప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు టిఎల్ఎన్ ఆచార్యులు నిర్వహించారు. వి ఎస్ పి జేఎల్ఎం ఇన్చార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో వి ఆంజనేయులు, జి మోహన్ రావు , ఎం సన్యాసిరావు, తదితరులు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



# ప్రజాభూమి

**ఏలూరు, పశ్చిమ గోదావరి** 4

**గురువారం 27, నవంబర్ 2025**


## పెదపాడు గ్రంథాలయంలో 77వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు**

పెదపాడు మండలంలో గల శాఖా గ్రంథాలయం నందు, ఈరోజు 77 వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క చిత్రపటానికి శ్రీకృష్ణ గురుకులం స్కూల్ హెచ్.ఎం. ఆర్. బెంజిమెన్,జి. ఆంజనేయులు మాస్టారు, గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు పూలమాలవేస , భారత రాజ్యాంగ పుస్తకాలను ప్రదర్శన చేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం ఆర్. బెంజిమెన్ రాజ్యాంగ ప్రవేశ పీఠిక ప్రతిజ్ఞను విద్యార్థిని, విద్యార్థులతో చేయించినారు.మన భారత దేశ రాజ్యాంగం ఎంతో గొప్పది,బలమైనది అని ఈ రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను పెంపొందించుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని భారత రాజ్యాంగం కల్పించిన బాధ్యతలు, హక్కులు,విధులు పట్ల ప్రతి ఒక్కరూ విధేయత కలిగి ఉండాలని భారత రాజ్యాంగ విశిష్టతను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో 77వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం





**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో భారత రాజ్యాంగ దినోత్సవాలు సందర్భముగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యొక్క చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవాలు సందర్భముగా అధికారులు సిబ్బంది అందరి తో ప్రతిజ్ఞ చేయించినారు.ఈ కార్యక్రమంలో లో అదనపు ఎస్పీ అడ్మిన్ సూర్యచంద్రరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నీ 1949 నవంబరు 26వ తేదీన తొలి ముసాయిదా ప్రతుల పై సంతకాలు చేశారు. అది 1950 జనవరి 26వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం, కాబట్టి రాజ్యాంగ ముసాయిదా ప్రతుల తొలి సంతకాల రోజైన నవంబరు 26వ తేదిని భారత రాజ్యాంగ దినోత్సవంగా అన్ని ప్రభుత్వం కార్యాలయాలు, విద్య సంస్థ లలో నిర్వహిస్తాం అని, ప్రతి ఒక్కరూ కూడా భారత రాజ్యాంగ మును గౌరవించాలని ఈ సందర్భంగా తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పి ప్రసాద్ ఏఆర్ డిఎస్పి చంద్రశేఖర్, పోలీస్ ప్రధాన కార్యాలయం ఏ ఓ షేక్ మస్తాన్, ఆర్ఎస్ఐ భాస్కర రావు వెంకటేష్, పోలీస్ ప్రధాన కార్యాలయం సిబ్బంది మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించే రాజ్యాంగం. మన భారతదేశ రాజ్యాంగం


**–చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్.**



**ప్రజాభూమిప్రతినిధి–చింతలపూడి**

యావత్తు ప్రపంచం గర్వించ దగ్గ రాజ్యాంగం మనది అని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అన్నారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం బస్టాండ్ లో డా!! బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అటుపై బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం లో భారత రాజ్యాంగమని 2 సంవత్సరాల 11 నెలల18 రోజులపాటు రచించిన ఈ రాజ్యాంగాన్ని నవంబర్ 26వ తేదీన 1949లో రాజ్యాంగ సభ ఆమోదించిందన్నారు. భారతరత్నడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో మనం అందరం గర్వించ దగ్గ రాజ్యాంగాన్ని రచించారని ఆయన కొనియాడారుఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ సందర్భంగా వివిధ సంస్కృతి కార్యక్రమాలు



**ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట**

రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఉమ్మడి భీమరాజు నాయకత్వంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు లీఫ్ ఆర్ట్ పోటీలు నిర్వహించబడ్డాయి. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ధారణ చేశారు. ఈ సందర్భంగా జాతీయ న్యాయ దినోత్సవం మరియు సాంఘిక శాస్త్ర దినోత్సవం కూడా నిర్వహించబడ్డాయి . విద్యార్థులు అందరూ కూడా ఆయా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం

## క్షేత్రస్థాయి పరిశీలన భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ



**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

గొల్లగూడెం, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉంగుటూరు మండలం, గొల్లగూడెం పర్యటన డిసెంబర్ 1 నేపథ్యంలో, ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, బుధవారం భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.మీటింగ్ ప్రదేశం, హెలిపాడ్ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజల రద్దీ అంచనా ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, పోలీస్ అధికారులు ఆ రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.ట్రాఫిక్ నియంత్రణ ముఖ్యమంత్రి పర్యటన ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తాపీగా సాగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వాహనాల మళ్లింపు, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.భద్రత ఏర్పాట్ల పరిశీలన గొల్లగూడెం ప్రాంతంలో బందోబస్తు ఏర్పాటును ఎస్పీ స్వయంగా పరిశీలించారు.పర్యటన ప్రశాంతంగా, సురక్షితంగా ముగిసేలా ప్రతి అధికారి బాధ్యత వహించాలని సూచించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్ర మంలో జిల్లా ఎస్పీతో పాటు ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్, నిడమర్రు ఇన్‌స్పెక్టర్ రజినీ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైభవం సింగరాయపాలెం షష్ఠి ఉత్సవాలు





**ప్రజా భూమి ప్రతినిధి–ముదినేపల్లి**

జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్ఠి కల్యాణ మహోత్సవములు స్వామి వారిని పెండ్లి కుమారుడిని చేసి స్వామివారి పుట్టలో పాలు పోయడంతో ప్రారంభమవుతాయి.

70 వసంతాల చరిత్ర గల ఈ పుణ్యక్షేత్రం ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం సింగరాయపా లెం–చేవూరుపాలెం సెంటర్లో ఉంది. శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానం దిన దిన ప్రవర్ధమానం చెందుతూ కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా అనే క ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు.

శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని ఈనెల 25న పెండ్లి కుమారుడుని, అమ్మవారిని పెండ్లి కుమార్తెను చేస్తారు. 26న ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ స్వామి వారి పుట్టలో పాలు పోసి ఈ ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. 27న పూజలు, 29న రథోత్సవం, 30న తెప్పోత్సవం, డిసెంబర్ 1న రుద్రాభిషేకం, 3న 7న అఖండ మహా అష్టోత్తరనతకార్చన, 4న సుబ్రహ్మణ్యహవనం అన్నసమారాధనతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.గంగా శ్రీదేవి తెలిపారు.

### శీతాకాలంలో చలి వాతావరణం వల్ల

## చిన్నపిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు**

చలి వాతావరణం వల్ల ఎక్కువగా శ్వాసకోశ వ్యాధులు జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు అన్నారు.స్థానిక పెదపాడు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వట్లూరు వైద్యాధికారులు డాక్టర్ సత్యన్నారాయణ డాక్టర్ మాధవి సూచనలు మేరకు వట్లూరు సౌబగ్యాలక్ష్మి గుడి రోడ్ లో ప్రజలకు శీతాకాలంలో సంభవించే వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందా మాట్లాడుతూ శీతాకాలంలో దగ్గు జలుబు ఉబ్బసము ఆయాసము అడపాదడపా జ్వరాలు, ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉన్నందువల్ల చిన్న పిల్లలు, వయసులో పెద్దవారు నన్యూమోనియాతో బాధపడే అవకాశం ఉందని ఆరోగ్య సూత్రాలు పాటించాలి సూచించారు. చిన్న పిల్లలు పెద్దవారు చలి వాతావరణంలో తిరగరాదని స్వెటర్లు మంకీ క్యాప్ లు దుప్పట్లు ధరించాలని తెలియజేశారు.శీతల పానీయాలు చల్లని నీరు తీసుకోరాదని వీలైనంతవరకూ వేడి వేడి ఆహార పదార్థాలు, గోరువెచ్చనిరు త్రాగాలని ఎవరైనా ఆయాసం ఉబ్బసము న్యూమోనియాతో , జ్వరాలతో బాధపడితే వెంటనే వైద్యాద్యులను,వైద్య సిబ్బంది సంప్రదించాలని సూచించారు. శీతాకాలంలో సీజనల్ వ్యాధులు అనగా వైరల్ ఫీవర్, డెంగు తదితర జ్వరాలు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండి, దోమల వృద్ధి చెందకుండా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని వారానికి ఒకసారి మంచినీటి నిల్వ ప్రాంతాలైన తొట్టెలు డ్రమ్ములు మొదలగువాటి కడిగి మూతలు పెట్టుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడి కేంద్రం సందర్శించి పిల్లలకు హ్యాండ్ వాష్ టెక్నిక్ అభ్యాసం చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జి.రవికుమార్ హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు, సత్యనారాయణ ఆరోగ్య కార్యకర్తలు సుశీల, ఎం.ఎల్.పి.హెచ్.హరీష్ ఆశా కార్యకర్తలు సునీత జయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## కె కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా "రాజ్యాంగ దినోత్సవం"



**ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట**

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనలు మరియు కళాశాలవిద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు పొలిటికల్ సైన్స్ విభాగము మరియు ఎన్ ఎస్ ఎస్ విభాగముల సంయుక్త అధ్వర్యంలో 76 వ "రాజ్యాంగ దినోత్సవం" వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వర రావు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు రాజ్యాంగ విలువలను ప్రతీ ఒక్కరు అనుసరించాలని పేర్కొన్నారు . అనంతరం అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు "రాజ్యాంగ పీఠిక చదవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ క్యూ ఎ సి కో–ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు అధ్యాపకులు కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి రాజు, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## మొక్కజొన్న విత్తన రైతులు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా

- **ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న విత్తన పంట బకాయిలు ఇప్పించి రైతులను ఆదుకోవాలి..**
- **2025 విత్తన చట్టం ముసాయిదా రైతులకు నష్టం.. రైతులకు అనుకూల విత్తన చట్టం తేవాలి.**
- **ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్..**




**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

మొక్కజొన్న సీడ్ ఆర్గనైజర్ నుండి ద్వారకాతిరుమల మండలం హనుమాన్ గూడెం మొక్కజొన్న విత్తన రైతులకు విత్తన పంట బకాయిలు ఇప్పించి వెంటనే ఆదుకోవాలని, రైతులు అనుకూలమైన విత్తన చట్టం తేవాలని, విత్తన కంపెనీ నుండి రైతులకు అగ్రిమెంట్ ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం – ఆంధ్రప్రదేశ్ విత్తన రైతుల సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మొక్కజొన్న విత్తన రైతులు బుధవారం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. మాకు న్యాయం చేయాలని, ప్రభుత్వం వెంటనే స్పందించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ద్వారకాతిరుమల మండలంలోని పంగిడిగూడెం శివారు హనుమాల్ గూడెం గ్రామంలో మొక్కజొన్న రైతులు సీడ్ ఆర్గనైజర్ చేతిలో మోసపోయారని వారికి న్యాయం చేయాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 2025 విత్తన చట్టం ముసాయిదా కార్పొరేట్ కంపెనీ లకు లాభాలు కట్టబెట్టేది గా ఉందన్నారు. రైతులకు అనుకూలమైన విత్తన చట్టం తీసుకురావాలని కోరారు. ప్రస్తుత విత్తన మొక్కజొన్న పంట సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో కంపెనీల నుండి రైతులకు అగ్రిమెంట్స్ ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు గంటా పాపారావు, పాలేటి సుభాష్ చంద్రబోస్, గుర్రం పాపారావు, మోసపోయిన మొక్కజొన్న విత్తన రైతులు వీరవల్లి శివ నాగరాజు, వీరవల్లి మోహనరావు, వీరవల్లి వీర వెంకట్రావు,తదితరులు పాల్గొన్నారు.

## 77వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి–మండవల్లి**

77వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాల మహాసేన జాతీయ కార్యాలయం ఏలూరులో జాతీయఅధ్యక్షులు అలగ రవికుమార్ ఆధ్వర్యం లో డా బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాని కి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాల మహాసేన నాయకులు మాలమహాసేన జాతీయ అధ్యక్షులు అలగ రవికుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను తెలియ చేస్తూ రూపొందించిన భారతరాజ్యాంగం అమలు చేసిన రోజు సందర్భంగా దేశ ప్రజలందరికీ77 వ రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలియ చేశారు ఈకార్యక్రమానికి మాల మహాసేన జాతీయ ప్రధాన కార్యదర్శిపళ్ళెం ఏడుకొండలు, రాష్ట్ర అధ్యక్షులు కొమ్మిన అగస్టిన్, రాష్ట్రప్రధాన కార్యదర్శి సరిపల్లి పెద్దిరాజులు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వాసే జైపాల్, రాష్ట్ర కార్యదర్శి మద్దుల స్వామిదాసు, జిల్లాకార్యదర్శి శశి కుమార్, విద్యా విభాగం అధ్యక్షుడు వాసే రత్నం,ప్రత్తిపాటి వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ అవగాహన కార్యక్రమం



**ప్రజా భూమి ప్రతినిధి– ముదినేపల్లి**

గ్రామాల శుభ్రం కోసం అందరూ కలిసికట్టుగా పని చేశామని ఎంపిడిఒ వై.రామకృష్ణ అన్నారు. థీమ్–5 క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో మంగళవారం ముదినేపల్లి మండల పరిషత్ సమావేశపు హాలులో మండలంలోని డ్వాక్రా మహిళలకు పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పారిశుధ్యం, డ్రెయినేజీ వ్యవస్థల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ బి. అశోక్, ఎఒ ఎం.రమణారావు, పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## రాజ్యాంగపలాలు అందరికీ సమానంగా అందాలి

**–స్కూల్ చైర్మన్ సూర్యచంద్రరావు**




**ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి**

రాజ్యాంగ పలాలు ప్రతి ఒక్కరికి సమానంగా అందాలని ఐటీడీఏ పీ పందు వారి గూడు పాఠశాల చైర్మన్ యు చంద్ర రావు అన్నారు. నవంబర్, 26,1949 మన రాజ్యాంగం పరిషత్తులు సంగ్రహించి శాసనంగా రూపొందించిన దినమని ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సవరించుకుంటున్నామని అన్నారు. ప్రతి పౌరునికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ ఆలోచన, ధర్మాధర్మాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం లభించింది అన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎం పోచమ్మ మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క వివరణను అందజేశారు. అనంతరం పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మిఠాయిలు అందజేశారు.

## మన దేశం రాజ్యాంగాన్ని విలువలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలి

**బిజెపి బీసీ మండల అధ్యక్షులు రామకృష్ణ**



**ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి**

మన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు, రక్షణ, అవకాశాలు కల్పించే విశిష్టమైన గ్రంథం. సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలు మన దేశాన్ని ఏకం చేస్తున్నాయి అని బిజెపి మండల బిసి అధ్యక్షులు రామకృష్ణ అన్నారు. మండల పరిషత్తు పాఠశాల రౌతు గూడెంలో రాజ్యాంగ విలువలు పైన ఆయన మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు ఆర్ సోమేశ్వరరావు, కే సురేష్ బాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి - జగ్గంపేట

కాకినాడ జిల్లా: జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట గ్రామంలో నవంబర్ 26, తేదీన భారత రాజ్యాంగ దినోత్స వం సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను విద్యార్థులకు వివరించి లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం అని దృఢ సంకల్పంతో మొదలైన ఈ రాజ్యాంగం కొన్ని కోట్ల మందికి ఆధారంగా కుల వివక్షత లేకుండా అన్ని మతాలు అన్ని కులాలు ఒక్కటే మాదిరిగా ఉన్న ఏకైక గ్రంథం అని అందరికీ సమానంగా ఈ గ్రంథం ఆమోదించబడిందని మరియు ఈ రాజ్యాంగ ప్రతిజ్ఞ ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగ్గంపేట మండల అధ్యక్షులు జి అరుణ్ కుమార్ సభ్యులు సాయి, వర్మ మరియు పాఠశాలల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోనసీమ కొబ్బరి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



- 45 రోజుల్లో సమస్యల శాశ్వత పరిష్కార మార్గాల అన్వేషణ
- సంక్రాంతి తర్వాత యాక్షన్ ప్లాన్
- కొబ్బరి చెట్టుని నమ్ముకున్న వాళ్లు రోడ్డున పడకూడదు..
- కొబ్బరి రైతు సమస్యలతో రోడ్డెక్క కూడదు
- కోనసీమ కొబ్బరి రైతుకి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
- రాజోలు నియోజకవర్గం, శంకరగుప్తం డ్రెయిన్ బాధిత కొబ్బరి రైతులతో ముఖాముఖిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి - రాజోలు

'కొబ్బరి లేనిదే భారతీయ సంస్కృతి లేదు. మన సంస్కృతి, సంప్రదాయంలో భాగమైన కొబ్బరిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. కొబ్బరి చెట్టుని నమ్ముకున్న వాళ్లు రోడ్డున పడ కూడదు. కొబ్బరి రైతు రోడ్డు ఎక్కకూడదు. కోన సీమ కొబ్బరి రైతాంగం సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి, శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందిస్తామ'ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కోనసీమ కొబ్బరి రైతులకు భరోసా ఇచ్చారు. 45 రోజుల్లో కొబ్బరి రైతుల సమస్యకు శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషిస్తా మని, సంక్రాంతి తర్వాత యాక్షన్ ప్లాన్ తో మీ ముందుకు వస్తానని తెలిపారు. కోనసీమ కొబ్బరి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం పరిధిలోని కేశవదాసుపాలెం వద్ద శంకరగుప్తం, కేశనపల్లి డ్రెయిన్ నుంచి సముద్రపు నీరు పోటెత్తడం కారణంగా పాడైన కొబ్బరి పంటను పరిశీలించారు. మోడుబారిన కొబ్బరి చెట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. తలలు వాల్చేసిన కొబ్బరి చెట్లను పరిశీలించారు. శంకరగుప్తం డ్రెయిన్ సమస్య ఎన్నేళ్లుగా ఉంది? సమస్య ఎప్పటి నుంచి తీవ్రమైంది? శంకర గుప్తం డ్రెయిన్ ఎక్కడి నుంచి ఎక్కడి వరకు విస్త రించి ఉంది? డ్రెయిన్ ఏమైనా ఆక్రమణలకు గురైందా అన్న వివరాలపై జిల్లా కలెక్టర్, ఇరిగే షన్, ఉద్యాన శాఖ అధికారులను ఆరా తీశారు. కొబ్బరి తోటలకు తిరిగి పునరుజ్జీవం పోసే అం శంపై శాస్త్రవేత్తలతో చర్చించారు. అనంతరం పంటలు నష్టపోయిన 13 గ్రామాల ప్రజలతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "కోనసీమ ప్రాంతంలో గతంలో పర్యటించిన సందర్భంలో శంకరగుప్తం డ్రెయిన్ సమస్య ఇంత తీవ్రంగా లేదు. సమస్య నా దృష్టికి వచ్చిన తర్వాత సమగ్ర అధ్యయనం జరిపి శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషించాలని భావించా. మోడు బారుతున్న కొబ్బరి చెట్లకు పునరుజ్జీవం పోయగలమా లేదా? కొత్తగా చెట్లు నాటితే ఎన్నేళ్లకు పంటకు వస్తాయి? ఈ లోపు రైతులకు ఉపాధిపరంగా ఏం చేయగలం? తదితర అంశాలపై సమగ్ర ప్రణాళిక అవసరం. సమస్యపై మూలాల నుంచి అవగాహన తెచ్చుకుంటే తప్ప శాశ్వత పరిష్కారం వెతకలేం.

**ఇది గత ప్రభుత్వం సృష్టించిన విధ్వంసం**

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో డ్రెయిన్లు, పంట కాలువల ఆధునీకరణకు రూ. 4 వేల కోట్లు అవసరం అని అధికారులు తెలియ జేశారు. శంకరగుప్తం డ్రెయిన్ కు యుద్ధ ప్రాతిప దికన మరమ్మత్తులు చేపట్టేందుకు రూ. 20.62 కోట్లు అవసరం ఉంది. 50 మీటర్లు ఉన్న డ్రెయిన్ గత ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రాంతా ల్లో మూడు మీటర్లకు కుచించుకుపోయింది. కొన్ని చోట్ల డ్రెయిన్ ఆక్రమణలకు గురయ్యింది. కొన్ని చోట్ల అక్రమంగా ప్రవాహానికి అడ్డుకట్టలు వేశారు. దీనివల్ల సముద్రం పోటెత్తినప్పుడు నీరు పంట పొలాల్లోకి చొచ్చుకు వచ్చింది. జీవవైవి ధ్యాన్ని దెబ్బ తీసింది. దీనివల్ల కోనసీమ కొబ్బరి తోటలకు మాత్రమే కాదు తీర ప్రాంతానికి కూడా ముప్పు పొంచి ఉందని నీటిపారుదల విభాగం నిపుణులు బి.సి. రోశయ్య నివేదిక చెబుతోంది. ఇది మనిషి సృష్టించిన విధ్వంసం.

**గత ఐదేళ్లలో కనీసం పూడిక తీయలేదు**

గత పాలకులు గడచిన అయిదేళ్ల కాలంలో శంకరగుప్తం డ్రెయిన్ లో కనీసం పూడిక తీయలేదు. ఒక్క ఇంచి కూడా మట్టి తీయలేదు. ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి అవస రం. గత ప్రభుత్వం కనీసం రోడ్డు మీద గుంతలు కూడా పూడ్చలేదు. డబ్బు ఎడాపెడా ఖర్చు చేసే శారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా ముంచేసింది. ఎక్కడా ఒక విధానం పాటించలేదు. ఇటీవల సచివాల యం ఉద్యోగుల ప్రమోషన్ల అంశంపై చర్చిస్తే ఆ ఉద్యోగుల విషయంలో గత ప్రభుత్వం కనీసం సర్వీస్‌రూల్స్ పాటించలేదన్న విషయం బయట పడింది. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలం లో గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేయాలి. రోడ్లు వేయాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. విపత్తులు సంభవిం చినప్పుడు పరిహారం ఇవ్వాలి. కూటమి ప్రభు త్వం సంక్షేమంతోపాటు అభివృద్ధికీ ప్రాధాన్యత ఇస్తుంది. గత ప్రభుత్వం కనీసం ఉద్యోగులకి సమయానికి జీతాలు ఇవ్వలేదు. గత ప్రభుత్వ తాలూకు లోటుని పూడ్చే ప్రయత్నం చేస్తున్నాం. మేము బాధ్యతగా ఉన్నాం.

**పచ్చని కోనసీమకు దిష్టి తగిలింది**

పచ్చని కోనసీమకు దిష్టి తగిలింది. ఇక్కడ పచ్చని కొబ్బరి చెట్లను చూసే ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ వచ్చిందేమో? మోడువారిన కొబ్బరి చెట్లను చూస్తుంటే ఎదిగిన కొడుకు మొండెంతో నిలబడి నట్టు ఉంటుంది. ఎదిగిన కొడుకు ఎంత సంపా దిస్తాడో తెలియదు. ఎదిగిన కొబ్బరి చెట్టు మా త్రం ఆదాయం ఇస్తుంది. ఎకరం భూమిలో కొబ్బరి తోట ఉంటే రూ. 2 లక్షల ఆదాయం వస్తుంది. కొబ్బరి రైతుకు ఆ ఆదాయం శాశ్వతం కావాలి. 14 ఏళ్లుగా శంకరగుప్తం డ్రెయిన్ సమ స్య ఉంది. 14 రోజుల్లో పరిష్కార మార్గాలు అన్వేషిస్తాం. చికిత్స కంటే నివారణ మేలు అన్న పెద్దల మాటను ఆచరణలో పెట్టేవాడిని. శంకర గుప్తం డ్రెయిన్ సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపుతాం.

**బి.సి. రోశయ్య రిపోర్టుపై అధ్యయనం**

కోనసీమ ప్రాంతంలో డ్రెయిన్లపై నీటిపారుదల శాఖ నిపుణులు బి.సి. రోశయ్య రాసిన రిపోర్టు ను అమలు చేయడానికి ప్రణాళికలు రూపొంది స్తాం. రెండు వారాల్లో అధికారులు ఈ రిపోర్టుపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలి. డిసెంబర్ 2వ వారంలో ఈ సమస్యపై అధికారులు, రైతులతో మరో సమావేశం నిర్వహి స్తాం. శంకరగుప్తం డ్రెయిన్ బాధిత కొబ్బరి రైతుల సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన తక్షణ ఉపసమనచర్యలపై చర్చిస్తాం. ఒక నివేదిక సిద్ధం చేసి మంత్రివర్గం ముందుంచు తాం. సమస్య తీవ్రతను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తాం.

**కొబ్బరి రైతుల సమస్యలపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ**

మీ శ్రేయస్సు కోరుకునే వ్యక్తి ఉప ముఖ్య మంత్రిగా ఉన్నాడు. మాటలు చెప్పి మభ్యపెట్టేం దుకు రాలేదు. కొబ్బరి రైతుకు అండగా ఉండేందుకే ఇక్కడికి వచ్చాను. 45 రోజుల్లో కోనసీమ కొబ్బరి రైతుల సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తాం. సంక్రాంతి తర్వాత యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం. ఈలోపు అధికారులు, కొబ్బరి రైతులతో మరో రెండు సమావేశాలు నిర్వహిస్తాం. 14 రోజుల తర్వాత తదుపరి సమావేశం నిర్వహిస్తాం. డ్రెయిన్ లో ఆక్రమణలు ఎంత ఉన్నాయి? గట్టు ఎంత మేర దెబ్బ తింది? ఏ మేరకు పూడిక ఉంది? అనే అంశాలతో పాటు బి.సి. రోశయ్య రిపోర్టుపై కూడా అధ్యయనం చేసి నివేదిక రూపొందించండి. ముఖ్యమంత్రి గారి కార్యాల యానికి సమస్య తీవ్రత తెలియజేసి పరిష్కార మార్గాలు అన్వేషించేందుకు ప్రత్యేక కమిటీ వేద్దాం. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేద్దాం.

**కేంద్రం దృష్టికి కొబ్బరి రైతుల సమస్యలు**

కోనసీమ ప్రాంతంలో లక్ష ఎకరాల్లో కొబ్బరి సాగు అవుతోంది. ఇక్కడ కోకోనట్ బోర్డు ప్రాం తీయ కార్యాలయం మాత్రమే ఉంది. కోనసీమలో కోకోనట్ బోర్డు ఏర్పాటు చేసే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం. ఓఎన్జీసీ కార్యకలాపాలు కూడా సమస్యకు కారణం అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. స్థానిక పార్లమెంటు సభ్యులతో సహా మనకు 21 మంది ఎంపీలు ఉన్నారు. వారితో కలసి కోనసీమ కొబ్బరి రైతుల సమ స్యను కేంద్రం ముందు ఉంచుతాం. సమస్య మూలాలు వెతికి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాము.

**రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ భరోసా ఇస్తుంది**

ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ భరోసా ఇస్తుంది. ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు బలంగా ఉండాలి అన్నది కూడా రాజ్యాంగం కల్పించిన హక్కు" అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు సభ్యులు జి. హరీష్, రాజోలు శాసన సభ్యులు దేవా వరప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్,ఎస్పీ రాహుల్ మీనా, వ్యవసాయ రంగ నిపుణులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**దారి పొడవునా జన నీరాజనం**

అంతకు ముందు శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధ్యయనం చేసేందుకు రాజోలు నియోజకవర్గానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్ కి కోనసీమ ప్రజలు జయజయధ్వానాలతో స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి కేశనపల్లి వరకు, కేశనపల్లి నుంచి శివకోడు సభ వరకు గ్రామ గ్రామాన ప్రజలు పూల జల్లులు, హారతులతో నీరాజనం పలికారు. సమస్యలు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లేందుకు వినతిపత్రాలు, ప్లకార్డులతో క్యూ కట్టారు. పర్యటన ఆద్యంతం వాహనం నుంచి ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ.. వినతిపత్రాలు తీసుకుంటూ పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు.

## రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

గజ్జరం గ్రామ సర్పంచ్ డా. గండి రాంబాబు ఆధ్వర్యంలో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ చిత్ర పటలకు సర్పంచ్ గండి రాంబాబు, ఉప సర్పంచ్ దండమూడి శేషు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ మరియు సచివాలయం సిబ్బంది పూలమాలలు అర్పించి ఆ మహానుభావుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సర్పంచ్ రాంబాబు రాజ్యాంగ దినోత్సవం నుద్దేశించి మాట్లాడుతూ..., 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించింది అన్నారు. రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులు,విధులు,విధానం మార్గదర్శకాలను ప్రజలకు గుర్తుచేసే ఈ దినోత్సవమే భారత రాజ్యాంగ దినోత్సవం గ్రామ సర్పంచ్ తెలియజేశారు.

## గోవిందపురంలో నూతన సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజాభూమి ప్రతినిధి - జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేటమండలం గోవిందపు రం గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 43.6 లక్షల వ్యయం తో నూతనంగా నిర్మించిన సచివాలయ భవ నాన్ని జగ్గంపేట ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. గోవిందపురం గ్రామ సర్పం చ్ కమ్మిల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. గ్రామ సచివాలయాల ద్వారా పరిపాలనా సౌలభ్యం మరింత సులభ వంతం అయిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వివిధ ధృవపత్రాలు పొందడంతో పాటు వివిధ ప్రభుత్వ పనులు మరింత చేరువయ్యాయని పేర్కొన్నారు. సామాన్యులకు రాజ్యాధికారం అందించిన రోజు ఈరోజు రాజ్యాంగ దినోత్సవం అని ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజ ేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. గోవిందపురం గ్రామానికి చెందిన ప్రముఖ ఆయుర్వేదం వైద్యులు రవి వర్మతో గ్రామ అభివృద్ధి పై కొద్దిసేపు ముచ్చటించారు అనంతరం ఎమ్మె ల్యేని, రవి వర్మ ని వివిధ పదవులు పొందిన నాయకులను గ్రామస్తులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, అడబాల భాస్కరరావు, పైడి పాల సూరిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, వెలిశెట్టి శ్రీను, ఎంపీటీసీ జానకి వరలక్ష్మి, నాని రాజు, కమ్మిల దుర్గాప్రసాద్, కొల్లు రామకృష్ణ, హనుమంతు పద్మనాభం, గ్రామ టిడిపి అధ్యక్షులు రామిశెట్టి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు , పోలవరం కాలువ గట్టుపై వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ

- భారీ అన్న సమారాధన వేలాదిగా భక్తులు హాజరు.



ప్రజాభూమి ప్రతినిధి - జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం, గండేపల్లి మండలం తాళ్లూరు నుండి ఉప్పల పాడు వెళ్లే మార్గంలో పోలవరం కాలవ గట్టు పక్కన శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 18 అడుగుల విగ్రహ ఆవిష్కరణ, శిలా మూర్తి ప్రతిష్ట మహోత్సవం సీతానగరం మండలం చిన్న కొండే పూడి గ్రామకాపుర స్తులు యనమదల నాగేశ్వరరావు పద్మ దంపతులచే విగ్రహావిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనస భ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కారనిర్వాక అధ్యక్షులు, సత్య సనాతన గోసంరక్షణ పరిషత్ అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి హాజరయ్యారు. ముందుగా విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదా స్వీకరించారు. వేలాదిగా భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి ఆ స్వామివారిఆశీస్సులు పొందా రు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, పాలచర్ల మంగారావు, కందుల వీరబాబు, అడబాల సత్తిబాబు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



ప్రజాభూమిప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వివివి రామకృష్ణ వార్డ్ కౌన్సిలర్ రాయుడు శ్రీనివాస్ మరియు పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రకాష్‌కుమార్ రాజ్యాంగ దినోత్సవం ప్రాధా న్యతను విద్యార్థులకు తెలియజేశారు. భారత రాజ్యాంగ ప్రవేశికను విద్యార్థులచే చదివిం చారు. అనంతరం. ఐ ఎఫ్ పి ప్యానల్‌లో విద్యార్థులచే నిర్వహించబడిన ఎం ఓ సి కె అసెంబ్లీ ప్రత్యక్ష ప్రసారం పాఠశాల విద్యార్థులు వీక్షించారు ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీమతి సూర్య భవాని వైస్ చైర్మన్ కుమారి మరియు సభ్యులు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఏజెన్సీ ప్రజలకు మరొక శుభవార్త చెప్పిన చంద్రబాబు నాయుడు



- ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి కృషి వల్లే కొత్త జిల్లా
- మిఠాయిలు పంచుకున్న తెలుగు తమ్ముళ్లు..

ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం

మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు చంద్రబాబు నాయుడు కొత్త జిల్లా ప్రకటనతో మిఠాయిలు పంచుకున్న తెలుగు తమ్ముళ్లు, వివరాల్లోకి వెళితే పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ గుంపు మండలాలైన ఈ నాలుగు మండలాలు రాష్ట్ర విభజన తర్వాత తూర్పుగోదావరి తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడం జరిగింది ఆ జిల్లా కేంద్రమైన కాకినాడ వెళ్లాలంటే సుమారు 170 కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది అయినా ప్రజలు రాష్ట్ర విభజనను దృష్టిలో ఉంచుకొని అలాగే కొనసాగించారు తదుపరి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జిల్లా ఆధారపు జిల్లాలో విభజనలో భాగంగా ఈ మండలాలను తీసుకువెళ్లి అల్లూరి సీతారామరాజు జిల్లా అయిన పాడేరు జిల్లా కేంద్రానికి ఇవ్వటంతో జిల్లా కేంద్రానికి తమ సమస్యలను చెప్పుకోవడానికి వెళ్లాలంటే సుమారు 375 కిలోమీటర్లు దూరంలో ఉన్న జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ప్రజలకు మూడు రోజులు సమయం పడుతుంది ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు మన ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి అనుక్షణం మనం పడుతున్న ఇబ్బందులు గురించి పోలవరం నిర్వాసితుల గురించి అసెంబ్లీలో మాట్లాడుతూ అలాగే మన సమస్యల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి తెలియజేస్తూ 2022లో వరదల కారణంగా మన మండల పర్యటన చేసినప్పుడు చెప్పిన మాటలను వారికి గుర్తు చేస్తూ మన కొత్త జిల్లా ఏర్పాటానికి కారణమైన మన ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవికి మనం ఎంతో రుణపడి ఉంటామని మాజీ ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు మన ప్రాంతానికి పర్యటించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని మన ప్రాంతానికి రెండు వరాలను కురిపించడం జరిగింది అందులో మొదటి వరం జిల్లా కేంద్రాన్ని రంపచోడవరం జిల్లా కేంద్రంగా చేయడం తదుపరి పోలవరం నిర్వాసితులకు తక్షణ నష్టపరిహారం అందించటం ఈ రెండు వరాలను వారి ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్వహిస్తారని వారు తెలియజేశారు అందులో భాగంగా ముందుగా పోలవరం ప్యాకేజీని మనందరికీ అందిస్తూ అలాగే మన బాధలను తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త జిల్లాల విభజనలో రంపచోడవరం జిల్లాగా ప్రకటించడంతో ఇక్కడి ప్రజలు వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అలాగే పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచుకొని పండగ చేసుకుంటున్నారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు,నాచుపల్లి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి,సోమక సత్యనారాయణ కోశాధికారి,, గ్రామ శాఖ అధ్యక్షుడు హెచ్ రవి,బూత్ ఇంచార్జి యడ్ల రాంబాబు,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గుర్రం వినయ్,మునిగేలా వెంకటకృష్ణ బూత్ ఇంచార్జి,జగ్గవరం బూత్ ఇంచార్జి బి వెంకటేశ్వర్లు, కరక సాంబు గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి, టేకుబాక గ్రామ శాఖ అధ్యక్షులు బట్టు భాస్కర్ రావు యడ్ల వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంట్ ఎస్ టి సెల్ కార్యదర్శి మడకం వెంకటేశ్వర్లు (చిన్ని).సీనియర్ నాయకులు పారి సోమయ్య, దగ్గుపాటి లక్ష్మినారాయణ,



## ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద ఎంపికైన గ్రామాలలో పెండింగ్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి,అనంతపురము ప్రతినిధి



జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద ఎంపికైన గ్రామాలలో మంజూరు అయిన పెండింగ్ అభివృద్ధి పనులు అన్నింటినీ నెలలో పూర్తి అయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం అమలుపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి ప్రాజెక్ట్ అప్రైసల్ కం సమన్వయ సమావేశం నిర్వహించి సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు డ్రైయిన్లు మౌలిక సదుపాయాల కల్పన కొరకు ఆమోదించబడిన గ్రామాలలో అభివృద్ధి పనులు చేయుటకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జోడించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మొత్తం 84 ఆమోదించబడిన పనులలో పెండింగ్ ఉన్న 24 పనులను నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన పనుల పనులకు సంబంధించిన బిల్లులను జిల్లా పరిషత్ నకు పంపాలని, సీఈఓ జిల్లా పరిషత్ బిల్లులను అప్లోడ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పీఎంఎజెవై కార్యక్రమం కింద ఎంపికైన గ్రామాలలో పెండింగ్ డ్రైన్ ల నిర్మాణం డిసెంబర్ 15 నాటికి పూర్తి కావాలని అన్నారు. సంబంధిత ఎంపీడీవోలు అభివృద్ధి పనులను గ్రౌండింగ్ చేసి పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెండవ దశలో జిల్లాలో 2025 -26 ఆర్థిక సంవత్సరానికి కణేకల్ మండలం గరుడచేడు గ్రామ పంచాయతీ మీనహళ్ళి గ్రామం, పెద్దవడుగూరు మండలం పెనకలపాడు గ్రామ పంచాయతీ కొండూరు గ్రామం ఎంపికైంది అని, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ జిల్లా పరిషత్, ఎస్.ఈ పిఆర్ సుబ్బారాయుడు, సంబంధిత మండల ఎంపిడిఓలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వానిదే

- రైతన్నా-మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- త్వరలో ముఖ్యమంత్రి ఒక మంచి పథకాన్ని తీసుకురాబోతున్నారన్న సునీత
- పొలం పిలుస్తోంది, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- రైతులకు అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని సూచన



ప్రజాభూమి, ధర్మవరం

రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం మాదాపురం పంచాయతీ కొత్త గాదిగకుంట గ్రామంలో రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ సమీపంలో ఉన్న అక్కమ్మ గార్ల గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాదాపు 5ఎకరాల విస్తీర్ణంలో 5వందల చింత మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం పలువురు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం గురించి, అలాగే గత 17 నెలలుగా ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంటల సాగు దగ్గర నుంచి దిగుబడుల వరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తెగుళ్ల విషయంలో ఎలాంటి మందులు వాడాలి వంటి వాటిమీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పశువులకు సంబంధించిన దానాను కూడా రైతులకు 50% సబ్సిడీతో అందజేశారు. గడ్డికి సంబంధించి జొన్నలు కూడా పంపిణీ చేశారు. గొర్రెలు, మేకలకు ఎలాంటి రోగాలు రాకుండా ముందస్తుగా వ్యాక్సినేషన్ ను కూడా అందజేశారు. సమీపంలోని అరటి తోటలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అరటి పంటను పరిశీలించి దిగుబడులు ఎలా ఉన్నాయి.. ధరలు ఎంత మేర ఉన్నాయి అన్నది రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల కోసం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందన్నారు. పూర్తి స్థాయి సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు అందజేస్తోందన్నారు. సబ్సిడీతో గోకులం షెడ్లు కూడా నిర్మాణాలు చేపట్టిందన్నారు. విత్తన సబ్సిడీ దగ్గర నుంచి పశువులకు అవసరమైన వ్యాక్సిన్ వరకు అన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందజేస్తుంద న్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఇప్పటికే 14 వేల రూపాయలు రైతులు అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పార్టీలు చూసి కులాలు చూసి పథకాలు అమలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం మాటలతో రైతులకు చేసిందేమీ లేదని విమర్శలు చేశారు. ప్రస్తుతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టినట్లు వివరించారు. నాటిన ప్రతి మొక్క రేపు మహావృక్షం కావాలని దాని వలన రైతులకు ఆదాయం చేకూరాలన్నారు. మొక్కలు కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. మరోవైపు రైతులందరూ ఒకే రకం పంటలు సాగు చేయ వద్దన్నారు. పంట దిగుబడులు వచ్చే సమయానికి మార్కెట్లో ఏ పంటకు ధరలు ఉంటాయన్నది అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం కొన్ని పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని మేము ప్రతి రైతు తరపున ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని.. రైతులందరికీ లాభం చేకూర్చేలా త్వరలో ఒక మంచి పథకాన్ని తీసుకురాబోతున్నట్లు ఆమె వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలో రిజర్వాయర్లన్నీ పూర్తిచేసేలా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే సునీత వివరించారు.

## అన్ని చట్టాలకు మూలం భారత రాజ్యాంగమే..

### -ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భారతదేశంలో ఎలాంటి చట్టాలు రూపొందించినా అందుకు మూలం భారత రాజ్యాంగమేనని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం



అదనపు జిల్లా కోర్టు ఆవరణలో ఏడిజె తో పాటు న్యాయమూర్తులు వెంకటేశ్వర్లు నాయక్, లలిత లక్ష్మీ హారిక కోట, రమణయ్యలు రాజ్యాంగ పీఠిక ఆధారంగా రూపొందించిన ప్రతిజ్ఞను వివిధ న్యాయస్థానాల సిబ్బందితో చేయించారు. దీనికి తోడు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్పల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేశారు. న్యాయవాదులు భారత రాజ్యాంగం యొక్క మూలం, రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులు, బాధ్యతలు, చట్టాలు రూపొందించిన తీరు తదితర అంశాలను వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాణానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగ అనుసారం ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు. అదేవిధంగా సప్తగిరి పిజి, డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్ లు శ్రీనాథ్ రెడ్డి, మంజునాథ్ పరిపాలన అధికారి గంగిరెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. దీనికి తోడు పలు విద్యాసంస్థల్లో సైతం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన తీరు, అమలు తదితర అంశాల గురించి వివరించారు.

## ఘనంగా ఉషోదయ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమమును నిర్వహించారు. కరస్పాండెంట్ చాంద్ బాషా మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ఏటా నవంబరు 26న 'రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ప్రథమంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. విద్యార్థులకు కలిసి రాజ్యాంగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ నిలదొక్కుకోవడంలో రాజ్యాంగం కీలకపాత్ర పోషిస్తోందని, ప్రతి పౌరుడు దానిలో పొందుపరచిన హక్కులు, బాధ్యతలను తెలుసుకుని పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్. శంషాబాద్ బేగం,హెడ్ మాస్టర్ పి. నాగ భూషణం, అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్ ఉపాధ్యాయులు విద్యార్తిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కాకతీయ విద్యానికేతన్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### భారత రాజ్యాంగం ఉదాత్తమైనది కరస్పాండెంట్ నిర్మలాదేవి


ప్రజా భూమి, ధర్మవరం




ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బుధవారం రోజున రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు.. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నిర్మలాదేవి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ఉదాత్తమైనదని, అత్యున్నత విలువలతో కూడినదని అన్నారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగాప్రజలు కుల మత, భాష, ప్రాంత, లింగ, జాతి అనే తారతమ్యాలు లేకుండా అందరూ సమానమేనని రాజ్యాంగం పునరుద్ఘాటించిందన్నారు. స్వేచ్ఛ ,సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయం, సమాన అవకాశాలు, లౌకికవాదం, సమగ్రత మొదలైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వటమే కాకుండా ఆచరించేలా రూపొందించారన్నారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు మరియు ఆదేశిక సూత్రాలతో దేశ ప్రజలందరూ ఒక్కటే అని చాటి చెప్పిందన్నారు. విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే రాజ్యాంగ విలువలు పెంపొందించడానికి, ప్రజలంతా ఒక్కటే అనే భావనను కల్పించుటకు, మనుషుల మధ్య ఉన్న సామాజిక, ఆర్థిక అంతరాలు మనుషులను దూరం చేయకూడదని వీరిలో సమతా భావనను పెంపొందించుటకు మన రాజ్యాంగం తోడ్పడుతుందన్నారు . విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు మరియు లక్ష్యాలు మీద అవగాహన కల్పించడం వలన వారిని అత్యుత్తమ పౌరులుగా భవిష్యత్తు తరానికి అందించిన వారమవుతామన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా, సమాజంలో అత్యున్నత మనుషులుగా జీవించటానికి రాజ్యాంగం మరియు రాజ్యాంగ ప్రవేశిక ఎలా ఉపయోగపడుతుందో అర్థం చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులందరూ రాజ్యాంగంపై అవగాహన పెంచుకుని వారి హక్కులను కాపాడుకుంటూ వారి బాధ్యతలను నెరవేరుస్తూ సోదర భావంతో జీవిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్నారు. కరస్పాండెంట్ నిర్మలాదేవి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.. కాకతీయ విద్యానికేతన్ విద్యార్థి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేషధారణలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు తెలియజేశారు.

## ఆలూరు సింగిల్ విండో డైరెక్టరుగా సునంద నియామకం

ప్రజాభూమి ప్రతినిధి, ఆలూరు:



కర్నూలు జిల్లా ఆలూరు మండలం సింగిల్ విండో డైరెక్టరుగా ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఐ.టి కో - ఆర్డినేటరు బోయ రంజిత్ కుమార్ తల్లి ఎస్. సునంద నియమితులయ్యారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ తన తల్లికి ఆలూరు సింగిల్ విండో డైరెక్టరుగా ఎంపిక చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప,జనసేన పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచంలోకెల్లా అత్యున్నత రాజ్యాంగం మన భారత రాజ్యాంగం

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



79వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అనంతపురం నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాలలో ఎన్ సీ సీ విద్యార్థులు భారత రాజ్యాంగం డే ర్యాలీతో పాటు, ఆట స్థలాన్ని శుభ్రపరచి, మొక్కలు నాటారు. భారత రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎన్ సి సి విద్యార్థులు శుభ్రం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించ్చారు.




వంన భారత రాజ్యాం ఎంతో గొప్ప ఆదర్శవంతమైన రాజ్యాంగమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరకాలం మన ప్రజలందరి మదిలో ఉన్నారన్నారు. పలుమార్లు మేథోమథనం అనంతరం రాజ్యాంగం రూపొందిందన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26 న "సంవిధాన్ దివస్" దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, 1949లో భారత రాజ్యాంగం అంగీకరించబడిన రోజును గుర్తు చేస్తుందని, 1950 జనవరి 26 న పూర్తిగా అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. నాటి నుండి భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశంగా అధికారికంగా మారిందని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ కె. నిర్మలమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. సరిత, ఎన్ సి సి ఆఫీసర్ యమ్. జైను బేగం, విద్యార్థులు పూజ, రజిని, పూర్ణ, సింధు, లక్ష్మి తదితరులు పాల్గున్నారు.

## నూతన రెస్టారెంట్‌ను ప్రారంభించిన గుమ్మనూరు బ్రదర్స్

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:



గుంతకల్లు పట్టణంలోని కొనకొండ్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను బుధవారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెస్టారెంట్ కు వచ్చే కస్టమర్లకు శుచి గాను, రుచికరంగాను వంటకాలను అందజేయాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, గుమ్మనూరు ఫ్యామిలీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:



మండల పరిధిలోని కమ్మ కొట్టాల గ్రామంలో బుధవారం జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గ్రామంలో ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు అందజేస్తున్న ఆర్థిక సాయం గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు కలిపి మొత్తం 7000 రూపాయలు రైతన్నల ఖాతాలో జమ చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెండో విడత రైతుల ఖాతాలో సొమ్ము జమ చేశారన్నారు. రైతులను ఆదుకునే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, మండల వ్యవసాయ అధికారి లీనా వసుంధర, ఎంపీఈఓ నాగరాజు,గుంతకల్లు మండల, పట్టణ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపిక ప్రశంసా పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా విద్యా శాఖ ద్వారా పలు పాఠశాలల్లో వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించగా అందులో ఉత్తమ ప్రతిభ కనబరచిన 15 మంది ఎంపిక కాగా వారికి నేటి బుధవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు సదరు విద్యార్థిని విద్యార్థులకు కలెక్టర్ మోమెంటోలు, ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సదరు విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించి వారికి పలు అమూల్యమైన సూచనలు చేశారు. పలువురు విద్యార్థులను భారత రాజ్యాంగంపై కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు వారు ఎంతో చక్కగా సమాధానం ఇచ్చారు. వారు మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం వారు అందరూ కలెక్టర్ తో గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం కలెక్టరేట్ లోని పలు విభాగాలను, 150 సం. పాత రికార్డులను భద్రపరచిన గదిని పిల్లలకు చూయించి అవగాహన కల్పించగా జిల్లా రెవెన్యూ అధికారి మలోలా పిల్లలు వారి తల్లితండ్రులతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రసాద రావు, ఏపీసి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, ఆలూరు (చిప్పగిరి):



కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అల్లా ప్రకాష్, ఏఓ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణానికి చెందిన సప్తగిరి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని సుబ్బిరెడ్డిపల్లిలో ప్రత్యేక శిబిరంలో భాగంగా సీజనల్ వ్యాధులపై ర్యాలీ నిర్వహించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. మంజునాథ్, ఏవో బి.గంగిరెడ్డి ర్యాలీకి ముందు పర్యావరణ పరిరక్షణ, సీజనల్ వ్యాధులపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అవగాహన కల్పిస్తూ సూచనలు చేశారు. అనంతరం వాలంటీర్లు పర్యావరణం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ప్లకార్డులను చేతపట్టి దోమతెరలను వాడండి, దోమ కాటు నివారించండి, చెత్తను చెత్త బండికే ఇవ్వండి, ఆరోగ్యమే మహాభాగ్యం, ఇంటింటా చెట్టు ఊరూరా వనం, ప్లాస్టిక్ వాడకం నివారించండి, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించండి తదితర నినాదాలు ఇస్తూ గ్రామంలోని వీధుల వెంట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు టి.నాగేంద్ర, జి. ప్రకాష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వాన్ని అందించింది

## -ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్

ప్రజాభూమి ఒంటిమిట్ట:

కడప కందుల ఓబుళరెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో బుధవారం నాడు యువజన సేవల శాఖ-స్టెప్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.డాక్టర్ శంకర్ మాట్లాడుతూఆంగ్లేయుల పాలననుండి స్వాతంత్ర్యం పొందడం ఒక దశ అయితే, ప్రజల హక్కులు, స్వేచ్ఛలను కాపాడే రాజ్యాంగ రచన మరో గొప్ప దశ అని అన్నారు. కులం, మతం, వర్గం, జాతి, ప్రాంతం, లింగం అనే భేదాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడం భారత రాజ్యాంగం ప్రత్యేకత అని చెప్పారు.రాజ్యాంగ రచనలో మొదటి సభాధ్యక్షుడు సచ్చిదానంద సిన్హా నుంచి, శాశ్వత సభాధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, రాజ్యాంగ రచనా కమిటీ అధినేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వరకు చేసిన సేవలను ఆయన గుర్తుచేశారు. ఆయన ప్రసంగంలో రాజ్యాంగ ముసాయిదాలో ముద్రించబడిన పురాణ, చారిత్రక, సంస్కృతిక ప్రతీకలుశివుడు, సీతారాములు, గౌతమ బుద్ధుడు, శివాజీ, విక్రమాదిత్య న్యాయస్థానం, నలందా, సారనాథ్ అశోక స్థూపం, ఝాన్సీ లక్ష్మీబాయి తదితరుల చిత్రాలను కూడా ప్రస్తావించారు రాజ్యాంగంలోని ప్రతి పేజీ శాంతినికేతన్ విద్యార్థులచే రూపొందించబడిందని, ప్రేమ్ బిహారి నారాయణ్ రైజదా ఆరు నెలలు శ్రమించి చేతిరాతతో రాజ్యాంగాన్ని లిఖించారని తెలిపారు. ఆ ప్రతిని హీలియంతో నింపిన పెట్టెలో పార్లమెంటులో భద్రపరిచినట్టు వివరించారు సభ ప్రారంభంలో వేంకటేశ్వరస్వామి పూజ, జ్యోతిప్రజ్వలన తరువాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. చివర్లో డాక్టర్ శంకర్ సభలో పాల్గొన్న




వారందరితో రాజ్యాంగ పీఠికను పఠింపజేశారు సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్దేశ్వరరావు అధ్యక్షత వహించగా, స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ మంగళ గౌరీ, స్టెప్ సీఈఓ సుబ్బారాయుడు, మురళి, మధుసూదనరావు ఇతర విభాగాధిపతులతో కలిసి పాల్గొన్నారు. గణపతి ప్రార్థనతో ప్రారంభమైన కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.

# ఘనంగా ఏపీ ఎస్ టి యు ఉపాధ్యాయసంఘ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ అంగడి నాగేంద్ర సౌజన్యంతో, సీనియర్ నాయకులు, ఎస్ టి యు రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు బండి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 76వ జాతీయ రాజ్యాంగ దినోత్సవం శుభ సందర్భంగా పులివెందుల మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల లోని 9,10 వ తరగతుల విద్యార్థులకు రాజ్యాంగ విలువలు పరిరక్షణ,దేశ యువత భాగస్వామ్యం అనే అంశం మీద వక్తృత్వ పు పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా పులివెందుల మండల విద్యా శాఖ అధికారులు చంద్రశేఖర రావు, రామానాయు డు, విశ్రాంత ఉపాధ్యాయులు కేసీవీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. పోటీలలో గెలుపొందిన ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, పులివెందుల ద్వితీయ బహుమతి అసిఫా జడ్. పి. హెచ్. ఎస్ ఉర్దూ పాఠశాల,తృతీయ బహుమ తి నాగతేజేశ్వర రెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అహోబిలాపురం విజేతలకు మేమంటోలు,మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగినది పాల్గొన్న ప్రతి విద్యార్థికి మెడల్ ప్రశంసా పత్రం కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మైనారిటీ కన్వీనర్ సనావుల్లా గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏసీ గంగి రెడ్డి , భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు గుజ్జల కృష్ణా రెడ్డి ,సి. రాజశేఖర్ రెడ్డి ,ఎస్ టి యు



పులివెందుల మండల శాఖ బాధ్యులు రమణారెడ్డి, కే మధుసూ దన్ రెడ్డి, వి నాగరాజు, జిల్లా కార్యదర్శి గుజ్జల మల్లేష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏ శ్రీధర్ రావు జిల్లా మైనారిటీ కమిటీ కన్వీనర్ పి ఆలీబాబా,జిల్లా కౌన్సిలర్ సోమా సుబ్బిరెడ్డి, దీనభందు ఆశ్రమం నిర్వాహకులు జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

## -నాయకులకు చిత్తశుద్ధి ఉంటే 46 శాతం రిజర్వేషన్ కల్పించాలి

ప్రజాభూమి,పులివెందుల



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయాలి అని రిజర్వేషన్ల పరిరక్షణ కమిటీ, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు పోతుల నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ భారతదేశంలో 76వ రాజ్యాం గ దినోత్సవం జరుపుకుంటున్నా ఇప్పటికి కూడా సామాజిక ఆర్థిక రాజకీయ సమన్యాయం జరగలే దన్నారు. అందుకు వైఫల్యం రాజ్యాంగానిదా, రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న నాయకులదా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తున్నామ న్నారు. 56 శాతం ఉన్న బలహీన వర్గాలకు చట్ట సభలలో ఇప్పటికీ రిజర్వేషన్లు కల్పించకపోవడం దారుణం అన్నారు. ఎస్సీ ఎస్టీ సోదరులకు ఎలా రిజర్వేషన్లు అమలవుతున్నాయో అలాగే బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలు ఏ పార్టీకి మొగ్గుచూపితే ఆ పార్టీ ప్రభుత్వ పగ్గాలు చేపడుతుందని అలాంటి బీసీలను నాయకులు వాడుకొని రాజ్యాంగ ఫలాల ను అందజేయకుండా మోసం చేస్తున్నారన్నారు. అటు వైకాపా ప్రభుత్వంలో ఇటు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసినప్పటికీ చోటు తగ్గకపోవడం బీసీల పట్ల నాయకులకు చిత్త శుద్ధి లేకపోవడం అన్నారు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీలను మభ్యపెట్టడం మానుకొని బీసీలకు 44 శాతం దమ్ముంటే రిజర్వేషన్లు కేటాయించాలని లేనిపక్షంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజా, కడప జిల్లా అధ్యక్షులు దేరంగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ జ్యోతి భవన నిర్మాణం కోసం 10 వేలు విరాళం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కోసం పట్టణంలోని ప్రముఖ జ్యోతి వైద్యశాల వైద్యులు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ రణధీర్ రెడ్డి ల చేతులమీదుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి బుధవారం వారి ఆసుపత్రి యందు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ స్నేహి త అమృత హస్తం సేవాసమితి సేవలు వెల కట్టలే నివి అని సంస్థ సేవలు మరింత విస్తృతం కొరకు భవన సముదాయం పులివెందుల ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరం కావున భవన నిర్మాణం కొరకు మా వంతు బాధ్యత గా ఈ విరాళం అందజే స్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భవన నిర్మాణం కొరకు పుట్టినరోజు, పెళ్లి, పెళ్లిరోజు లాంటి శుభ కార్యాలు, జ్ఞాపకార్థా లు, ఆత్మీయ కలయిక లాంటి సందర్భాలు ఏవైనా విరాళాలు అందజేసేందుకు ముందుకు రావాలన్నా రు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకలాపాలు జరుగుతూనే ఉన్నాయి

## నియోజకవర్గంలో తిరుగుతూనే ఉన్నాం

## పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పులివెందుల నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో నాయకులతో కలిసి తిరుగుతున్నామని, జరగబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు వెళ్ల డమే తమ లక్ష్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో పర్య టించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యకలాపాలు కొనసాగించడం జరుగుతుందన్నారు. కొంతమంది వ్యక్తులు లేనిపోని అపోహలు కల్పించడం జరుగు తుందన్నారు. అలాంటి వాటిని కాంగ్రెస్ పార్టీ లెక్కచేయదు అన్నారు. అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నామన్నారు.

# పులివెందుల అభివృద్ధి, సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం

## ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజా దర్బార్

## ప్రజా దర్బార్ లో బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. బుధవారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని , వారిచ్చిన అర్జీలనుస్వీకరించారు. ప్రజలతో మమే కమై వారి సమస్యలను విని సంబంధిత అధికారు లతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారా నికి కృషి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి

## అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించినమాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

ప్రజాభూమి,పులివెందుల



భారతదేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం రాజ్యాంగం దినోత్సవ సందర్భంగా పులివెందులలో ని బాకరపురంలోని తన నివాసంలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి ఒక్కరికి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సమాన త్వం, సామాజిక న్యాయానికి మూలాధారమైన భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ వారసత్వం, స్ఫూర్తిని కొనసాగిస్తూ, విలువలను కాపాడుతూ సమ్మిళిత, సుసంపన్నమైన ప్రగతిశీల భారతావని నిర్మాణం కోసం, భిన్నత్వంలో ఏకత్వా న్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజాస్వామిక స్ఫూర్తి తో మనమంతా ముందుకు నడుద్దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వైయస్ అవినా ష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షులు కౌన్సిలర్ పార్లపల్లె కిషోర్, మాజీ చైర్మన్ చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలకు శ్రీకారం చుట్టిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలం, పెద్దకొత్తపల్లె గ్రామంలో అభయ ఆంజనేయస్వామి మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, నాయకుల ఆహ్వానం మేరకు తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు -రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ముందుగా శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం జరిగిన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు తరువాత ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించి కొంతసేపు పోటీని ఆసక్తిగా వీక్షించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడుగజ్జల నరసింహారెడ్డి, ఒంటిమిట్ట జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, శివారెడ్డి, బొబ్బిలి రాయుడు, తుమ్మలకుంట ఈశ్వరయ్య, రోశయ్య,కట్ట సుబ్బరాయుడు,అలాగే పార్టీ ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.



# మన కడప -స్వచ్ఛ కడప

ప్రజా భూమి, కడప సిటీ :



బుధవారం కడప నగరంలో 32వ డివిజన్ బాలాజీ గుడి పరిసరాలలో నిర్వహించిన మన కడప – స్వచ్ఛ కడప కార్యక్రమంలో ప్రభుత్వం విప్ కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి,టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి,సంబంధిత శాఖల అధి కారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంతంలోని శుభ్రత,డ్రైనేజ్,చెత్త నిర్వహణ వీధి లైట్ల పరిస్థితి, పౌర సౌక ర్యాలపై అధికారులు తీసుకుంటున్న చర్యలను ప్రత్యక్షంగా ప రిశీలించారు.స్థానికులతో మా ట్లాడి వారి సమస్యలను తెలుసుకుని,తక్షణ పరిష్కారం కో సం సంబంధిత మున్సిపల్ అ ధికారులకు సూచనలు చేశారు. కడప నగరాన్ని శుభ్రంగా,ఆరో గ్యంగా,అభివృద్ధి దిశగా తీసుకె ళ్లేందుకు మన కడప – స్వచ్ఛ కడప కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని వారు పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నగర్ అధ్యక్షులు పి మన్సూ ర్ అలీ ఖాన్,టిడిపి నగర ప్రధా న కార్యదర్శి సుబ్బారెడ్డి,32వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ ఆకే పాటి అర్జున్,32వ కార్పొరేటర్ ఎస్.బి.జఫరుల్లా మాజీ టిడిపి కౌన్సిలర్ ఎస్.బి. హబీబుల్లా, జిలాన్,జావిద్,అఫ్జల్ శిలాస్, బషీర్ సాహెబ్ ,ఆకేటి మణిదీప్,ఆరిఫ్,సాయి,మహేంద్ర,పవన్ స్థానిక నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట గ్రామపంచాయతీలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ నిర్మాత, భారత్ రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ స్థూపానికి పూలమాలలు అర్పించి ఆయన సేవలను స్మరించారు.దేశ ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ సూత్రాలను పరిరక్షించేలా రూపొందించబడిన భారత రాజ్యాంగం, 1949 నవంబర్ 26న డా. అంబేద్కర్ గారి అధ్యక్షతన ఆమోదించబడిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాతమ్మ, హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి

## -ప్రధానోపాధ్యాయులు సమీర్ బాష

ప్రజా భూమి ఒంటిమిట్ట:




సిద్ధవటం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 11వ పటాలంలో నేడు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాల ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు శ్రీ సమీర్ బాష మాట్లాడుతూ, “భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను అందించిన మహద్గ్రంథం. విద్యార్థులు భవిష్యత్కాల పౌరులుగా తమ హక్కులు-విధులను సమంగా నిలబెట్టాలి” అని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం, ప్రసంగాలు, క్విజ్ పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ పురోగతికి రాజ్యాంగమే స్ఫూర్తి

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



దేశ పురోగతికి భారత రాజ్యాంగమే స్ఫూర్తి అని జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం అని, పౌరులు, పాలకులు, పాలన యంత్రాంగం, అత్యున్నత చట్టాలు, స్వేచ్ఛ, సమానత్వం సర్వతోముఖాభివృద్ధికీ రాజ్యాంగం హామీ ఇచ్చిందన్నారు. రాజ్యాంగం ఆమోదించిన జ్ఞాపకార్థం నవంబర్ 26న సంవిధాన్ దివస్ గా జరుపుకుంటారన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 27 నవంబర్ 2025


## మంత్రాభిషేకం, వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలలో పాల్గొన్న చైర్మన్ కొట్టేసాయి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చతుర్మాడ వీధుల నందలి ఆగ్నేయ మూలలో ఉన్న ఆగ్నేయ గణపతి స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట మరియు దేవాలయ మహాకుంభా భిషేకము సందర్భంగా మంగళవారం సాయంత్రం 06:00 గంటలకు స్థానిక బేరి వారి మండపం నందు ఏర్పాటు చేసిన మంత్ర కళశాభిషేకము మరియు బుధవారం ఉదయం 10:00 గంటలకు జరిగిన ఆగ్నేయ వినాయక విగ్రహ ప్రతిష్ట కలశ స్థాపనలో ఆలయ పాలకమండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్, ఆలయ కార్యనిర్వాహకాధికారి బాపిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా.ఆనంద్, పాలకమండలి సభ్యులు కోలా విశాలాక్షి, వాకచర్ల.గుర్రప్పశెట్టి మరియు ఇతర స్థానిక పెద్దలు పాల్గొన్నారు...

## భగవాన్ అయ్యప్ప స్వామి 44వ జ్యోతి పూజోత్సవం బుక్ లెట్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్ట ణంలో భగవాన్ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న భగవాన్ అయ్యప్ప స్వామి 44వ జ్యోతి పూజోత్సవ ఆహ్వానం బుకె లెట్ ను బుధవారం నాయుడుపేటలో అయ్యప్ప స్వామి సంఘం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా భగవాన్ అయ్యప్ప స్వామి సేవా సంఘం అధ్యక్షులు కామిరెడ్డి.రాజారెడ్డి మాట్లాడుతూ.. నాయుడుపేట పట్టణంలో గత 43 ఏళ్లుగా అత్యంత వైభవంగా భగవాన్ అయ్యప్ప స్వామి జ్యోతి పూజోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 44వ జ్యోతి పూజోత్సవ కార్యక్రమం డిసెంబర్ 4,5 తేదీల్లో కేరళ తరహాలో..భక్తిశ్రద్ధల తో..అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా స్నేహపూర్వ వాతావరణంలో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి జ్యోతి పూజోత్సవ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా పట్టణ ప్రజలు, పెద్దలు, అయ్యప్ప స్వామి భక్తులు సహకరించాలని కోరారు. వచ్చే ఏడాది స్థలదాత సహకారంతో నిర్మించనున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి హితోదిక సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భగవాన్ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఉపాధ్యక్షులు కనమర్లపూడి.సుబ్రహ్మణ్యం, చిరువెళ్ల.మునిరాజా, చిట్టేటి అంకయ్య, డీసీ.కిషోర్, కోశాధికారి జలదంకి.వెంకట కృష్ణారెడ్డి, సలహా సభ్యులు పాపాడి.చంద్రారెడ్డి, సిహెచ్.ముని ప్రసాద్, డిసి. యతీంద్ర, చదలవాడ.కుమార్, శిరసనంబేటి. కరుణాకర్ రెడ్డి, గుండాల.సురేష్ రెడ్డి, కాలగంధ. సునీల్, బి.ఎల్.శ్రీనివాసులు, గాదిరెడ్డి.గోపి, ఎం.జలంధర్ కుమార్, చిరువెళ్ల.బాబ్జి, పలువురు సభ్యులు పాల్గొన్నారు...

## జలదంకి మధుసూదన్ రెడ్డికి నివాళు లర్పించిన అయ్యప్ప సేవా సంఘం సభ్యులు



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా నాయుడుపేట టౌన్ నందు నివాసం ఉంటున్న సీనియర్ నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ జలదంకి మధుసూదన్ రెడ్డికి భగవాన్ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు నివాళులర్పించారు. బుధవారం అయ్యప్ప స్వామి 44వ జ్యోతి పూజోత్సవ ఆహ్వానం బుక్ లెట్ ను ఆవిష్కరించిన సందర్భంగా ఆ సంఘం సభ్యులు మధుసూదన్ రెడ్డికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జలదంకి మధుసూదన్ రెడ్డి భగవాన్ అయ్యప్ప సేవా సంఘం కన్వీనర్ గా జ్యోతి పూజోత్సవ కార్యక్రమాల్ని విజయవంతంగా నిర్వహించే వారిని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భగవాన్ అయ్యప్ప స్వామి సేవా సంఘం అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి, ఉపాధ్యక్షులు కనమర్లపూడి.సుబ్రహ్మణ్యం, చిరువెళ్ల.మునిరాజా, చిట్టేటి అంకయ్య, డీసీ.కిషోర్, కోశాధికారి జలదంకి.వెంకట కృష్ణారెడ్డి, సలహా సభ్యులు పాపాడి.చంద్రారెడ్డి, సిహెచ్.ముని ప్రసాద్, డిసి యతీంద్ర, చదలవాడ.కుమార్, శిరసనంబేటి.కరుణాకర్ రెడ్డి, గుండాల.సురేష్ రెడ్డి, కాలగంధ సునీల్, బి.ఎల్.శ్రీనివాసులు, గాదిరెడ్డి.గోపి, ఎం.జలంధర్ కుమార్, చిరువెళ్ల.బాబ్జి, పలువురు సభ్యులు పాల్గొన్నారు...

## పొట్టకూటి కోసం వచ్చి బెంగాల్ కూలి మృతి

### మృతి పట్ల సహచర కూలీలు బాధా వర్ణనాతీతం



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం సిద్దిగుంటపాలెం గ్రామంలోని వరి నాట్లు వేయడానికి వచ్చిన బెంగాల్ కూలీలులో ఒకరైన స్థానిక రోడ్డు ప్రమాదంలో మృతి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన పులజుల్బార్ ప్రాంతానికి చెందిన దూలల్.సర్దార్, సహచర కూలిలతో కలసి సిద్ధిగుంటపాలెం వద్ద నున్న గూడంలో జీవనం సాగిస్తున్నారు. సహచర కాలిలతో కలసి పక్కనే ఉన్న దుకాణంలో సామాన్లు తీసుకోని రోడ్డు పై నడుచుకుంటూ వస్తుండగా తుపిలిపాలెంలో ఓ హచరిలో పని చేస్తూ విధులు నిర్వహించుకొని వాకాడుకి బైక్ పై వస్తున్న వ్యక్తి వెనుక నుంచి డి కొట్టడంతో ఒక్కసారిగా అరుస్తూ కిందపడి అక్కడికక్కడే మృతి చెందంతో సహచరా కూలీలు అర్థనాథలు చేసారు. బైక్ వస్తున్న వ్యక్తి క్రిందపడి దెబ్బలు తగలడంతో ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో వాకాడు ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్.ఐ నాగబాబు తెలిపారు. ఏది ఏమైనా..ఈ ప్రాంతంలో ఎక్కువగా తరచూ ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని స్థానికులు ప్రజలు అంటున్నారు...

# ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే స్ఫూర్తి

**దేశ పౌరులందరికీ 76వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు - నెల్లూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల.కిషోర్**

ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు సిటీ

1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపింది. 76వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేసి, భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ప్రేరణను గుర్తు చేసుకుంటూ జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల.కిషోర్ నెల్లూరు సిటీ వీఆర్సీ సెంటర్ నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురుకుల.కిషోర్ మాట్లాడుతూ..పౌరులందరికీ ఆర్థిక, సామాజిక రాజకీయ సమానత్వం కల్పించేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన భారత రాజ్యాంగం ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. నేడు ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ప్రజలకు రక్షణ కవచంగా పని చేస్తున్నాయి. జీవిత హక్కు, స్వేచ్ఛ, న్యాయం అందరికీ ఒకే రకంగా అందుతున్నాయి అని అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి దేశ వ్యాప్తంగా ఒకే రాజ్యాంగాన్ని అమలు చేసిన ప్రధానమంత్రి మోడీ కృషిని ప్రశంసించారు. దశాబ్ద కాలంలోనే భారత ఆర్థిక వ్యవస్థను 11వ స్థానం నుండి 5వ స్థానానికి చేర్చిన మోడీ నాయకత్వం ప్రశంసనీయమని రానున్న సంవత్సరాల్లో భారత్ ప్రపంచంలోని 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతుందని తెలిపారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతోందని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ 1 ట్రిలియన్ డాలర్లకు చేరేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదల.పవన్ కళ్యాణ్ ప్రణాళికలు కొనసాగుతున్నాయని విజన్ 2047లో భాగంగా రాష్ట్రం 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరే దిశగా కృషి జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో




జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన నాయకులు బెల్లపు సుధామాధవ్, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నగర కార్యదర్శి హేమచంద్ర యాదవ్, నగర సంయుక్త కార్యదర్శి పసుపులేటి శరవణ, రెండవ డివిజన్ నాయకుడు నాగేంద్రబాలు, 18వ డివిజన్ నాయకుడు వాకాటి వర్షన్,16 డివిజన్ నాయకుడు తుమ్మల.నరహరి నగర, నాయకులు ఏలూరి.కృష్ణమోహన్ రెడ్డి, తరుణ్, ఉమా.మహేష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు...

## మెరుగైన విద్యుత్ సరఫరాకు శ్రీకారం



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని నెల్లిపూడి పంచాయతీ ప్రజలు గత కొన్ని రోజులుగా విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతూ.. ఉం డడంతో రైతులు, గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆర్.డి.ఎస్.ఎస్ రూరల్ డెవల ప్మెంట్ సెక్టార్ సర్వీస్ కేంద్ర ప్రభుత్వం పథకంద్వారా నూతన విద్యుత్ స్తంభాలు, విద్యుత్తు లైన్ల ఆధునీకరణ చేయడంతో పాటు 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ బాధవారం ప్రారంభించారు. దీని వలన త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా అవుతుంది, దీనితో నెల్లిపూడి పంచాయతీ ప్రజలకు విద్యుత్ సమస్యలు తీరినట్లే టిడిపి నాయకుడు పోలయ్య, సుబ్రహ్మణ్యంలు విద్యుత్ సమస్యలను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కారం అయినది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రాన్స్కో ఏ.ఈ.విజయలక్ష్మి దేవి, విద్యుత్ శాఖ సిబ్బంది జనార్ధన్, పవన్ కుమార్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు...

## భారత రాజ్యాంగ దినోత్సవం

### తుడా కార్యాలయంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కి ఘనంగా పుష్పాంజలి




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్

నేడు భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని తుడా కార్యాలయంలో రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి తుడా చైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి, పుష్పాంజలి ఘటించారు. రాజ్యాంగం రూపొం




దించిన డా.అంబేద్కర్ మహనీయ సేవలను స్మరించుకుంటూ..దేశ ప్రజాస్వామ్య బలోపేతానికి ఆయన చేసిన కృషిని తుడా చైర్మన్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. తుడా అధికారులు, సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించి, సమాజ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని తుడా చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో తుడా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు...

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలి : సిఐటియు

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్లను రద్దు కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా సత్యవేడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగానికి కోతలు విధిస్తూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమకు పార్లమెంట్లో ఉన్న మంది బలంతో స్వతంత్ర పూర్వం నుండి సాధించుకున్న కార్మిక చట్టాలను పక్కనపెట్టి కేవలం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల కడుపు కొట్టడం అన్యాయం అన్నారు.ఈ లేబర్ కోడ్లను బిజెపి అనుబంధ సంస్థలతో సహా కేంద్ర కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి. కానీ బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాత్రం లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు మేలు జరుగుతోందనే పచ్చి అబద్ధాన్ని తన గుప్పెట్లో ఉన్న కార్పొరేట్ మీడియా ద్వారా ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ఏ కార్మికుడు పని గంటలను పెంచాలని అడగక పోయినప్పటికీ ఇదివరకే అమలులో ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని పెంచాల్సిన అవసరత ఏముందని ప్రశ్నించారు.



ఇదంతా కార్పొరేట్ యజమానుల కోరికను నెరవేర్చడానికి తప్ప కార్మికుల సంక్షేమానికి కాదన్నారు. బిజెపి ప్రభుత్వం నిరంకుశ విధానాలతో కార్మికుల పై గుది బండ లాంటి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి వారి హక్కులను కాల రాయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తపరిచారు.అలాగే ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల పై రద్దు చేసిన నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేయుడం విరమించుకోవాలన్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజుల పని దినాన్ని కల్పించి 600 రూపాయల రోజువారి కూలిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాబట్టి ఇలాంటి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి ఇదివరకే ఉన్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని ఈ నిరసన కార్యక్రమంలో డిమాండ్ చేశారు. తదనంతరం తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. జాతీయ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు దేశాన్ని అరుణాచలం యువజన సంఘం నాయకుడు మురళి,మునస్వామి తిరుమలరెడ్డి యేసయ్య కిష్టయ్య సుశీలమ్మ,కొల్లాపిరి,శేఖర్ మరియు పలు ప్రజా సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ వేడుకలల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాల గురవం బాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ తమిళనాడు ఎంపీ. సుధా రామకృష్ణ పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ. సుధా రామకృష్ణన్ మాట్లాడుతూ.. భారతదేశ పౌరులకు సమాన హక్కుల కల్పనకై బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే రిజర్వేషన్ల ద్వారా సాధ్యమవుతుందని వారు ఆర్థిక స్వాలంబన పొందాలని మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డిసిసి అధ్యక్షులు బాలగురువం బాబు మాట్లాడుతూ..నేడు సమాజంలో అసమానతలు తొలగి బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతున్నారంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం వల్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ.చింతా మోహన్, పీసీసీ పరిశీలకులు మదన్మోహన్, ప్రధాన కార్యదర్శి కలిందర్, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా. దామోదరం రెడ్డి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త హరి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్, జిల్లా కోశాధికారి వేలు, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, ఎస్.టీ సెల్ జిల్లా అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, గౌస్ బాషా, కే.కే.సీ ఉపాధ్యక్షులు కృపానందం, కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి, వెంకటేష్ గౌడ్, మరియు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా ఉచిత ఆపరేషన్లు



ప్రజాభూమి ప్రతినిధి – చిల్లకూరు

తిరుపతి జిల్లా చిల్లకూరు మండలంలో నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా సుమారు కొన్ని వేల మందికి పైగా ఉచిత ఆపరేషన్లు మరియు వైద్య చికిత్సలు అందిస్తూ ప్రజల జీవితాలలో ఆరోగ్యం వెలుగులు నింపుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రైవేటు రంగంలో ఎవ్వరికి సాధ్యం కానీ నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ అందరి యొక్క పి.ఆర్.ఓ ఎన్.సురేంద్ర కుమార్ సూచనలతో వల్లిపేడు జడ్పీ హైస్కూల్ బండి మురళి ఉచిత వైద్య వైద్య సలహా శిబిరము బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వల్లిపేడు ఎమర్జెన్సీ డాక్టర్.దినేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు.కీళ్ల ఎముకల వ్యాధి నిపుణులు చెవి, ముక్కు, మరియు గొంతు, వ్యాధి నిపుణులు కంటి వ్యాధి నిపుణులు శ్వాసకోశ వ్యాధి నిపుణులు పాల్గొని వాళ్లు రోగులకు కావలసిన పరీక్షలు చేసి వారి దగ్గరలో ఉన్న మందులిచ్చి ఇతర స్కానింగ్ విషయాలలో హాస్పిటలకు రమ్మని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన బండి.మురళిని అందరూ ప్రశ్నించారు. ప్రజాభూమి యాజమాన్యం తరఫున ఆయన ఇంకా మంచి ఉచిత కార్యక్రమాలు ప్రజలకు పేదలకు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలందరికీ మంచి జరిగాలా చూడాలని ఆశిస్తున్నారూ...

## భారత రాజ్యాంగ దినోత్సవం

### -కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ దేవేంద్ర రెడ్డి, రోజ్ మాండ్




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

76 వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు, దేవేంద్ర రెడ్డి, రోజ్




మాండ్ లతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందితో కలిసి రాజ్యాంగ విలువలను ఆచరణ లో పెట్టడంపై నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ దేవేంద్ర రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో అతి సమగ్రమైన, సమానత్వం మరియు సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే గొప్ప రాజ్యాంగమని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టి, దేశ నిర్మాణంలో వారి కృషి ఈ దేశ ప్రజలకు శాశ్వత ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజాసేవలో ప్రతి అధికారి పారదర్శకత, బాధ్యతాయుత ధోరణి మరియు రాజ్యాంగ బద్ధ పరిపాలనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, న్యాయసూత్రాల పరిరక్షణ, ప్రజాస్వామ్య బలపరచడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ విధి నిర్వహణలో రాజ్యాంగ స్ఫూర్తి ప్రతి ఫలించాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు ప్రత్యేక అధికారుల నియామకం




ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలేం

పారిశ్రామిక సేవల బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పరిశ్రమలకు అనుకూల వాతావరణం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్మరియు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీసిటీకి ఇద్దరు ప్రత్యేక అధికారులను నియమించింది. దీంతో పెట్టుబడిదారులకు అవసరమైన అనుమతులు, సేవలు అన్ని ఒకే చోట అందించే వన్–స్టాప్ అడ్మినిస్ట్రేషన్ అమల్లోకి వచ్చింది. తిరుపతిలోని జిల్లా పరిశ్రమల కేంద్రం డి.ఐ.సి ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి వి.జయంత్ కుమార్‌ను శ్రీసిటీ ఫెసిలిటేషన్ ఆఫీసర్‌గా నియమించారు. పరిశ్రమల అనుమతులు, ప్రోత్సాహకాల ప్రక్రియలు, వ్యాపార సంస్కరణల అమలు వంటి కీలక సేవల కోసం ఆయన పనిచేయనున్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం శ్రీసిటీలో ఆయన ప్రత్యక్షంగా అందుబాటులో ఉంటారు. పరిశ్రమల శాఖ, శ్రీసిటీ యాజమాన్యం, కంపెనీల మధ్య ప్రధాన అనుసంధాన అధికారిగా వ్యవహరిస్తారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సకాలంలో ఫిర్యాదుల పరిష్కారం, సమన్వయంతో పాటు సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సహకారం అందిస్తారు. పరిశ్రమలకు అవసరమైన సేవలు మరింత వేగంగా సమర్ధవంతంగా అందేలా చేస్తారు. ఏ.పి.ఐ.ఐ.సి ప్రాజెక్టు ఇంజనీర్ సివిల్ సుగుణను శ్రీసిటీ ఐలా అధికారిగా నియమించారు. భవన అనుమతుల ఆన్‌లైన్ ప్రాసెసింగ్, ప్రాపర్టీ టాక్స్ నిర్వహణ, వివిధ శాఖలతో సమన్వయం ద్వారా ఆన్‌లైన్ సేవల పరిష్కారం తదితర విధులను ఆమె నిర్వహిస్తారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మార్గదర్శకాల మేరకు సేవలను పారదర్శకంగా.. సమయానుకూలంగా.. సమర్థవంతంగా అందించడానికి కృషి చేస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వాన్ని ప్రశంసించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వన్–స్టాప్ అడ్మినిస్ట్రేషన్ అమలు చేసినందుకు సమాచార సాంకేతిక ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ కి, పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహార శుద్ధి మంత్రి టి.జి.భరత్ కు, మరియు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక అధికారులను నియామకం వల్ల అనుమతుల మంజూరు ప్రక్రియ వేగవంతమవుతుందని విభాగాల మధ్య సమన్వయం మెరుగవుతుందని పరిశ్రమలకు మరింత సహకారం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్య ముఖ్యమంత్రి దార్శినిక పాలనకు రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ అండ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సూత్రానికి నిజమైన ప్రతిబింబమని అన్నారు. ముఖ్యమంత్రి వ్యవహార శైలి పరిశ్రమల అభివృద్ధి పై ఆయన చిత్తశుద్ధి గురించి ప్రస్తావించిన డా.సన్నారెడ్డి, గతంలో పలు పర్యాయాలు శ్రీసిటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలు, పరిశ్రమలను ప్రోత్సహిస్తూ ఆయన తీసుకున్న పలు నిర్ణయాలను గుర్తుచేశారు. కెలాగ్స్ కంపెనీలో మహిళలకు నైట్ షిఫ్ట్‌లో పని చేసేందుకు అనుమతి, జెట్రో ప్రతినిధుల విజ్ఞప్తిపై ప్రత్యేక అగ్నిమాపక కేంద్రం మంజూరు, డీఎస్పీ స్థాయిలో హైటెక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, శ్రీసిటీ అభివృద్ధి కోసం ఐలా అధికారాలను విస్తరించడం వంటి వేగవంతమైన మార్గదర్శక నిర్ణయాలు ముఖ్యమంత్రి దార్శినిక పరిశ్రమల అనుకూల పాలనకు నిదర్శనాలని ఆయన పేర్కొన్నారు. విశాఖ సదస్సు 2025లో రాష్ట్రానికి వచ్చిన అంతర్జాతీయ గుర్తింపు, పెద్దఎత్తున పెట్టుబడుల ప్రతిపాదనలు ముఖ్యమంత్రి దూరదృష్టి, నాయకత్వానికి ప్రతీకగా అభివర్ణించిన డా.సన్నారెడ్డి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలను విడుదల చేయడం ద్వారా ప్రభుత్వం పెట్టుబడిదారుల అనుకూల వాతావరణాన్ని మరింత బలపరిచిందని అభిప్రాయపడ్డారు...

## రాజ్యాంగమె భారతదేశ మానవ రక్షణ కవచం జనసేన థామస్




ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

కేవీబీపురం మండలం మండల కేంద్రం లోని అంబెడ్కర్ విగ్రహ ప్రాంగంలో ఏపీడబ్ల్యుఏ సంగం మరియు జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా థామస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నుండి మనం గణనలోకి వచ్చాము. రాజ్యాంగం నుండి మనకు సర్వ హక్కులు వచ్చాయి. రాజ్యాంగం నుండి బాధ్యతలు పెరిగింది. ఈ రాజ్యాంగం నుండి చదువులు చదవ డం జరిగింది. ఈ రాజ్యాంగం ద్వారానే ఉద్యోగాలు వచ్చాయి. రాజ్యాంగం నుండి భద్రత వచ్చింది. ఈ రాజ్యాంగం నుండి ఉద్యోగంలో ప్రమోషన్ వచ్చింది. ఈ రాజ్యాంగం ద్వారే ఇల్లు,పెన్షన్,వ్యసాయభూమి వచ్చింది. ఈ రాజ్యాంగం నుండి స్త్రీలకు సమాన హక్కులు వచ్చాయి. నువ్వు అనుభవించే ప్రతి సౌకర్యం కల్పించింది. రాజ్యాంగంమె యావత్ భారత దేశ రక్షణ కవచం రాజ్యాంగాన్ని గౌరవిద్దం జైభీమ్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సత్యవేడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాధు సర్పంచ్ బాలాజీ, అంబేద్కరిస్ట్ జాన్ బసవయ్య, వైబాలరాజు జాకరయ్య, ఆనందరావు, అనిల్, సోము, అంబు, దీపక్,కిరణ్ , పాల్గొనడం జరిగింది.

## అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న బందిల కార్తీక్

### అంబేద్కర్ యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో 20,000 ఆర్థిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలంలోని జంగాలిపల్లె గ్రామానికి చెందినా బందిల మోహన్ అనారోగ్యానికి గురి అయి చికిత్స పొందు తున్న వైద్య నిమిత్తం ఖర్చులకు గాను అంబేద్కర్ యూత్ సేవా సమితి ఆధ్వర్యం లో బహుజన ఐక్యవేదిక సమక్షంలో బుధవారం బందిల కార్తీక్ ఇంటికి వెళ్లి 20,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.అనంతరం ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని పరామర్శించారు. ఆరోగ్యం కుదిటీ పడేవరకు తగు జాగ్రత్త తీసుకోవాలని అలానే మీకు తోడుగా మేము ఉంటామని భయాందోళనకు గురి కావద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సేవా సమితి అధ్యక్షులు శ్రీరామ్ శివ ప్రసాద్, బహుజన ఐక్య వేదిక నాయకులు పాల మల్లికార్జునరావు, పనబాక హేమంత్, దార్ల ఏడుకొండలు, న్యాయవాది అశోక్ కాంబ్లే, పురుషోత్తం , తుపిలి వినోద్ ,కాబాక కస్తూరయ్య, కోటపూరి ప్రసాద్, రంజిత్, శ్రీనాథ్, రాజశేఖర్ ,ఈదురు వినోద్, అఖిల్ ,రేవంత్ ,సుజిత్, వెంకటరమణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం భారత ప్రజల జీవనాడి





ప్రజాభూమి ప్రతినిధి – నగరి

భారత రాజ్యాంగం ప్రజల జీవనాడి అని ఆర్డీవో అనుపమ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ అధ్యక్షతన రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్–సంయుక్తంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవంలో ఆర్డీవో మాట్లాడుతూ ప్రజల హక్కులకు, ప్రభుత్వ అధికారానికి రాజ్యాంగవే ఆధారమన్నారు. సామాజిక, రాజకీయ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులకు రాజ్యాంగం నాంది పలికిందన్నారు. డీఎస్పీ సయ్యద్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ భారత దేశ విదేశాంగ విధానం అయినా, వ్యవసాయ విధానం అయినా రాజ్యాంగానికి లోబడి ఉంటుందన్నారు. అందరిచేత రాజ్యాంగ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. బస్టాండు ప్రాంగణంలోని బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి బహుజన నాయకులు పూలదండవేసి నివాళులర్పించారు. మున్సిపాలిటీ మాజీ వైస్ చెర్మన్ ఆర్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం వల్ల బహుజనులకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు వారి జీవితాలు అంధకారం నుంచి వెలుగులోకి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు పవర్ రామచంద్రన్, బిఎస్‌పి నాయకులు నాగూర్, అడ్వకేట్ బాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోను, ముడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఇది చూపరులను ఆకట్టుకుంది. విద్యార్థులు తయారుచేసిన రాజ్యాంగ సంబంధిన నమూనాలు ఆకర్షించాయి.

## భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టం నందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు తో నివాళు



లర్పించడం జరిగినది. వైఎస్ఆర్సిపి శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్టఎస్సీ సెల్ కార్యదర్శి చింతా.రాజేంద్ర ఆధ్వర్యంలో మరియు నియోజ కవర్గ అధ్యక్షులు కృష్ణయ్య ఈ కార్యక్రమం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అంజూరు.శ్రీనివాసులు పాల్గొని బిఆర్.అంబేడ్కర్ సేవలను స్మరించుకున్నారు. తొట్టంబేడు మండలం అధ్యక్షులు కోకిల సుబ్రహ్మణ్యం, రామచంద్రయ్య, కమలాకర్, పూడి.నాగరాజు, గిరి, డానిల్, గోవర్ధన్, ఆనంద్. ఊరందుర్ర.రంగయ్య. బాలకృష్ణయ్య, నాగరాజు ధర్మయ్య, బత్తయ్య, తదితరులు పాల్గొన్నారు...

## భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టం నందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలుతో నివాళు లర్పించడం జరిగినది. వైఎస్ఆర్సిపి శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్టఎస్సీ సెల్ కార్యదర్శి చింతా.రాజేంద్ర ఆధ్వర్యంలో మరియు నియోజకవర్గ అధ్యక్షులు కృష్ణయ్య ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అంజూరు.శ్రీనివాసులు పాల్గొని బిఆర్.అంబేడ్కర్ సేవలను స్మరించుకున్నారు. తొట్టంబేడు మండలం అధ్యక్షులు కోకిల సుబ్రహ్మణ్యం, రామచంద్రయ్య, కమలాకర్, పూడి.నాగరాజు, గిరి, డానిల్, గోవర్ధన్, ఆనంద్. ఊరందుర్ర.రంగయ్య. బాలకృష్ణయ్య, నాగరాజు ధర్మయ్య, బత్తయ్య, తదితరులు పాల్గొన్నారు...

## లేబర్ కోడ్లు వద్దే వద్దు




ప్రజభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ సిఐటియు నాయకులు బుధవారం పట్టణ నాలుగు మాడవీధుల్లో నిరసన తెలిపారు. అఖిల భారత సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు కార్మిక సంఘాలు నిరసన ఉల్లంఘనకు దిగాయి. కార్పొరేట్ల అండదండలతో జీవితకాలం అధికారంలో ఉండాలన్న కాంక్షతో మోడీ కార్మిక చట్టాలను సవరిస్తున్నాడని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి.పుల్లయ్య ఆరోపించారు. ఫలితంగా కార్మికులు తమ హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్లపై వెనక్కి తగ్గకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెనగడం గురవయ్య, గంధం.మణి, వెంకటేష్, వేణు, సంక్రాంతి వెంకటయ్య, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు...

## సీడీసీసీ బ్యాంక్‌లో కొత్త సహకార రిఫైనాన్స్ డిపాజిట్ -స్కీమ్ ఆర్.డీ ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి జిల్లా సహకార కేంద్రీయ బ్యాంక్, తిరుచానూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో వినియోగదారుల కోసం కొత్తగా సహకార రిఫైనాన్స్ డిపాజిట్ స్కీమ్‌ను ప్రారంభించారు. ఈ స్కీమ్ నవంబరు 14, 2025 నుండి అమల్లోకి వచ్చింది. ఈ డిపాజిట్ స్కీమ్ మార్చి 31, 2026 వరకు అందుబాటులో ఉంటుంది. బ్యాంకు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈ డిపాజిట్ పై వినియోగదారులకు 7.75% వడ్డీ అందించబడుతుంది. సీనియర్ సిటిజన్లకు మరింత ప్రోత్సాహకరంగా 8.25% వడ్డీ రేటును అందిస్తున్నారు. ఈ కాల వ్యవధి 24 నెలల నుంచి పది సంవత్సరాల వరకు నెలవారి కంతు ఎంతైనా కట్టుకోవచ్చు ఇదే వడ్డీరేటు వర్తించనున్నట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని మరింత మంది బ్యాంకు సేవలను పొందాలని సూచించారు...

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి




ప్రజాభూమి ప్రతినిధి – నగరి

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. కార్మికులు రాజ్యాంగ బద్ధంగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు అమలుకు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకు అవిశ్రాంత పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. లేబర్ కోడ్స్ రద్దును వ్యతిరేకిస్తూ పట్టణ పరిధిలో ఏఐటీయూసీ నేతలు, కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పోరాటాలను కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. నూతన లేబర్ కోడ్–2025 తో కార్మికులకు 8 గంటల పని పోయి 12 గంటల పని, కనీసవేతనాలు పొందే హక్కు, సమ్మె హక్కు, యూనియన్‌లు పెట్టుకునే హక్కు హరించుకుపోతుందన్నారు. సమ్మె చేస్తే క్రిమినల్ కేసులు పెట్టి అరెస్ట్ చేసి జైలులో పెడతారన్నారు. ఇవన్నీ కార్మిక సంక్షేమం కోసమేనని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్, ఏఐటియుసి నాయకులు భాషా, సతీష్, సుబ్రమణ్యం, నాగరాజు, సిరావుద్దీన్, నంద కుమార్, రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఆటల పోటీలు

- వికలాంగులలో అవగాహన, ప్రోత్సాహం, నైతిక మద్దతు కల్పించాలీ

### -జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి –తిరుపతి కలెక్టరేట్:

తిరుపతి జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం – 2025 ను పురస్కరించుకుని జిల్లా లోని వికలాంగులలో అవగాహన, ప్రోత్సాహం మరియు నైతిక మద్దతు కల్పించే ఉద్దేశ్యంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించానున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగుల దినోత్సవం –2025 ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నుండి అందిన సూచనలు మేరకు వికలాంగులలో అవగాహన, ప్రోత్సాహం మరియు నైతిక మద్దతు కల్పించే ఉద్దేశ్యంతో ఈ నెల నవంబర్ 28,29 మరియు డిసెంబర్ 6 వ తేదీలలో క్రింది కార్యక్రమాలు నిర్వహించ బడతాయని తెలిపారు. కార్యక్రమాల వివరాలు ఎస్.వి. ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్, తిరుపతి నందు నవంబర్ 28, 29 తేదిలలో ఉదయం 10:00 గంటలకు వికలాంగుల కోసం క్రీడా, ఆటల పోటీలు నిర్వహించబడును. తిరుపతి, చిత్తూరు జిల్లాల వికలాంగులు పాల్గొనగలరు. పీజీఆర్ఎస్ హాల్, కలెక్టరేట్, తిరుపతి నందు డిసెంబర్ వ తేదీన ఉదయం 10:00 గంటలకు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలలో జిల్లాలోని వికలాంగులు అందరు ఈ కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## భారత రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



ప్రజాభూమి ప్రతినిధి – నగరి

దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఆంధ్ర భవన్లో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. అంబేద్కర్ ఫాలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్స్టిట్యూషన్ డే ఉత్సవాలకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూనే, భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి పిలుపునిచ్చారు.

## భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన పవిత్ర గ్రంథం మన రాజ్యాంగం



ప్రజా భూమి ప్రతినిధి – ఏర్పేడు

భారత రాజ్యాంగం 76వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని రూపకర్తలను స్మరించుకుంటూ.. ఎపిపిటీడీ ఎస్సి మరియు ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గూబరాజు ఏకాంబరం అధ్యక్షతన తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పెన్నగడ్డం గ్రామంలో కొలువు ఉన్న ప్రపంచ మేధావి, భారత రత్న, రాజ్యంగ నిర్మాత డాక్టర్. బిఅర్. అంబేద్కర్‌కి ఘనంగానివాళ్ళుఆర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపి రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులరాజు, వీఆర్వో మురళి, వీఆర్వో హరి, పెన్నగడ్డం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ జి.నరేష్, ఏపీఎస్పీడీసీఎల్ బి.చంద్ర శేఖర్, దళిత నాయకుల పాల్గొనడం జరిగినది...

## బాలికల ఉన్నత పాఠశాలలో సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం



ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం

మండల కేంద్రమైన నారాయణవనంలోని జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో మూడులక్షల రూపాయలతో నూతనంగా సిసి రోడ్డుకు సత్తివేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడంతోపాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాళాలు వేసిన ఇళ్లనే టార్గెట్ చేస్తున్న దొంగలు

### 24 గ్రాముల బంగారు, 300 గ్రాముల వెండి అభరణాలు దొంగతనం



ప్రజాభూమి ప్రతినిధి – తిరపతి నెరవిభాగం

తిరుపతి రూరల్ మండలం, అరుణమ్మ కాలనీలోనీ ఇంట్లో ఎవరు లేనిది చూసి ఇంట్లో దొంగతనం చేసిన గుర్తు తెలియని దొంగలు. తిరుపతి రూరల్ ఎంఆర్ పల్లి సిఐటి చిన్న గోవింద్ తెలిపిన వివరాల మేరకు రేణిగుంట జిఎం స్ట్రీట్‌లో నివసించే బోనాల మురళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 23న తల్లిదండ్రులు చెన్నైలో ఉన్న తన తమ్ముడు వద్దకు వెళ్లేందుకు ఉదయం 9 గంటల సమయంలో ఇంటి బీరువా తాళాలు వేసి ప్రధాన ద్వారం మూసి గేటుకు తాళం వేసి ఇంటి కీస్‌ను చెల్లెలు సుజాత కుమారుడు హర్షవర్ధన్‌కు అప్పగించి చెన్నై కి వెళ్ళారు. తిరిగి 26వ తరికన ఉదయం 8:30 గంటలకు సుజాత మరియు ఆమె కుమారుడు హర్షవర్ధన్ ఇంటికి చేరుకోగా ఇంటి ఐరన్ గేట్‌కు ఉన్న తాళం కనిపించకుండా వాల్ పై పడివున్నట్లు గమనించారు. గేట్‌కు బట్ట కట్టినట్టు కనిపించింది. ఇంటి చెక్క మెయిన్ డోర్ కొద్దిగా డ్యామేజ్ అయి ఉండటంతో ఇంట్లోకి ప్రవేశించి పరిశీలించగా బీరువాలో ఉంచిన బంగారం మరియు వెండి ఆభరణాలు కనపడలేదు. విచారణలో భాగంగా పోలీస్ వారు దొంగలు రాడ్డు వంటి పరికరంతో గేటు తాళం పగలగొట్టి మెయిన్ డోర్‌ను డ్యామేజ్ చేసి, ఇంట్లో ప్రవేశించి బీరువా కీస్‌ను ఉపయోగించి బీరువాను తెరిచి చూడగా సుమారు 3 సవరాల బంగారం రెండు ఉంగరాలు, రెండు జతల కమ్మలు, చిన్న బంగారు కడియాలు, సుమారు 300 గ్రాముల వెండి ఆభరణాలు దొంగిలించి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన పై తిరుపతి రూరల్ పోలీసులు ఎస్సై షేక్షావలి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు...

# అన్నదాత సుఖీభవ

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం.నాయుడు సూచనల మేరకు తొట్టంబేడు మండలం పూడి గ్రామములో అన్నదాత సుఖీభవ కార్యక్రమములో స్థానిక శాసనసభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్లి అన్నదాత సుఖీభవ పథకము క్రింద రైతులందరికీ నగదు జమ అయినదా లేదా అని అడగడం జరిగింది. పశువుల దాణా 50 శాతానికి ఇవ్వడం జరిగింది. రైతులు దీని వలన కూటమి ప్రభుత్వం రైతులకు అందవలసిన ఫలాలు మాకు అందుతున్నాయి అని గ్రామములో రైతులు ఒక పండగ వాతావరణముగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు శ్రీ రావిళ్ళ మునిరాజా నాయుడు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటి చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు పాల్గొనడం జరిగింది. యూనిట్ ఇంచార్జులు లెక్కల మురళీ నాయుడు, ఎం.డి.ఒ అగ్రికల్చర్ ఎ.ఈ సురేంద్ర రెడ్డి మరియు వెటర్నరీ డాక్టర్ ఎ.డి. గోవింద భాస్కర్, మాజీ ఎం.పి.టీ.సి మునిరత్నం, బూత్ ఇంచార్జి ప్రభాకర్ మరియు గ్రామంలో రైతులు శేషం నాయుడు, వసంత్ నాయుడు, పురుషోత్తం నాయుడు గ్రామంలో రైతులు, పార్టీ నాయకులు జి.శంకర్ నాయుడు, సి.శంకర్ నాయుడు, సీనియర్ నాయకులు కాసరం భాస్కర్ నాయుడు, రామచంద్రా నాయుడు, జి.విజయ్ కుమార్ నాయుడు, చలపతి, చెంచయ్య, వాసు నాయుడు, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# లేబర్ కోడ్లు వద్దే వద్దు

ప్రజభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్




కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ సిఐటియు నాయకులు బుధవారం పట్టణ నాలుగు మాడవీధుల్లో నిరసన తెలిపారు. అఖిల భారత సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు కార్మిక సంఘాలు నిరసన ఉల్లంఘనకు దిగాయి. కార్పొరేట్ల అండదండలతో జీవితకాలం అధికారంలో ఉండాలన్న కాంక్షతో మోడీ కార్మిక చట్టాలను సవరిస్తున్నాడని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి.పుల్లయ్య ఆరోపించారు. ఫలితంగా కార్మికులు తమ హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్లపై వెనక్కి తగ్గకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెనగడం గురవయ్య, గంధం.మణి, వెంకటేష్, వేణు, సంక్రాంతి వెంకటయ్య, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు...

# మండలంలో విచ్చలవిడిగా దొంగతనాలు

## చోద్యం చూస్తున్న పోలీసులు

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



చిట్టమూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో గొర్రెలు,మేకలు,కోళ్లు, విచ్చలవిడిగా దొంగతనాలు జరుగుతున్న పోలీసులు పట్టించుకున్న దాఖలాలు లేవని నిన్న మొన్నటి రోజున జలపెద్ది పాలెంలే లో 50 వేలు విలువచేసే 6 కోడి పుంజులు,3 నెలల వ్యవధిలో మల్లం దళితవాడలో సుమారు లక్ష 60 వేలు విలువ చేసే 18 కోడి, పుంజులు,తాగేడు లో 80 వేలు విలువ చేసే 4 పోటెళ్ళు, మల్లం బజారు పక్క వీధిలో 60 వేలు విలువ చేసే 21 కోడిపుంజులు, ఒత్తురు లో లక్ష విలువ చేసే 8 పొటెళ్ళు దొంగతనం జరగగా ఇప్పటి వరకు దొంగలను పట్టుకోకపోవడంతో పోలీసులు పనితీరుపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక మండల పరిధిలోని మల్లం,ఎల్లూరు,జల పెద్దిపాలెం, తాగేడు,ఆరూరు,పేరంటాలమిట్ట పలు చోట్ల దొంగతనాలు జరగగా చిట్టమూరు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గత సంవత్సరం రోజులు నుండి మండలంలో దొంగతనాలు రోజు రోజుకు అధికమవుతున్న గ్రామాలలో పోలీసుల నిఘ కరువైందని అంతేకాక ఒకే రాత్రి 3 దేవాలయాల్లో హుండీలు కొల్లగొట్టిన సంఘటనలు ఉన్నప్పటికీ పోలీసుల పని తీరులో ఎలాంటి మార్పులు రాలేదని పోలీసులు ఇలాగే నిర్లక్ష్యం వ్యవహరిస్తే మండలంలో భారీ చోరీలు జరిగే అవకాశం ఉందని మండల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఎస్పీ చోరవతీసుకొని మండల పోలీస్ శాఖ అధికారులపై చర్యలు తీసుకొని ఈ చిల్లర దొంగతనాలను ఆదిలోనే అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# లేబర్ కోడ్‌లు, మూడు వ్యవసాయ నల్లచట్టాలు రద్దు చేయాలంటూ కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. లేబర్ కోడ్‌లు, మూడు వ్యవసాయ నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర, ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుడుం.విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. నాయకులు కందారపు మురళి, పి.మురళి, వెంకటరత్న తదితరులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం 2020లో ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తాయని 139 సంవత్సరాలుగా అమల్లో ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేయడం, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కును తగ్గించడం, కాంట్రాక్ట్ – ఔట్‌సోర్సింగ్ కార్మికుల హక్కులను బలహీనపరచడం తీవ్రమైన ద్రోహమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం మాట తప్పి, మూడు వ్యవసాయ నల్ల చట్టాలను దొంగదారిలో మళ్లీ అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా తప్పుపట్టారు. చంద్రబాబు ప్రభుత్వం అసెంబ్లీలో ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి పదిగంటల పని వ్యవస్థ తీసుకురావడం, మహిళలను రాత్రిపూట పనికి అనుమతించే తీర్మానం ఆమోదించడం కార్మిక వర్గానికి తీవ్రమైన ద్రోహం అన్నారు. కార్మిక వర్గం కనీస వేతనం 26,000, కాంట్రాక్ట్ – ఔట్‌సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. ధర్నాలో రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు అనేక మంది నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# మీసేవ సూర్యకు.... అంతర్జాతీయ గౌరవ డాక్టరేట్

- పేదల నేస్తానికి ప్రపంచ వేదిక నుండి అరుదైన గుర్తింపు
- 22 ఏళ్ల నిరంతర సేవకు ప్రతిఫలం సూర్యకు అంతర్జాతీయ సత్కారం
- మీసేవా సూర్య సేవలకు మన్నన ఐ హెచ్ ఆర్ పి సి అమెరికన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్
- శ్రీకాళహస్తి నుంచి ప్రపంచ వేదిక వరకు మీసేవా సూర్యకుమార్ అరుదైన గౌరవం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలో ప్రభుత్వ సేవలకు ప్రజలు చేరువయ్యేలా 22 ఏళ్లుగా అంకిత భావంతో కృషి చేస్తున్న మీసేవా సూర్యకు అరుదైన గౌరవం లభించింది. అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్ ఐ హెచ్ ఆర్ పి సి అమెరికన్ యూనివర్సిటీ సంయుక్తంగా అందించే గౌరవ డాక్టరేట్ మంగళవారం విశాఖపట్నంలోని ది పార్క్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అమెరికన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొతిమా మధుకృష్ణన్, డైరెక్టర్ జాకబ్, ఐ హెచ్ ఆర్ పిసి జాతీయ అధ్యక్షులు ముజీబ్, విశాఖపట్నం 3 టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఎస్ ఐ షరీఫ్ తదితరులు హాజరై సూర్య సేవలను అభినందించారు.





**సమాజ సేవే ధర్మం– అదే ఆయన బలమైన నిరంతర ప్రయాణం**

1979లో శ్రీకాళహస్తి పట్టణంలోని సాధారణ కుటుంబంలో జన్మించిన సూర్యకుమార్ చిన్నప్పటి నుంచే సేవ అన్న మాటతో పెరిగాడు. విద్య పూర్తి చేసిన తరువాత ఉద్యోగాలకు వెళ్ళే అవకాశాలు ఉన్నప్పటికీ, తన పట్టణం, తన ప్రజల కోసం ఏదో చేయాలని నిర్ణయించి, ఎంబీఏ–ఐటీ చేసిన తర్వాత ప్రజా సేవలో అడుగుపెట్టారు.

**శ్రీకాళహస్తిలో తొలి మీసేవా కేంద్రం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మీసేవా వ్యవస్థను శ్రీకాళహస్తిలో మొదటిసారిగా ప్రజలకు పరిచయం చేస్తూ ఆయన తెరిచిన కేంద్రం – అప్పటి నుంచి నేటి వరకు 22 ఏళ్ల నిరంతర ప్రజాసేవ. ప్రజలు ఆయన అసలు పేరును మరచిపోయేంతగా, మీసేవా సూర్య" అనే పేరు ఆయన వ్యక్తిత్వంగా మారిపోయింది.

**అవార్డులు – సేవలకు దేశవ్యాప్తంగా గుర్తింపు**

సి ఎస్ సి మీసేవా సేవల ద్వారా సి ప్రజలకు ప్రభుత్వం అంచెలంచెలుగా అందేలా చేసిన కృషిని గుర్తించిన స్కోచ్ గ్రూప్ 2017లో న్యూఢిల్లీలో భారతదేశ టాప్ 200 సేవా వ్యక్తులు జాబితాలో సూర్యను నిలిపింది.

**చిత్తూరు జిల్లా మీసేవా అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎనిమిదేళ్లు**

జిల్లాలో మీసేవా కేంద్రాలు ఎదుర్కొన్న సమస్యలను ప్రభుత్వానికి అద్దం పట్టి పరిష్కారాల దిశగా నడిపించిన నాయకత్వం సూర్యది. 12 ఏళ్లుగా పాత్రికేయుడిగా ప్రజల సమస్యల కోసం కలం ప్రెస్ రిపోర్టర్‌గా ఎన్నో సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రెస్ క్లబ్ ద్వారా పాత్రికేయ సంక్షేమంపై కృషి చేసి పత్రికారంగంలో కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందాడు.కోర్టులో పారాలీగల్ వాలంటీర్‌గా సేవలు ఆరు సంవత్సరాలు శ్రీకాళహస్తి కోర్టులో పారాలీగల్ వాలంటీర్‌గా పనిచేసి, న్యాయ సహాయం అవసరం ఉన్నవారికి వారధిగా నిలిచాడు. లీగల్ అవగాహన కార్యక్రమాలతో అనేక మందికి దారి చూపాడు.

**ప్రజలకు చవకధరలకు మందులు జనఔషధ్ కేంద్రం**

వ్యాపార దృష్టికన్నా సేవా దృక్పథంతో 6 సంవత్సరాలుగా జనఔషధ కేంద్రం నడిపిస్తూ, పేదలకు చవక ధరలకు నాణ్యమైన మందులు అందిస్తూ ఆదర్శమయ్యారు అనేక సేవల సమాహారమే అంతర్జాతీయ గుర్తింపుకు కారణం

**సేవలు సామాజిక బాధ్యత**

పాత్రికేయం న్యాయ సహాయం ప్రజా సమస్యల పరిష్కారంలో మధ్యవర్తిత్వం పేదలకు మందులు అందించడంలో పాదరక్షణ ఇలా ఒక్కరి వల్ల సమాజానికి లభిస్తున్న ప్రయోజనం ఎంత విశాలమో అర్థమై, ఆయనను గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేసినట్లు కమిషన్ తెలిపింది. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఒక సాధారణ వ్యక్తి అత్యంత నిశ్శబ్దంగా పని చేస్తూ ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకున్న వ్యక్తి నేటికి అంతర్జాతీయ వేదికపై సత్కరించబడటం శ్రీకాళహస్తి పట్టణానికే గర్వ కారణం.

# సోమని టైల్స్ ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్

- ప్రమాదవశాత్తు మరణించిన కార్మిక కుటుంబాలకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి – సిపిఐ
- ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల మరణించిన పోతురాజు పాండే కుటుంబాలకు అండగా నిలబడాలి – జనామాల గురవయ్య

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్





తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి మండలం వేలంపాడు సోమని టైల్స్ ఫ్యాక్టరీలో గ్యాస్ పేలుడు వల్ల ఇద్దరు కార్మికులు చీరాలకు చెందిన పోతురాజు ఒరిస్సాకు చెందిన పాండే ఇద్దరు కార్మికులు మరణించడం జరిగిందని ఆ కుటుంబాలకు ఫ్యాక్టరీ యాజమాన్యం ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండ్ చేశారు. టైల్స్ ఫ్యాక్టరీ నందు కార్మికులుకు ఫ్యాక్టరీ యాజమాన్యం సేఫ్టీ మెజర్మెంట్స్ వాడటం లేదని ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులకు రక్షణ సౌకర్యాలు కల్పించలేదని కార్మికులకు రక్షణ చర్యలలో భాగంగా బూట్లు హెల్మెట్ జాకెట్స్ సరఫరా చేయలేదని అలాగే గ్యాస్ లీకేజీ అయి ఒక్కసారిగా మంటలు రావడంతో చనిపోయిన కార్మిక కుటుంబాలు రోడ్లు పాలు అయ్యాయని మిగిలిన క్షతగాత్రులను వెంకటగిరి ఆసుపత్రిలో చేర్పించడం సరైన ది కాదని వారిని వెంటనే చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఫ్యాక్టరీ ముందు కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని ఇకపైనైనా ఫ్యాక్టరీ యాజమాన్యం సేఫ్టీ మెజర్మెంట్స్ వాడాలని కార్మికులకు రక్షణ కల్పించాలని కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు...

# ప్రజలకు అండగా నిలుస్తున్నాం -నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



ప్రజాభూమి ప్రతినిధి – నగరి

ప్రజలకు తాము అండగా నిలుస్తున్నామని పలు పథకాల ద్వారా వారిని ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అన్నారు. బుధవారం నగరి పట్టణంలో నిర్వహించిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన వారికి సిలిండర్లను, గ్యాస్ స్టౌవ్, రెగ్యులేటర్ వగైరాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ప్రభుత్వ పథకాన్ని మహిళలకోసం అమలుచేస్తున్నారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సదుపాయం కల్పించారన్నారు. డ్వాక్రా రుణాలు అందిస్తున్నారన్నారు. వారికి అండగా నిలుస్తున్నారన్నారు. కాగా నేడు ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం 700 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 229 మంది కేవైసీ చేసుకున్నారని వారిలో 136 మందికి సిలిండర్లు అందించడం జరిగిందని మిగిలిన వారికి త్వరలో అందిస్తామన్నారు.



అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్‌ల సహకారంతో అడిగిన ప్రతీ ఒక్కరికి కుళాయిలు, వీధి దీపాలు, రోడ్లు వేయిస్తున్నామని ఇప్పటి వరకే వందకోట్ల పనులు చేయించామన్నారు. ఇచ్చిన హామీ మేరకు అవ్వా, తాతలు, వికలాంగులు, వితంతువులు ప్రతీ నెల రూ.4 వేల చొప్పున పింఛన్ ఇస్తున్నామన్నారు. కోసలనగరం, మాంగాడు, వీకేఆర్‌పురం త్వరలో ఇండస్ట్రియల్ హబ్ అవుతుందని ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనుపమ, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో వాణి, డీఎస్‌వో శంకరన్, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఎంఈవో శ్రీదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ హరిప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షులు బాలాజి, పట్టణ అధ్యక్షులు గుణశేఖర్, నగరి రూరల్ మండలం మార్కెట్ కమిటీ డెరెక్టర్ గాలి లక్ష్మి. రూరల్ వైస్ ప్రెసిడెంట్ సెల్వమణి. అధ్యక్షులు జోహార్ రెడ్డి.,బిజెపి నగరి మండలం జనరల్ సెక్రెటరీ సౌందర్ పాండి.బిజెపి ఎక్స్ మండల ప్రెసిడెంట్ పొన్నప్పన్.బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ రామ్మూర్తి. కన్వీనర్ మునికృష్ణ నాయుడు టిడిపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి.నారాయణస్వామి.ఉమాపతి రాజ్.కన్నయ్య. శ్రీనివాసులు. సలీం. రాజా.ఆకుల అశోక్. హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ రాజా కేశవరెడ్డి. అధికారులు. టిడిపి నాయకులు .కార్యకర్తలు. మహిళలు .పాల్గొన్నారు

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి



నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్ లో నవంబరు 26వతేది పురస్కరించుకుని రాజ్యాంగ దినోత్సవ వేడుకలు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ రాజ్యాంగాలలోనే భారత రాజ్యాంగం విశిష్టతను సంతరించుకున్నదని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కస్తూరయ్య వివరించారు. రాజ్యాంగం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి భారతీయ పౌరుడికి ఉందని మండల విద్యాశాఖ అధికారి బాబయ్య అన్నారు. ఈ సందర్భంగా జరిగిన మాక్ అసెంబ్లీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఘనంగా 77వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ





తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా భారత రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూజ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు రాజ్యాంగ ప్రాముఖ్యత లిక హక్కుల్నులు పై ప్రసంగాలు చేశారు రాజ్యాంగ ప్రారంభ పఠనం ను, ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు ఏకకంఠంతో చదివి దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సంకల్పం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాలలో ఒకటి ప్రతి విద్యార్థి రాజ్యాంగ విలువలను తెలుసుకొని అమలుచేయాలి అని అన్నారు. కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, క్విజ్ పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు...

# డాక్టర్ అంబేద్కర్ కి ఘన నివాళులు - జనసేన నాయకులు, పేట బ్రదర్స్ నివాళులర్పణ

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ జనసేన నాయకులు, పేట బ్రదర్స్ మిత్ర బృందం ఘనంగా నివాళులర్పించారు. 1946 నుండి 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజుల పాటు నిరవధికంగా శ్రమించి, 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ దేశ ప్రజలకు అందించిన సేవలు అపారమని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. భారత పౌరుడికి హక్కులు, స్వేచ్ఛ, చట్ట పరిరక్షణ, అధికారాల పరిమితి వంటి అంశాలు రాజ్యాంగం ద్వారా స్థిరపడ్డాయని, అందుకే ప్రతి భారత వాసి ధైర్యంగా, సమానత్వంతో జీవిస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గం వల్లే దేశం సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, ఆయన ఆశయాలను ప్రజల్లో నిలబెట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని నేతలు అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ సిద్ధాంతాలు, విలువల ఆధారంగా జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పార్టీ ముందుకు సాగుతోందని వారు తెలిపారు. అంబేద్కర్ చూపిన దారిలోనే పార్టీ కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సచ్చిదానంద సిన్హా, ఎన్. గోపాలస్వామి, బిఎల్ మిట్టర్, ఎన్. మాధవరావు, సరోజినీ నాయుడు, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ తదితర నాయకులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను, తేజ, మనీ, ప్రదీప్ కుమార్, డాక్టర్ నక్క ప్రసాద్, ఆరిఫ్, మహేష్, లక్ష్మణ్, దినేష్, భాను ప్రకాష్, కల్లిపూడి వెంకటేష్, మహర్షి, రాజా, యాసిన్ భాష, ముని చంద్ర, వెంకటేష్, పసల ఎలిషా, గోపి, కల్లిపూడి రమణ, సాయి ,వీర మహిళలలో పేట శారద, నారాయణ గాయత్రి, పవిత్ర, బత్తెమ్మ, పద్మ, దుర్గాదేవి, కన్నెమ్మ తదితరులు పాల్గొనారు...

# రాజులకండ్రిగ ఆదర్శ పాఠశాల నందు 76వ భారత రాజ్యాంగం దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మడిబాక గ్రామ పంచాయతీ రాజులకండ్రిగ ఆదర్శ పాఠశాల నందు 76వ భారత రాజ్యాంగం దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హెడ్ మాస్టర్ బాల సరస్వతి, రాజులకండ్రిగ నందు బుధవారం 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజులకండ్రిగ పాఠశాల నందు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రత్నకుమార్ ప్రసంగిస్తూ భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను విశిష్టతను తెలియజేస్తూ భారత రాజ్యాంగం దేశ పౌరులకు కల్పిస్తున్న స్వేచ్ఛ సమానత్వ హక్కులను గురించి వివరించారు. నవంబర్ 26ను భారత రాజ్యాంగ దినమే కాకుండా నేషనల్ లా.డే గా కూడా జరుపుకుంటారని తెలియజేశారు. పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు భారత రాజ్యాంగంలోని స్వేచ్ఛ సమానత్వ హక్కులను గురించి వ్యాసరచన పోటీలు, క్విజ్ లు, వక్తృతం పోటీలను నిర్వహించారు. తదుపరి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అరుణ్, సుభాషిణి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు...

# రాజ్యాంగ దినోత్సవానికి ముందే రాజ్యాంగానికి తూట్లు

- నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదం దారుణం
- లేబర్ కోడ్స్ రద్దు చేసేంత వరకూ పోరాటం ఆగదు
- రాష్ట్ర ప్రభుత్వం కేరళ తరహాలో లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకించాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ట్రేడ్ యూనియన్లు, వామపక్ష నేతల హెచ్చరిక - టవర్ క్లాక్ సెంటర్లో ధర్నా

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



రాజ్యాంగ దినోత్సవానికి ముందే రాజ్యాంగానికి తూట్లు పొడిచిన ఘనమైన చరిత్ర కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దాని మిత్రపక్షాలకే దక్కిందని వామపక్ష, ట్రేడ్ యూనియన్ నాయకులు ధ్వజమెత్తారు. బుధవారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్లో రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్.ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ.శశి కుమార్ మాట్లాడుతూ..ఎన్నో ప్రాణ త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ చేసి కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసిందన్నారు. పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచడం లేదన్నారు. కేవలం కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా చట్టాలు చేసి వాటిని ఈ నెల 20వ తేదీన ఆమోదించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ దినోత్సవానికి ముందే భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ ను బేషరతుగా రద్దు చేయాలన్నారు. ఈ నల్ల చట్టాన్ని కేరళ ప్రభుత్వం అమలు చేయమని ప్రకటించిందన్నారు. ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం కూడా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశ వ్యాప్తంగా అన్ని వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి, పట్టణ కార్యదర్శి బీవీ.రమణయ్య, పామంజి మణి మాట్లాడుతూ..దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఎన్నికలు ఉన్నందున లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం వాయిదా వేసిందన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత పార్లమెంటులో లేబర్ కోడ్లను ఆమోదించుకుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులను నట్టేట ముంచిందన్నారు. దేశావ్యాప్తంగా 11 కార్మిక సంఘాలు ఏకమై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జోగి శివ కుమార్, ఎంబేటీచంద్రయ్య, ఆడపాల ప్రసాద్, బుడతాటి చంద్రయ్య, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కే.నారాయణ, ఏఐవైఎఫ్ నాయకులు వై.సునీల్, చల్లా వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు...

# మైనార్టీ సోదరులు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ షఫీకు ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పి.ఆర్ గెస్ట్ హౌస్ నందు శ్రీకాళహస్తి ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నూతన వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్గా మహమ్మద్ షఫీ కి ఇచ్చినందుకు ఘనంగా శాలువాతో సన్మానించి స్వీటు తినిపిం చడమైనది. మైనారిటీ సోదరులు మాట్లాడు తూ.. ముస్లిం లకు బొజ్జల కుటుంబం ఎపుడు అండగ ఉంటుంది అని శ్రీ కాళహస్తి లో ఎన్నడూ లేని విధంగా ముస్లింలకు ప్రత్యేక స్థానం కల్పించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని మైనారిటీలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, టౌన్ బ్యాంక్ చైర్మన్, ఖాదర్ భాష, ఖలీల్ భాషా, జహీర్ అహ్మద్, మీర్జా, సి.ఎస్.మస్తాన్, ఐటీడీపి ఖాదర్, షఫీ, మహమ్మద్ రఫీ, అల్లబక్షు, సాజిద్, ఫుజైల్, సోహైల్, అఫ్రిది, ఫకృద్దీన్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ దొరబాబు తదితర నాయకులు పాల్గొన్నారు...

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం ఫలాలు దళిత గిరిజనులకు అందించాలని నిరసన

ప్రజాభూమి ప్రతినిధి – పుత్తూరు



తిరుపతి జిల్లా పుత్తూరు మండలం తడుకు పంచాయతీలోని ఎగువగుళూరు దళిత వాడలో 76వ రాజ్యాంగం ఆవిర్భావం గురించి నిరసన తెలియజేయడమైనది. ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, మానవత వాది, ప్రపంచ మేధావి, దేశములో ప్రథమ న్యాయ శాఖ మంత్రి, భారత రత్నం డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగని రచించి 76 సంవత్సరాలు అవుతున్నది. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం మనది. ప్రభుత్వాలు మారిన పాలకలు మారిన దళిత గిరిజన బ్రతుకులు, పాలక వర్గాలు మారిన పట్టించుకోవడం లేదు. స్వేచ్ఛగా జీవించాలని సమానత్వం కలిగి ఉండాలని ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందిపరిచారు. కానీ ప్రభుత్వాలు,పాలకులు మారిన పట్టించుకోవడం లేదు. అతి పెద్ద దార్మిక సంస్థ అయిన తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇంత వరకు టి.టి.డి.చైర్మన్ గాని, ఈ.ఓ.గాని, జె.ఇ.ఓ లు గాని పాలకులు నియమించలేదు. దేవాలయం గుడిలో కూడా అర్చకులను కూడా నియమించలేదు. దళితలను వివక్షత చూపుతున్నారు. భారత దేశానికి మార్గ దర్శకులు అయిన డా.బి.ఆర్.అంబేద్కర్ ఫోటోను కరెన్సీలో ముద్రించలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులు పట్ల వివక్షత చూపిస్తున్నారని, రాజ్యంగానీ, మారుస్తామని, మనువాదాన్నీ అమలు చేస్తామని, అట్రాసిటీ చట్టాన్ని తూట్లు పొడుస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఎస్.సీ.ఎస్.టీ.సబ్ ప్లాన్ నిధులుఅందక అభివృధి సంక్షేమం పథకాలు అందడంలేదు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యంగా ఫలాలు దళిత గిరిజనలకు అందించాలని, లేని పక్షంలో దళిత గిరిజన సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాలు, మహిళ విద్యార్థి సంఘాలు, పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు ఉద్యమం చేసి భారత రాజ్యాంగానీ కాపాడుకుంటాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళితులు వి.సుధాకర్, ఎ.రామయ్య, కె.చెంగళరాయులు, ఎ.లక్ష్మయ్య,టి.మునివేలు, వై.రామరాజు టి.నిత్యానందం తదితరులు పాల్గొన్నారు...

# చంద్రగిరి బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా75వ రాజ్యాంగ దినోత్సవం..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:




చంద్రగిరి లో శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు ఎస్. లలిత కుమారి, కె.భాస్కర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 వ రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు బుధవారం చంద్రగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో "రాజ్యాంగ దినోత్సవం"ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 : 30 నిమిషాల వరకు రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల చేత నిర్వహించినటువంటి మాక్ అసెంబ్లీ ని వీక్షింప చేయడం జరిగినది. ఈ సందర్భంగా చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు ఎస్ .లలిత కుమారి, మరియు కే.భాస్కర్ బాబు స్థానిక శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మొదటగా విద్యార్థులచే "రాజ్యాంగ ప్రవేశిక" ను ప్రతిజ్ఞ రూపం లో చేయించారు.విద్యార్థులకు రాజకీయాల పట్ల విద్యార్థి దశ నుంచే ఆసక్తిని పెంపొందించాలని అదేవిధంగా దేశం గర్వించదగ్గ ఉత్తమ పౌరులుగా ఎదగలిగే స్వేచ్ఛ ,సమానత్వం సౌభ్రతత్వం,హక్కు మనకు రాజ్యాంగం కల్పించిందని, అటువంటి మహోన్నత ఘనత కలిగిన అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం ప్రపంచంలోనే మన భారతదేశం సొంతమైందని, దానికి ప్రతి భారతీయుడు గొప్పగా గర్వపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# మామిడి తోటలో వేసిన నవ ధాన్యాల పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలన ఉద్యాన శాఖ..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండల పరిధిలోని చిన్న రామాపురం గ్రామంలో బుధవారం తిరుపతి జిల్లా ఉద్యాన అధికారి బి. దశదరామిరెడ్డి రైతన్న మీకోసం జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి,ఉద్యాన శాఖలో అమలవుతున్న వివిధ పథకాల గురించి రైతులకు తెలియ చేశారు. ఇందులో భాగంగావెంకటపతి నాయుడు మామిడి తోటలో వేసిన నవ ధాన్యాల పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందని,రైతులు మామిడి తోటలలో మరియు వ్యవసాయ భూములలో జనుము,జీలుగకు బదులుగా పి.యం.డి.యస్ నవధాన్యాల కిట్స్ వేసుకోవడం వలన కలుపు సమస్యను తగ్గించడమే కాకుండా భూమిలో పలు రకాల సూక్ష్మ జీవులు అభివృద్ధి చెంది భూమి గుళ్ళ బారడం,సేంద్రీయ కర్బన శాతం పెరగడం,చీడ పీడల సమస్య తగ్గడం మరియు కలుపు సమస్య తగ్గడం ఇలా చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు.రైతులు నవధాన్యాలు చల్లిన తరువాత 50 రోజుల్లోపు అనగా పూత రాక ముందే భూమిలో కలియ దున్నాలని సూచనలు ఇచ్చారు.రైతులు ఈ నవధాన్యాల కిట్స్ ను ప్రతి సంవత్సరం పొలంలో చల్లుకుని ఈ విధానాన్ని ఒక సాంప్రదాయ పద్ధతిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ చిన్న రామాపురం గ్రామ ఉద్యాన సహాయకురాలు రాణి,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# కబ్జాదారుల నుండి చెరువులను కాపాడండి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి రూరల్ మండలంలోని చెరువులు కబ్జాదారుల నుంచి రక్షణ పొందాలని కోరుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు తిరుపతి రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతిపత్రం సమర్పించారు. వేదాంతపురం లోని రజకుల దోబీ ఘాటుకు, యోగి మల్లవరం ఎగువ మల్లమ గుంట చెరువుకు జరుగుతున్న అక్రమ ఆక్రమ ణలను అడ్డుకోవాలని ఇప్పటికే అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో పార్టీ నాయకులు ఎస్.జయచంద్ర, కే.సుమన్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన కొంత మంది వ్యక్తులు చెరువు భూభాగాల పై ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపిస్తూ..వారి పై వెంటనే చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు సిపిఎం హెచ్చరించింది...

# సీఐని స్వాగతించిన కాపునేతలు

ప్రజాభూమి ప్రతినిధి – నగరి



నగరి పట్టణానికి నూతన సీఐగా విచ్చేసిన మల్లికార్జున రావును కాపుసంఘం నేతలు బుధవారం స్వాగతించారు. మర్యాదపూర్వంగా సీఐని కలిసిన వారు దుస్సాలువలతో సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాపుసంఘ అధ్యక్షులు ఎంవి. బాబు, సభ్యులు శేఖర్, అయ్యప్ప, కదిరివేలు తదితరులు పాల్గొన్నారు.

# లక్కమినేని మధుబాబు తల్లిగారైన సావిత్రమ్మ పార్థవదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే దంపతులు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్





తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ టిడిపి సీనియర్ నేత లక్కమనేని మధు బాబు, తల్లి సావిత్రమ్మ స్వర్గ స్తులయ్యారు వీరి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల.సుధీర్ రెడ్డి దంపతులు, పట్టణ అధ్యక్షులు విజయకుమార్, కన్నాలి ప్రతాపరెడ్డి, ఖాదర్ బాషా నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# షణ్ముఖ సుబ్రహ్మణ్యం స్వామి సుబ్రహ్మణ్యేశ్వర షష్టి విశేష పూజ



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి తేరి వీధిలో వెలిసినటువంటి షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఈనాడు సుబ్రహ్మణ్యేశ్వర షష్టి విశేషమైన రోజుగా భావించి ప్రత్యేక పూజలు అభిషేకాలు అన్నదానాలు హారతులు నిర్వహించారు. ఆలయ వేద అర్చకులు ప్రసాద్ స్వామి మాట్లాడుతూ..సుబ్రహ్మణ్యేశ్వర సష్టి అనేది స్వామివారికి ఎంతో విశేషమైన రోజుగా భావిస్తూ నెలవారి కీర్తిక కన్నా ఎంతో విశేషమైన రోజు అని ఈరోజు స్వామివారిని వెండి కవచంతో అలంకరించి పుష్పాలంకారం అలంకరించి భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేసి భక్తులు తెచ్చినటువంటి తీర్థ ప్రసాదాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి, సాయంత్రం దీపారాధన కార్యక్రమం కూడా నిర్వహించి ఈ యొక్క సుబ్రహ్మణ్యేశ్వర షష్టి పూజలను విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ప్రియాంక, యామిని, భవ్య, పాల్గొన్నారు. ఆలయ ఉభయదారులు ఆలయ కమిటీ మెంబర్లు తేరి వీధి భక్తులు తదితరులు పాల్గొన్నారు...

# ఎఫ్ఎల్ఎన్ ప్రాథమిక పరీక్ష పర్యవేక్షణ

## ఎంఈఓ -1 రవీంద్రనాథ్- డైయెట్ లెక్చరర్ చంద్రకళ

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో స్థాపక అక్షరాస్యత – సంఖ్యాజ్ఞానం ఎఫ్.ఎల్.ఎన్ ప్రాథమిక పరీక్షను ఎంఈఓ –1 రవీంద్రనాథ్ మరియు డైయెట్ కళాశాల ఉపన్యాసకురాలు చంద్రకళ పర్యవేక్షించారు. విద్యార్థుల ప్రాథమిక అక్షర సంఖ్యాజ్ఞానం స్థాయిని అంచనా వేయడం లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షను పాఠశాలలో ఎలా అమలు చేస్తున్నారో అధికారులు సమగ్రంగా పరిశీలించారు. పరీక్షా విధానాన్ని పరిశీలించిన వారు ప్రశ్నాపత్రాల పంపిణీ, విద్యార్థుల సమాధానాల రచన, ఉపాధ్యాయుల పర్యవేక్షణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంఈఓ – 1 రవీంద్రనాథ్ మాట్లాడుతూ..ప్రాథమిక విద్యలో అక్షరాస్యత – సంఖ్యాజ్ఞానం అత్యంత కీలకం. ప్రతి విద్యార్థి మూల భాషా, గణిత నైపుణ్యాలను బలపరచడం గురువుల ముఖ్య బాధ్యత' అని చెప్పారు. డైయెట్ లెక్చరర్ చంద్రకళ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు...

# వరదయ్యపాలెం మండల రహదారులు మహర్దశ

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



చిన్నపాండూరు నుండి వరదయ్యపాలెం రోడ్డు పాండూరు మీదుగా అత్యంత ముఖ్యమైన రోడ్డు పునర్నిర్మాణం పనులకు ప్రభుత్వం రూ.300 లక్షలు రూ. 3 కోట్లు మంజూరు చేసింది. ఈ రోడ్డు పనుల కోసం టెండర్ ప్రక్రియ రాబోయే 30 రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా కింది ప్రాంతాలలో సిమెంట్ కాంక్రీట్ సీసీ రోడ్డు పాండూరు గ్రామంలో 400 మీటర్ల, చెన్నవారిపాళెం గ్రామంలో 100 మీటర్ల, శివాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు 800 మీటర్ల పొడవు. గోవర్ధనపురం కాజ్‌వే మరమ్మత్తులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది, కాంక్రీట్ తో పటిష్టంగా మరమ్మత్తు ప్రస్తుత ప్రభుత్వ ఆర్థిక పరిమితుల కారణంగా..ఈ ప్రాంతంలో ప్రతిపాదించిన ఎత్తు పెంచే వంతెన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన నిధులు వచ్చే ఆర్థిక సంవత్సరంలో మాత్రమే మంజూరయ్యే అవకాశం ఉంది. ఈ ముఖ్యమైన రోడ్డు పనులు మరియు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయడంలో కృషి చేసిన శంకర్ రెడ్డికి వరదయ్యపాలెం మండల ప్రజల తరపున మేము ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

# రైతన్నా.. మీ కోసం స్ఫూర్తితో అడుగులేయండి



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ ప్రవేశపెట్టిన రైతన్నా.. మీ కోసం! కార్యక్రమం స్ఫూర్తితో అడుగులేస్తూ ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టిపెట్టి రైతులకు ఎక్కడా ఇబ్బంది అనే మాట రాకుండా చూడాలని, సమష్టి కృషితో ముందుకెళ్లాలని జిల్లా డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఖరీఫ్ (2025-26) ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గోనె సంచులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని, వాట్సాప్ (7337359375) షెడ్యూలింగ్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. బహుళ ప్రయోజనాలున్న ఏపీ ఏఐఎంఎస్ యాప్‌పైనా అవగాహన పెంపొందించి.. డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించేలా అవగాహన కల్పించాలన్నారు. రైతులతో గౌరవంగా మెలుగుతూ అవసరమైన సేవలు అందించాలని.. విస్తృత ప్రజాప్రయోజన కార్యక్రమాలకు సంబంధించి విధుల్లో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) ద్వారా ఈ ఏడాది అక్టోబర్ 17న ప్రారంభమైన కొనుగోళ్ల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ముందుకెళ్లేలా చూడాలన్నారు. ఇప్పటికే రూ. 49.70 కోట్ల విలువైన 20,818 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని.. ఇందులో మరింత వేగం పెంచి, లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేయాలన్నారు. 12-24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్ము ఖాతాల్లో జమవుతోందని.. కొన్ని సందర్భాల్లో ఆరు గంటల్లోనే ధాన్యం సొమ్ము జమవుతున్న సంఘటనలు కూడా ఉన్నాయన్నారు.అందుబాటులో సహాయ కేంద్రం:ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి 7702003571 నంబరుతో సహాయ కేంద్రం అందుబాటులో ఉందని.. ధాన్యం సేకరణ విషయంలో ఏ సమస్య ఉన్నా రైతులు ఈ నంబరుకు కాల్ చేయవచ్చన్నారు. రబీ యూరియా అంచనాలను కూడా ఇప్పటినుంచే పకడ్బందీగా రూపొందించాలని.. గత సీజన్ వినియోగాన్ని, పెరిగిన పంటల విస్తీర్ణతను దృష్టిలో ఉంచుకొని గ్రామం, మండలం వారిగా యూరియా ఎంత అవసరమో అంచనాలు రూపొందించాలన్నారు. రైతులకు అధిక ఆదాయాలు లభించేలా పంటల వైవిధ్యతను ప్రోత్సహించాలని.. వరి ఒక్కటే కాక పప్పు ధాన్యాలు ఇతర పంటలు వేసుకునేలా చేయిపట్టి నడిపించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో పౌర సరఫరాల డీఎం టి.వి.సతీష్ కుమార్, పౌర సరఫరాల జిల్లా అధికారి ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయ కుమారి, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**- ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టిపెట్టండి**
**- వాట్సాప్ షెడ్యూలింగ్ సేవలను వినియోగించేలా ప్రోత్సహించండి**
**- గోనె సంచులకు ఎక్కడా కొరత రాకూడదు**
**- బహుళ ప్రయోజనాల ఏపీ ఏఐఎంఎస్ యాప్‌పై అవగాహన పెంచండి**
**- విస్తృత ప్రజాప్రయోజన కార్యక్రమాల్లో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవు**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

## మంత్రిగారూ.. గోరంట్ల ఎస్టీ వసతి గృహ సమస్యలు తీర్చరూ..

-అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలి

-ఎరుకుల సంఘం నేతల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల ఎస్టీ వసతి గృహంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రి సవితమ్మ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కేబీ శంకరయ్య కోరారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోరంట్ల ఎస్టీ వసతి గృహంలో అనేక అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేద గిరిజన బాలికలు వసతి గృహంలో అనారోగ్య పాలవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థినిలు కాంట్రాక్టర్ అందిస్తున్న చెడిపోయిన కోడిగుడ్లు, కుళ్ళిపోయిన, బూజు పట్టిన కూరగాయలు, పాచిపోయిన ఆకుకూరాలనే వండి వడ్డిస్తున్నారని తెలిపారు. ఆయా ఆహార పదార్థాలను తిన్న విద్యార్థినిలు అనారోగ్య పాలవుతూ ఎదుగుదల లేకుండా రక్తహీనత, ఎముకల బలహీనతతో బలహీనం అవుతున్నారని పేర్కొన్నారు. గిరిజన బాలికలు అనేక ఇబ్బందులు పడుతున్నా అటు వసతి గృహ వార్డెన్ జిల్లా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అక్కడ వాచ్ మెన్ తో వంటలు వండిస్తున్న గిరిజన శాఖ అధికారులు అరకొర సిబ్బందితో కాలయాపన చేస్తున్నారని వాపోయారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు వీటిపై తక్షణమే కఠినచర్యలు తీసుకోవాలన్నారు. సత్యసాయి జిల్లా కలెక్టర్ వసతి గృహాన్ని సందర్శించి ఒక రాత్రి వసతి గృహంలోనే బస చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి తోడు శ్రీసత్యసాయి జిల్లా మంత్రివర్యులు సవితమ్మ కూడా వీటి పైన వెంటనే విచారణ చేయించి అక్కడ తగిన సిబ్బందిని నియమించి రెగ్యులర్ వార్డెన్ ను నియమించాలన్నారు. నాసిరకం కోడిగుడ్లు, కాయగూరలు, నిత్యవసరాలు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలని శంకరయ్య కోరారు. లేనిపక్షంలో గిరిజన పిల్లల భవిష్యత్తు కోసం ఎంతటి పోరాటాలకైనా సంసిద్ధమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజినేయులు, పార్లమెంట్ అధ్యక్షులు వెంకటేష్, 20 వార్డ్ ఇంచార్జ్ అంజినేయులు, మొలోజ్ శ్రీనివాసులు, మంజునాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య స్వచ్ఛంద సంస్థపై ప్రజాసంఘాల ఫిర్యాదు



ప్రజాభూమి, హిందూపురం టౌన్ పట్టణంలోని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తున్న చైతన్య స్వచ్ఛంద సంస్థపై పలు ప్రజా సంఘాల నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో ఉన్న ఎయిడ్స్ విభాగాన్ని అదనపు జిల్లా వైద్యాధికారిణి అనుపమ జేమ్స్, జిల్లా మేనేజర్ వెంకటరత్నంలు పరిశీలన చేశారు. ఈ విషయం తెలుసుకున్న ప్రజా సంఘాల నాయకులు అక్కడికి వెళ్లి చైతన్య స్వచ్ఛంద సంస్థపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, హిందూపురం ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా చైతన్య స్వచ్ఛంద సంస్థ పేరుతో నిర్వాహకులు గంగిరెడ్డి సేవలు చేస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారని, దీని కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వస్తున్న నిధులతో పాటు ఇతర దేశాల నుంచి వస్తున్న నిధులను అడ్డంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. నిజమైన వ్యాధి గ్రస్తులకు స్వచ్ఛంద సంస్థ కనీస సేవలు సైతం చేయడం లేదన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి, సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరారు. అక్కడే ఉన్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గంగిరెడ్డి తమపైనే ఫిర్యాదు చేస్తారా అంటు ప్రజా సంఘాల నాయకులపై తీవ్రంగా మండిపడ్డారు. దీంతో కొంతసేపు వారి మధ్య తీవ్ర వాదోప వాదాలు జరిగాయి. చివరకు ఉమర్ ఫారూక్ ఖాన్ గత కొన్ని సంవత్సరాలు నుండి వచ్చిన నిధులతో పాటు చేస్తున్న సేవల గురించి సమాచార హక్కు చట్టం మేరకు తీసుకొని, అవినీతిని బయట పెడుతామని చెప్పడంతో సంస్థ నిర్వాహకులు శాంతిచారు. చివరకు అధికారులకు చైతన్య స్వచ్ఛంద సంస్థపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఉమర్ ఫరూక్, ఉదయ్ కుమార్, బిఎస్పీ శ్రీరాములు, కొల్లకుంట నాగరాజు, ఊటుకూరు నాగరాజ్, గిరిజన సేవా సమితి సభ్యులు ఎరుకల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని పలు విద్యా సంస్థల్లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధ వారం ఘనంగా నిర్వహించి, రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. సప్తగిరి పిజి, డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు శ్రీనాథ్ రెడ్డి, మంజునాథ్, పరిపాలన అధికారి గంగిరెడ్డి అధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. అలాగే బాలయేసు కళాశాలలో ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జియావుల్లా ఖాన్, సీనియర్ అధ్యాపకులు సుందరేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అశ్వర్థనారాయణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో అంబేద్కర్ చిత్ర పటంతో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సర్కిల్ లో రాజ్యాంగ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వినోద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, సిపిఐ సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, సీనియర్ నాయకులు డి.బాబు, కార్యవర్గ సభ్యులు చాంద్ బాషా, నౌషాద్, శివ, లింగప్ప, అన్సార్, ముంతాజ్, మాబుజాన్ తదితరులు పాల్గొన్నారు. మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, అధ్యాపకులు రవికుమార్, శ్రీలక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ పి ఓ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.వైసిపి కార్యలయంలో..పట్టణంలోని వైసిపి కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



## ధర్మవరంలో జాబ్ మేళా 81 మంది యువతకు ఉద్యోగాలు ఎంపిక



ప్రజాభూమి, ధర్మవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాబ్ మేళాలో 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొనగా మొత్తం 193 మంది యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వారిలో 81 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలతో పాటు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రశంసా పత్రాలు అందజేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తెచ్చింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల్లో ధర్మవరం నియోజకవర్గంలోనే కాదు, రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇలాంటి జాబ్ మేళాలు జరిగిందని చెప్పే దాఖలాలు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో యువతకు భవిష్యత్ దిశ దొరుకునే అవకాశాలు లేకపోవడంతో అనేక మంది యువకులు గంజాయి, డ్రగ్స్ వంటి అనారోగ్యకర అలవాట్లకు గురై సమాజానికి దూరమవుతున్న పరిస్థితి నెలకొంది. యువతను సరైన దారిలో నడిపి, వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, ఉపాధి అవకాశాలతో వారి జీవితాలను సక్రమ దిశలో నడిపించాలనే ఉద్దేశంతోనే ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జాబ్ మేళాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్ర దేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో 2024–2025 సంవత్సరాలలో ఇప్పటికే ఏడుసార్లు జాబ్ మేళాలు నిర్వహించి దాదాపు 1700 మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడినట్టు వివరించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆరోగ్యం–వైద్యం రంగంలోనే కాకుండా, నియోజకవర్గ యువత ఉపాధి అవకాశాల పెంపుపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ప్రతి యువకుడు తన కాళ్లపై నిలబడి కుటుంబానికి బలం కావాలన్నదే ఆయన సంకల్పమని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ సంకల్పానికి అనుగుణంగా మంత్రి వారి సుపత్రిక పేరుమీద నడుస్తున్న సంస్కృతి సేవా సమితి ద్వారా 2025లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 100కు పైగా కంపెనీలు హాజరై, 3 వేలకు పైగా యువత పాల్గొనగా వారిలో 2000 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించబడినట్టు తెలిపారు. అలాగే ఇటీవల సెప్టెంబర్ 16వ తేదీన సంస్కృతి సేవా సమితి ఆధ్వ ర్యంలో, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ సహకారంతో ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళా శా లలో శిక్షణ అర్హత పరీక్ష నిర్వహించబడిందని, ఈ పరీక్షకు హాజరైన 120 మంది విద్యార్థుల్లో ప్రతి భ ఆధారంగా ఎంపికైన 12 మందికి ఉచితంగా బ్యాంకింగ్ శిక్షణ పొందే అవకాశం కల్పించబడిందని పేర్కొన్నారు. త్వరలో రెండో విడతలో దాదాపు 150 బహుళ జాతీయ కంపెనీలతో మరో మెగా జాబ్ మేళా నిర్వహించి నియోజక వర్గ యువతకు మరింత ఉపాధి అవకాశాలు అందిం చేందుకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని హరీష్ బాబు గారు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువత భవిష్యత్తు కోసం తగిన ఉద్యోగాలు పొందా ల్సిన అవకా శాలు పెరగాలని, ధర్మవరం నియోజకవర్గ యువత శక్తివంతంగా ఎదిగే దిశగా ఇటు వంటి కార్య క్రమాలు కొనసాగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరిక్రిష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు, మరియు ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, సీడాప్ సిబ్బంది కళాశాల సిబ్బం ది పాల్గొన్నారు.






## రాజ్యాంగాన్ని సంరక్షించడమే దేశభక్తికి నిదర్శనం

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

రాజ్యాంగాన్ని సంరక్షించడమే దేశభక్తికి నిదర్శనమని స్థానిక ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ డి తారకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవిత బీమా సంస్థ అభివృద్ధి అధికారి డి. తారకేష్ పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శనీయమైనదని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే దేశభక్తికి ప్రతీక అని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన మన రాజ్యాంగాన్ని గౌరవించాలని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని నేటితరం యువత అందిపుచ్చుకొని ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శంగా నిలుస్తుందని, విద్యార్థులు రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. మన దేశానికి భారత రాజ్యాంగం ఒక అద్భుతమైన బహుమతి అని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగమే దిక్సూచి అని, దాని పవిత్రతను అందరూ కాపాడాలని తెలిపారు. రాజ్యాంగం వల్లనే ప్రజాస్వామ్యం సుస్థిరంగా ,ప్రజల హక్కులు సురక్షితంగా ఉన్నాయన్నారు. . కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ ప్రజల గుండె చప్పుడు రాజ్యాంగం అని, భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే పటిష్టమైనదని భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమైనది అని అన్నారు. దేశంలోని యువత దీనిపై అవగాహన పెంచుకోవాలన్నారు. అధ్యాపకులు బసెట్టి క్రిష్టయ్య రాజ్యాంగ పీఠికను గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కురుపాటి రాకేష్ ,చంద్రశేఖర్, సుల్తాన్ బాష విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అరటి రైతులకు ఉద్యాన శాఖ శుభవార్త

### "అరటి గెలలకు 50% రాయితీ… రైతులు తప్పక తెలుసుకోవాల్సిన కొత్త అవకాశం! "



ప్రజాభూమి తొండూరు: వై.ఎస్.ఆర్. కడప జిల్లాలోని అన్ని అర్హ రైతులకు అరటి గెలలకు అవసరమైన ఫ్రూడ్స్ కవర్లను ఉద్యాన శాఖ 50% రాయితీతో అందిస్తోంది. ఈ విషయాన్ని ఉద్యానాధికారి మల్లేశ్వర రెడ్డి అధికారిక ప్రకటనలో వెల్లడించారు.రైతులకు లభించే ప్రయోజనాలు ప్రభుత్వం ప్రతి రైతుకు ఒక్కో హెక్టార్‌కు రూ. 25,500 వరకు సబ్సిడీని అందిస్తోంది.ఒక రైతు గరిష్టంగా 2 హెక్టార్ల వరకు ఈ ప్రయోజనం పొందవచ్చు.ఫ్రూడ్స్ కవర్లు ఉపయోగించడం వలన దోమలు మరియు రసం పీల్చే పురుగుల ఉధృతి గణనీయంగా తగ్గుతుంది.కవర్లతో పెరిగిన అరటి గెలల నాణ్యత ఎగుమతులకు కూడా అనుకూలంగా ఉంటుంది.అధిక నాణ్యతతో రైతులకు అప్పుల భారం తగ్గి, మెరుగైన దిగుబడులు లభిస్తాయి.ఆసక్తి ఉన్న రైతులు మరిన్ని వివరాల కోసం ఉద్యాన శాఖ అధికారి ముద్దనూరు – 7995086976 ను సంప్రదించవచ్చు.

## మాజీ సర్పంచ్ మహేష్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి





ప్రజాభూమి,పులివెందుల లింగాల మండలం లింగాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించడంతో బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఈ సందర్భంగా అధైర్యపడవద్దని వైకాపా పార్టీ అండగా ఉంటుందన్నారు. అంతకు ముందుగా మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. అనంతరం లింగాల మండలం లోపట్నూతల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంగల్ రెడ్డి ని ఆయన నివాసానికి వెళ్లి వెంగల్ రెడ్డి యోగక్షేమాలను, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, ఎస్వి సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి, మనోహర్ రెడ్డి, రసూల్, తదితర నాయకులు పాల్గొన్నారు.


Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

## పశువుల అక్రమ రవాణా లారీని పట్టుకున్న పోలీసులు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి పై పోలవరం డిఎస్పీ ఎం వెంకటేశ్వరరావు అధ్వర్యంలో సిబ్బంది వాహన తనిఖీలు చేస్తూ ఉండగా ఒరిస్సా నుంచి హైదరాబాద్ కు అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న పోలీసులు. లారీ ను సీజ్ చేసి డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభను చూపిన సమనస విద్యార్థులను అభినందించిన డీఈవో సలీం భాషా



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా వన్నె చింతలపూడి సమనస జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 52 వ రాష్ట్రీయ బాలల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన భోపాల్ నందు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యా ర్థులకు ఉండ్రాజవరపు భవ్యశ్రీ జ్యోత్స్న,సోరపల్లి శశివర్ధనలను అభినందించారు. విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గుబ్బల నాగ సత్యనారాయణని దుస్సాలులతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ టి ఎన్ వి సుబ్రహ్మణ్యం పిడి విఘ్నేశ్వరుడు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో 'రాజ్యాంగ దినోత్సవ ర్యాలీ'

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం




భారత రాజ్యాంగం యొక్క గొప్పదనాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించే దిశగా రామచంద్రాపురం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు బుధవారం 'రాజ్యాంగ దినోత్సవాన్ని' పురస్కరించుకుని రామచంద్రాపురంలో భారీ ర్యాలీని నిర్వహించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు, ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులలో అవగాహన పెంచడానికి ఈ ర్యాలీని చేపట్టారు.
ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు రాజ్యాంగం యొక్క గొప్పదనాన్ని తెలియజేసే ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం స్కూల్ జరిగిన సభలో ప్రిన్సిపాల్ కె.రాము మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి, యువతరం రాజ్యాంగ విలువల పట్ల కనబరచవలసిన గౌరవం గురించి తెలియజేశారు. ఈసందర్భంగా రీజనల్ ఇన్చార్జి నరేష్ మాట్లాడుతూ "మన రాజ్యాంగం కేవలం చట్టాల సంకలనం మాత్రమే కాదని ఇది మన దేశ నిర్మాణానికి మూలస్తంభం అని తెలియజేస్తూ విద్యారులు అందరితో రాజ్యాంగ ప్రవేశిక ను చదివించి ప్రవేశికలో ఉన్న విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం




రామచంద్రపురం పట్టణంలో గల మోడరన్ విద్యాసంస్థల్లో బుధవారం రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత జి.వి.రావు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల పరిరక్షణతో పాటు విధులను కూడా నిర్వర్తించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటికి మన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా రాజ్యాంగం ఆశయాన్ని నెరవేర్చడానికి భారతీయులంతా కృషి చేయాలన్నారు. ఎన్.ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు జి.మాణిక్యం, ఎ.శ్రీనివాస్, ఎన్.సుధాకర్, మోడరన్ స్టాఫ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## వాడపాలెం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట



కొత్తపేట - సుబ్రహ్మణ్య షష్టి మహా పర్వదినం సందర్భంగా వాడపాలెంలోని స్వయంభు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి వారి దర్శనానంతరం ఎమ్మెల్యే బండారుకు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. సుబ్రహ్మణ్యేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే బండారు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీఘగోలాపు భీమేశ్వరావు, బండారు బుల్లితాత, కంఠంశెట్టి శ్రీనివాస్, బండారు భాస్కరరావు, పప్పుల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా
## రాజ్యాంగ విలువల పరిరక్షణకు సంకల్పం

-ఎమ్మెల్యే చిర్రి బాలరాజు .



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేస్తూ, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని దేశానికి అందించిన డా. బి.ఆర్. అంబేద్కర్ సహా రాజ్యాంగ రూపకర్తలను స్మరిస్తూ ఏలూరు కలెక్టరేట్ ఆవరణలోని సమావేశ మందిరంలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "మన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు, రక్షణ, అవకాశాలు కల్పించే విశిష్టమైన గ్రంథం. సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలు మన దేశాన్ని ఏకం చేస్తున్నాయి. ఈ విలువలను ప్రతి పౌరుడు కాపాడుతూ, భవిష్యత్ తరాలకు చేరవేయడం మనందరి బాధ్యత. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను వినియోగించుకోవడంతో పాటు విధులను నిబద్ధతతో నిర్వర్తించాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎమ్మెల్యే లు, ఇంచార్జి మంత్రి,ప్రజాప్రతినిధులు, న్యాయవర్గ ప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజ్‌ల ప్రైవేటు నిర్ణయం వెనక్కు తీసుకోవాలి



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

ఏపీలో కూటమి ప్రభుత్వం 17 మెడికల్ కాలేజ్‌లను ప్రైవేటు పరం చేసే నిర్ణయం వెనక్కు తీసుకోవాలని కొండగూడెం, గొల్లగూడెం వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని కొండగూడెం, గొల్లగూడెం గ్రామ వైసీపీ నాయకులు నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు ఆదేశాల మేరకు మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్‌లను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ ఇంటింటికి తిరుగుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కేవలం 12 మెడికల్ కాలేజ్ లు మాత్రమే ఉన్నాయని.. జగన్ 5 ఏళ్ల పాలనలోనే 17 మెడికల్ కాలేజ్‌లు ఏర్పాటు చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 5 వేల కోట్లు కూడా ఖర్చు పెట్టేలని పరిస్థితుల్లో ప్రైవేటు పరం చేయడం తగదన్నారు. వైసీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంతో కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. కార్యక్రమంలో తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, బీసీ సెల్ సెక్రటరీ చింతపల్లి నాగు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరిశెట్టి సిద్ధిరాజు, పంచాయతీరాజ్ విభాగం పార్టీ అధ్యక్షులు జోడాలవెంకట్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ నిట్టా రోహిత్, చీకట్ల రమేష్, మద్రాస్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని ఒక పుస్తకం కాకుండా, ఒక బాధ్యతగా చూడాలి

### ఒమ్మి రఘురామ్.

ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట




వివేకానంద విద్యా సంస్థలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం మన దేశ చరిత్రలో ఎంతో గౌరవవంతమైన రెండు సందర్భాలు రాజ్యాంగ దినోత్సవం మరియు జాతీయ న్యాయ దినోత్సవం లను పురస్కరించుకొని ఈరోజు జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల్లో ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పిల్లలు అంబేద్కర్ మరియు బాబు రాజేంద్రప్రసాద్ తదితర దేశ నాయకుల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగసభ ఆమోదించిందని. అందుకే ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా మనం జరుపుకుంటామన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పొడవైన,అత్యంత సమగ్రత కలిగిన రాజ్యాంగమని.రాజ్యాంగం మన ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ,సమానత,న్యాయం,స్వాభిమానం అనే విలువలను అందిస్తుందని.మన హక్కులు మనకు శక్తినిస్తాయని,మన కర్తవ్యాలు దేశాన్ని బలంగా నిలబెడతాయన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారితో పాటు శ్రమించిన రాజ్యాంగ నిర్మాతలందరికీ మనం ఈ రోజున కృతజ్ఞతలు తెలపాలన్నారు.వారు మన దేశ భవిష్యత్తును నిర్మించిన శిల్పులని అన్నారు. జాతీయ న్యాయ దినోత్సవం కూడా ఇదే రోజున జరుపబడుతుందని. ఎందుకంటే ఈ రోజే మన దేశ న్యాయ వ్యవస్థకు పునాది అయిన రాజ్యాంగం ఆమోదించబడిందని అన్నారు. న్యాయవ్యవస్థ అంటే తప్పు చేసిన వారిని శిక్షించడం మాత్రమే కాదు,నిర్దోషులను రక్షించడం,బలహీనులకు బలంగా నిలబడటం, ప్రజల హక్కులను కాపాడటం కూడా అని అన్నారు.న్యాయమూర్తులు, న్యాయ వాదులు, న్యాయసేవలో పనిచేసే అందరూ ప్రజల న్యాయహక్కులను రక్షించేందుకు రాత్రింబగళు శ్రమిస్తున్నారని,వారికి మనం గౌరవం తెలియజేయాలన్నారు.ఈ రెండు దినాలు మనకు ఒక సందేశం ఇస్తాయని అవి మనరాజ్యాంగాన్ని గౌరవించాలని,హక్కులను వినియోగించుకోవాలని,కర్తవ్యాలను నిర్వర్తించాలని,న్యాయం,సమానత,సత్యం అనే విలువలను మన జీవితంలో పాటించాలన్నారు. మన దేశం ముందుకు సాగాలంటే, ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని ఒక పుస్తకం కాకుండా, ఒక బాధ్యతగా చూడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## లవ్ పీపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



75 వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని యల్. పి. యఫ్ చైర్మన్ డాక్టర్ ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ సంబరాలు ఏర్పాటు చేశారు. మొదటిగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తదనంతరం పంచాయితీ వి. ఆర్. ఓ గా ఉన్న జి. చిన సత్యనారాయణను సాలువా పూలమాలతో సత్కరించి ఉత్తమ ప్రజా సేవకుడు అవార్డును బహుకరించారు. ఎలిమెంటరీ స్కూల్ పిల్లలతో టపాసులు, చిచ్చుబుడ్లు, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. సన్మానగ్రహీత సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ తన సంస్థ ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ సామజిక పోరాటాలు సేవా కార్యక్రమాలు చేస్తు అనేకమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని నాకు సన్మానం చేసిన సభ్యులకు అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మరింత ప్రజలకు చేరువలో ఉండి పని చేస్తానని తెలియజేసారు. ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికి రాజ్యాంగం తాలూకా ఫలాలు అందరికి అందలేదని డా. అంబేద్కర్ ఆనాడు రాజ్యాంగం రాసారు కాబట్టి ఈ మాత్రం అయినా బతుకుతున్నామని లేకపోతే అసలు బతకడం కూడా కష్టం అయ్యేదని అయన ఇచ్చిన రాజ్యాంగం అనే ఆయుధం తో ఎటువంటి విషయం లో అయినా పోరాడి సాదించుకోవాలని పిల్లలంతా ఉన్నతంగా చదువుకుని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలని ఊపిరి ఉన్నంత వరకు అంబేద్కర్ ఆశయాల కోసం పోరాడతానని తెలియజేసారు. జై భీమ్ నినాదాలతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమం లో ఆకుల యోసేపు, ఉన్నమట్ల రాజ మోహన్, కొయ్యే సహదేవుడు, ఉన్నమట్ల విజయ్ రాజ్, ఆడాపు రమేష్, గొల్లమందుల కమలాకర్, డేనియెల్, బ్రహ్మ, యల్. పి. యఫ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పొలసానిపల్లి పంచాయతీపై వైసీపీ నాయకుడు దుష్ప్రచారం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం పొలసానిపల్లి గ్రామంలో అభివృద్ధి సంక్షేమ పనులే తప్పా,ఎటువంటి అవినీతి జరగలేదని పొలసానిపల్లి గ్రామ సర్పంచ్ రహీమా బేగం హసేనా దంపతులు బుధవారం మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పంచాయతీ పై లేనిపోని అవాకులు చివాకులు పేలుతూ, దుష్ప్రచారం చేస్తున్నారని, విమర్శించారు. అంతేకాకుండా పంచాయతీ మీద, పి.జి ఆర్ ఎస్ లోను, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ, మైనర్ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదులు చేస్తూ సదరు ఫిర్యాదులను ఉపసంహరించుకునేందుకు డబ్బులు డిమాండ్ చేస్తూ, పంచాయతీ సిబ్బందిని, పాలకవర్గాన్ని ఎంతో ఇబ్బందులు పాలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంపై బురద జల్లే విధంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలసానిపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పర్వీన్ కుమార్ పటేల్, పాకిన. సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో పోలసానిపల్లి గ్రామపంచాయతీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, పంచాయతీ పలు వార్డులలో సీసీ రోడ్లు వీధి దీపాలు, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి కనెక్షన్ లు ఇచ్చి, ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందని అని స్పష్టం చేశారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు సహాయ సహకారాలతో పంచాయతీని ఉత్తమ పంచాయతీగా ఎంపిక అయ్యేందుకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకుంటున్నారని గ్రామ అభివృద్ధిని ఓర్వలేని వైసీపీ మద్దతు దారులు గ్రామ పంచాయితీ కార్యదర్శి పైన, పాలకవర్గం పైన అసత్య ఆరోపణలతో కూడిన బురదను జల్లుతున్నారన్నారు. గ్రామ సర్పంచి మైనారిటీ వర్గానికి చెందిన మహిళ అయినప్పటికీ ఇతర సామాజిక వర్గాల పట్ల వివక్షత చూపకుండా వారి మనోభావాలు దెబ్బ తినకుండా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలోని హిందు స్మశాన వాటిక ను అభివృద్ధి చేయటం, సర్పంచి యొక్క ఔన్నత్యాన్ని చాటుతోంది.
బి. జే. పి మండల కన్వీనర్ : కుల,మతలకు అతీతంగా పొలసానిపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహకరిస్తుందని, ఇది ఓ కొంతమంది వైసీపీ మద్దతు దారులు గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి జై రామకృష్ణ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఈ ఆరోపణలలో నిజాలను వక్రీకరించే విధంగా



ప్రచారం చేసి బ్లాక్మెయిలింగ్ వైసిపి మద్దతుదారులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. భీమడోలు మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి: భీమడోలు మండలంలో పంచాయతీ పాలకవర్గం ప్రజా ప్రతినిధుల సహకారంతో జరుగుచున్న అభివృద్ధి పనులలో ఎటువంటి అవినీతి అక్రమాలు చోటు చేసుకోలేదని, సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఇటువంటి వివక్షతకు చోటు లేకుండా జరుగుతున్నాయని భీమడోలు మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి పాకిన సత్యనారాయణ తెలిపారు.

## టిడిపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన సాయికి జన్మదిన శుభాకాంక్షలు

### పోలవరం యాదవ సంఘం అధ్యక్షులు శ్రీను

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



టిడిపి మండల అధ్యక్షులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మండల అధ్యక్షులు సుంకవెల్లి సాయికి పుట్టినరోజు శుభాకాంక్షలు మరియు మండల అధ్యక్షులుగా ఎన్నికైనందుకు అభినం దనలు అని పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ నాలి శ్రీను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంకంపాలెం ఎంపిటిసి శ్రీనివాస్ యాదవ్ పంచాయతీ ఉపసర్పంచ్ పాలగాని నాగరాజు, టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మామిళ్ళ వెంకటరావు టిడిపి యూత్ లీడర్ ఆంజనేయులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## గురజాడ సాహితీ పురస్కారం అందుకోనున్న కొలకలూరి.

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, ఆంధ్ర సాహిత్య అకాడమీ అధ్యక్షునిగా వివిధ విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్ లను ఎంపిక చేసే యు జి సి కమిటీ సభ్యునిగా, 11 యూనివర్సిటీ లకు బోర్డు అఫ్ స్టడీస్ చైర్మన్ గా ఎన్నో యూనివర్సిటీ లకు సెనెట్ సభ్యునిగా డీమ్డ్ యూనివర్సిటీ లను పరిశీలించే కమిటీ చైర్మన్ గా విద్యారంగంలో ఎన్నో ఉన్నతమైన పదవులు నిర్వహించిన పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ గురజాడ సంస్కృతిగా సమాఖ్య విజయనగరం వారు అందించే గురజాడ విశిష్ట పురస్కారం నకు ఎంపికయ్యారు. నవంబర్ 30 న విజయనగరం లో జరిగే గురజాడ సాహితీ చైతన్యోత్సవం కార్యక్రమంలో ఇనాక్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. సాహితీ సామ్రాట్ ఇనాక్ మరో పురస్కారానికి ఎంపికకావడం పట్ల తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం మాదిగ విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పెనుమాక జయరాజు, దున్నా దుర్గారావు, బొల్లిపో మధు, మనెల్లి సోమరాజు, గెడ్డం గణేష్, కొప్పాక విజయ్ కుమార్, డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలిపారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలి

## వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ



**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితంలో ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని కామవరపుకోట మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రాయ అంకుల్ సత్యనారాయణ అన్నారు. కామవరపుకోట మండలం లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కామవరపుకోట వైయస్సార్ కాంగ్రెస్సందర్భంగా కామవరపుకోట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిసెట్టి సిద్దిరాజు అధ్యక్షతన పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిసెట్టి సిద్దిరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామవరపుకోట మండల వైసీపీ అధ్యక్షులు ర్యాంక్లు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామవరపుకోట మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోనే విశిష్టమైన రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ప్రపంచంలోనే విశిష్టమైన రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయుడని కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రజలకు ఆదర్శనీయమని తెలియజేశారు. కానీ అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి మీద ఉన్న అక్కసు తో స్వరాజ్ మైదానంలో నిర్మించిన అత్యంత పెద్దదైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం చాలా దుర్మార్గమని విమర్శించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు విగ్రహాన్ని నిర్మిస్తాను అని చెప్పి ఐదు సంవత్సరాలు కాల య పన చేశారు తప్ప విగ్రహ నిర్మాణానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అటువంటిది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని (స్టాచ్యూ ఫర్ సోషల్ జస్టిస్) అత్యంత తక్కువ సమయంలో ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలోని యావత్ దళితుల మన్ననలు పొందారు. అది జీదించుకోలేని నేటి కూటమి ప్రభుత్వం సదర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పై నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంది... రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వ పెద్దలకు తగిన శాస్తి జరుగుతుంది ఈ సందర్భంగా హెచ్చరించారు.. అనంతరం కొత్తూరు లోని బస్టాండ్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్వరాజ్ మైదానం లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కొద్దిసేపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కామవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ బొల్లు సత్యనారాయణ, తడికలపూడి మాజీ సొసైటీ చైర్మన్ గుర్రాల రవికుమార్, చింతలపూడి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు మెరుగు బాబురావు, కామవరపుకోట మండల ఉపాధ్యక్షులు మేడంకి చిన్న, కామవరపుకోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరి శెట్టి సిద్దిరాజు, కామవరపుకోట మండల సీనియర్ నాయకులు తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, గ్రీవెన్స్ సెల్ మండల అధ్యక్షులు మేడంకి బుజ్జి, పంచాయతీ రాజ్ మండల అధ్యక్షులు వెంకట్, మండల యూత్ అధ్యక్షులు సుబ్రమణ్యం వైయస్ఆర్టియుసి అధ్యక్షులు చింతపల్లి సుధా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శెట్టి బోగయ్య, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ రోహిత్, సుబ్రహ్మణ్యం, కుచ్చుల పార్టీ మహేష్, అచ్చియా, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో వేడుక నిర్వహించారు. ఎంపీ కార్యాలయ సిబ్బంది, స్థానిక నేతలు రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ సహా బాబు రాజేంద్రప్రసాద్, జవహర్ లాల్ నెహ్రూ, జి వి మావలాంకర్ వంటి ఎంతోమంది మేధావులు, న్యాయ నిపుణులు ఎంతో ముందు చూపుతో అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి తయారుచేసిన గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగం అని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలబడి ఉండటానికి ప్రధాన కారణం మన రాజ్యాంగ సూత్రాలే అన్నారు.

## చేబ్రోలు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏలూరు జిల్లా ఎస్పీ



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ చేబ్రోలు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్ కార్యకలాపాలు, రికార్డుల నిర్వహణ, మరియు భద్రతా అంశాలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా, ఎస్పీ పోలీస్ స్టేషన్ అధికారులకు కింది ముఖ్య సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అన్ని కేసుల యొక్క దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు త్వరగా న్యాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు, ముఖ్యంగా సున్నిత ప్రాంతాలలో డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల పక్కా నిర్వహణ, మరియు ప్రజలతో మర్యాదపూర్వకమైన వ్యవహారశైలిని పాటించాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చినటు వంటి ఫిర్యాదిని యొక్క ఫిర్యాదిను న్యాయ సహాయక్ యాప్ ద్వారా జిల్లా ఎస్పీ స్వయంగా నమోదు చేసి సదరు పిర్యాదు పై చట్ట ప్రకారం విచారణ చేసి న్యాయం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినారు.

# శ్రీ కృష్ణ దేవాలయ శంకుస్థాపన కార్యక్రమము



**ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం**

మున్సిపాలిటీ లో రామచంద్రపురం గ్రామము ఒక మూడు వార్డ్ లలో కలిసి ఉంది గతంలో సుమారుగా 1960 లలో కీ.శే పరిమి గంగరాజు గ్రామ సర్పంచ్ గా చేసిన సమయములో గొల్లలు ఎక్కువగా ఉన్నారని గొల్లగూడెం అనేవారు రామాలయం కట్టి రామచంద్రపురంగా నామకరణం జరిగింది గ్రామ దేవతగా గంగానమ్మ గుడి ఉండేది ఆ రామాలయాన్ని మరియు గంగానమ్మ గుడిని గ్రామస్తులందరూ కలిసి మార్చ్ లో పునర్నిర్మాణం చేసుకుని కుల మత బేధాలు రాకుండా నిత్య పూజలు నిర్వహిస్తున్నారు యాదవులు ఎక్కువుగా ఉన్న ప్రాంతం కొంత స్థలం ఉండగా అందులో కృష్ణ దేవాలయము కట్టాలని అందరు సంకల్పించుకుని ఈ రోజు శంకుస్థాపన చేయటం జరిగింది సకలజన శ్రేయస్సుని కాంక్షిస్తూ భగవంతుని అనుగ్రహం కోసం ఈ శ్రీ కృష్ణుడి గుడి నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించి బుధవారం ఉదయం 9:15 గంటలకు ఈ శుభకార్యానికి కమిటీ వారు గ్రామ పెద్దలు ఆడవారు గ్రామస్తులు పిల్లలు కుటుంబ సమేతముగా వచ్చి గ్రామ పెద్దలు మరియు పరిమి సత్తిపండు కొండ్రెడ్డి కృష్ణ కిషోర్ కమిటి అధ్యక్షులు వరికూటి ధర్మయ్య పాల్గొన్నారు

## శ్రీనివాసపురంలో పేకాట స్థావరంపై పోలీసులు రైడ్

**ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం**

బిజంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం లో ఒక పామాయిల్ తోటలో ఆర్గనైజర్ గా వ్యవహరిస్తున్నా పోల్నాటి వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పక్క సమాచారంతో జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాష్ ఆధ్యర్యంలో పేకాట స్థావరం పై రైట్ చేసి ఎనిమిది మంది వ్యక్తులతో పాటు రూ. 68,570 రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన జంగారెడ్డిగూడెం పోలీసులు

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు**

భారతదేశం యొక్క రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు సందర్భంగా కివ్వక గ్రామపంచాయతీ సచివాలయం పరిధిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సహా రాజ్యాంగ రూపకర్తలను స్మరిస్తూ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు మొలిశెట్టి యుగంధర్ అంబేద్కర్ పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ములిశెట్టి యుగంధర్ మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడు కి హక్కులు రక్షణ అవకాశాలు కల్పించే విశిష్టమైన గ్రంథం సామాజిక న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం వంటి విలువలు మన దేశాన్ని ఏకం చేస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడివి రాజులు పంచాయతీ కార్యదర్శి గణేష్ జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అదే విధంగా స్థానిక కాలనీ వాసుల సైతం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కాలనీవాసులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సేవ లు మరువరానివి జై అంబేద్కర్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

# అట్టహాసంగా నిడదవోలు డైమండ్ జూబ్లీ వేడుకలు ప్రారంభం

- ముఖ్య అతిథిగా విచ్చేసిన పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణకు మంత్రి కందుల దుర్గేష్ ఘనస్వాగతం
- నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పాటై 60 ఏళ్లు పూర్తైన సందర్భంగా నవంబర్ 26 నుండి 28 వరకు వేడుకల నిర్వహణ
- నిడదవోలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటన
- 15 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి రూ.400 కోట్లు ఖర్చు చేశామని, పట్టణంలో రూ.151 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడి
- నిడదవోలును గ్రేడ్ 1 మున్సిపాలిటీగా గుర్తించాలని మంత్రి నారాయణకు విజ్ఞప్తి చేసిన మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలును స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటన

**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**

నిడదవోలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. నిడదవోలు పురపాలక సంఘం ఏర్పాటై 60 ఏళ్లు పూర్తైన సందర్భంగా నవంబర్ 26 నుండి 28 వరకు స్థానిక లయన్స్ క్లబ్ లో నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ నేపథ్యంలో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గణేష్ చౌక్ నుండి ఐ లవ్ నిడదవోలు పార్క్ సెంటర్ వరకు దాదాపు 150 మంది కళాకారులతో తప్పెటగుళ్లు, కూచిపూడి, భరత నాట్యం, డప్పులు, గరగలు వంటి జానపద కళా నృత్యాలతో పూల వర్షం కురిపించి మంత్రి కందుల దుర్గేష్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గణేష్ చౌక్ వద్ద కొలువై ఉన్న గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోటసత్తెమ్మ తల్లి చిత్రపటాన్ని మంత్రి నారాయణకు బహుమతిగా అందించారు. వేదమంత్రాలు, మేళతాళాల మధ్య జ్యోతి ప్రజ్వలనతో వజ్రోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అనంతరం రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు అందరూ ఘన నివాళులు అర్పించారు. ఆ తర్వాత మా తెలుగు తల్లికి మల్లెపూదండ అంటూ రాష్ట్ర గీతాలాపన జరిగింది. ఈ సందర్భంగా నిడదవోలు డైమండ్ జూబ్లీ వేడుకల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మున్సిపాలిటీ ఏర్పడ్డప్పటి నుండి ఇప్పటి వరకు పనిచేసిన ఛైర్మన్లు,కౌన్సిలర్లు, అభివృద్ధిలో భాగమైన సేవా సంస్థలను, పౌరులను సన్మానించారు.

**భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించిన మంత్రి కందుల దుర్గేష్**

నవంబర్ 26 భారత రాజ్యాంగం రాసిన రోజు కావడంతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాల్లో ఒకటైన భారత రాజ్యాంగాన్ని రాసిన డా.బి.ఆర్ అంబేద్కర్ ను మననం చేసుకొందామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదర్శప్రాయుడు అంబేద్కర్ అని వర్ణిస్తూ ఈ సందర్భంగా భారత ప్రజలమైన మేము అంటూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ కు జై అంటూ నినదించారు.

**వజ్రోత్సవ స్థూపం ఆవిష్కరణ**

డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా తొలుత వజ్రోత్సవ స్థూపం ఆవిష్కరింపజేశారు. అనంతరం ప్రధానంగా నిడదవోలు నియోజకవర్గానికి గోదావరి జలాలు రప్పించే ప్రాజెక్టు, మాలకోడు చెరువు ఆధునికీకరణ, ప్రధాన రహదారులు తదితర రూ.131 కోట్ల అభివృద్ధికి సంబంధించిన శిలాఫలకాలు ఆవిష్కరించారు. అందులో భాగంగా రూ.446.50 లక్షల అంచనా వ్యయంతో బీపీఎస్, ఎల్ఆర్ఎస్ మరియు మున్సిపల్ సాధారణ నిధులతో ఆర్టీసీ బస్టాండ్ నుండి పద్మా నర్సింగ్ హోమ్ వరకు మరియు రైల్వే స్టేషన్ రోడ్డనకు సీసీ రోడ్లు, డ్రైన్స్, ఫుట్ పాత్, సెంట్రల్ లైటింగ్, ఎంపీ రోడ్డు గణేష్ చౌక్ నుండి సబ్ స్టేషన్ వరకు ఫుట్ పాత్, డ్రైన్లు నిర్మించేందుకు ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.



**నిడదవోలు చరిత్ర పుస్తకం ఆవిష్కరణ**

చాళుక్య, కాకతీయులు ఏలిన ఘనమైన చరిత్రగల పురాతన పట్టణం నిరవద్యపురం గొప్పతనాన్ని, ప్రాశస్త్యాన్ని, భౌగోళిక స్వరూపాన్ని తెలిపేలా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జున రావు రచించిన నిడదవోలు చరిత్ర అనే పుస్తకాన్ని మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్ లు ఆవిష్కరించారు.

**టిడ్కో గృహాల పరిశీలన..2026 జూన్ నాటికి టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందజేత**

నిడదవోలు పట్టణంలోని టిడ్కో గృహాలను మంత్రులు పి.నారాయణ, కందుల దుర్గేష్ లు స్వయంగా పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని ఈ సందర్భంగా మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. తొలుత దెబ్బతిన్న ఇళ్లకు త్వరితగతిన మరమ్మత్తులు చేయించాలని, స్థానికంగా పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని శుభ్రం చేసి ముళ్ల పొదలు తొలగించాలని అధికారులకు సూచించారు. 2014-19 కాలంలో టిడ్కో ఇళ్లు త్వరితగతిన నిర్మాణం జరుపుకున్నప్పటికీ గడిచిన ఐదేళ్లలో లబ్ధిదారులకు అందించ కుండా గత ప్రభుత్వం తాత్సారం చేసిందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ క్రమంలో లబ్ధిదారులు అప్పుల పాలైయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జూన్ 2026 నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి పట్టణం లోని 1150 ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సంబంధిత కార్యాచరణ తయారు చేయాలని, డిసెంబర్ మొదటివారానికి ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. టిడ్కో లబ్ధిదారులకు ఇళ్లు అందించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. మంత్రి దుర్గేష్ తో కలిసి టిడ్కో ఇళ్లను పరిశీలించిన అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014-19 కాలంలో నాటి టీడీపీ ప్రభుత్వం 7 లక్షలకు పైగా టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు మంజూరు చేసిందన్నారు. 5 లక్షల ఇళ్లకు పరిపాలన అనుమతులు ఇప్పించిందన్నారు. 4.94 లక్షల ఇళ్లను గ్రౌండ్ చేశామన్నారు. గత ప్రభుత్వం 2.61 లక్షలకు కుదించి రద్దు చేసిందన్నారు. నాడు నిడదవోలు పట్టణానికి 1248 ఇళ్లు మంజూరు చేయగా గత ప్రభుత్వం 96 రద్దు చేసి 1152 నిర్మించాలని ఆదేశించిందని వివరించారు..దేశంలో నిరుపేదల కోసం తొలిసారి షేర్ వాల్ టెక్నాలజీతో నిర్మించిన ఇళ్లను గత ప్రభుత్వం అర్థాంతంగా ఆపేసిందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం ఇళ్ల విషయంలో చేసిన అవకతవకల వల్ల చాలా ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వకున్నా ఇచ్చినట్లుగా కాగితాలపై చూపించి లోన్లు తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం రూ.140 కోట్ల పెండింగ్ లోన్లు తిరిగి బ్యాంకులకు కట్టామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 163 ప్రాంతాల్లో టిడ్కో ఇళ్లు ఉన్నాయన్నారు. టిడ్కో ప్రాజెక్టు పూర్తవ్వాలంటే రూ.7000 కోట్లు అవసరమవుతాయన్నారు. అయినప్పటికీ కట్టే బాధ్యత లబ్ధిదారులకు ఇళ్లు అందించే బాధ్యత తమదని పేర్కొన్నారు. డిసెంబర్ 3,4 తేదీల్లో పనులు తిరిగి ప్రారంభిస్తామని, జూన్ 2026 చివరి నాటికి లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలతో కూడిన ఇళ్లు అందిస్తామన్నారు.

**అభివృద్ధికి చిరునామాగా నిడదవోలు..15 నెలల కాలంలో రూ.400 కోట్లతో అభివృద్ధి చేశాం:మంత్రి కందుల దుర్గేష్**

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 15 నెలల కాలంలో రూ.400 కోట్లతో నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చామన్నారు. ఆర్ అండ్ బీ, గ్రామీణ రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. నిడదవోలు పట్టణంలో రూ.151 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. త్వరలోనే నిడదవోలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

**నిడదవోలుకు గత వైభవాన్ని తీసుకొద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు..గ్రేడ్ 1 మున్సిపాలిటీగా చేయాలని మంత్రి నారాయణకు దుర్గేష్ విజ్ఞప్తి**

రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి కట్టుగా పనిచేసి నిడదవోలుకు గత వైభవాన్ని తీసుకొద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. నాడు గ్రేడ్ 3 మున్సిపాలిటీగా ఉన్న నిడదవోలు ప్రస్తుతం 28 వార్డులు, 51వేల జనాభాతో గ్రేడ్ 2 మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం ప్రతి ఏటా నిడదవోలు మున్సిపాలిటీకి పన్నుల రూపేణా రూ.10 కోట్ల ఆదాయం వస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో అందమైన నిడదవోలుకు బాటలు వేద్దామన్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన జనాభా, ఆదాయం దృష్ట్యా నిడదవోలుకు గ్రేడ్ 1 మున్సిపాలిటీ హోదా కల్పించాలని పురపాలక మంత్రి నారాయణకు మంత్రి కందుల దుర్గేష్ సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. తద్వారా మరింత అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని వివరించారు. ఇప్పటివరకు బీపీఎస్ ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.3 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. సీసీ రోడ్లకు రూ.2.5 కోట్లు, సీసీ డ్రైన్స్ కు రూ.50 లక్షలు ఖర్చుచేశామన్నారు. చాలా పనులకు టెండర్లు పిలిచామని పనులు పూర్తయ్యాక అందమైన నిడదవోలును అందరూ చూస్తారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

**పురపాలక సంఘం బృందాన్ని ప్రశంసించిన మంత్రి కందుల దుర్గేష్**

ప్రస్తుతమున్న పురపాలక సంఘం టీమ్ లో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆది నారాయణ, కమిషనర్ కృష్ణవేణి, కౌన్సిలర్లు పట్టణాభివృద్ధికి కష్టపడి పనిచేస్తున్నారని మంత్రి దుర్గేష్ ప్రశంసించారు.

**నిడదవోలుకు మినీ స్టేడియం కల సాకారానికి కృషి:మంత్రి కందుల దుర్గేష్**

సీఎస్ఆర్ నిధులతో నిడదవోలు మున్సిపాలిటీలో మినీ స్టేడియం ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

**గత ప్రభుత్వ అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితమైంది:మంత్రి కందుల దుర్గేష్**

గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితమైందని మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. నిడదవోలు ప్రభుత్వాసుపత్రిని 100 పడకలుగా మార్చేందుకు కృషి చేశానని తెలిపారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది జీతాలకు రూ.4 కోట్లు, నిర్మాణానికి రూ.19 కోట్లు మొత్తం రూ.23 కోట్లకు అవసరమైన ఆర్థిక, పరిపాలన అనుమతులు తెచ్చామన్నారు.

ప్రజాభూమి
జనరల్ 15
శుక్రవారం 21, నవంబర్ 2025

## ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ కి అభినందనలు తెలియజేసిన చలపతి



ప్రజా భూమి ప్రతినిధి–కైకలూరు

కైకలూరు నియోజకవర్గంలో ఈ రోజు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ APIIC డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఆంధ్ర రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ డైరెక్టర్ నల్లగోపుల వెంకట చలపతిరావుఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ జన సైనికులు నాయకులు కార్యకర్తలు కలిసివారికి శుభాకాంక్షలు తెలియజేశారు

## బుట్టాయగూడెం ఎంపీపీ కారం శాంతిపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

బుట్టాయిగూడెం మండల పరిషత్ అధ్యక్షురాలు కారం శాంతి పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఈ ఏడాది సెప్టెంబర్ 25న ఎంపీటీసీలు మండల పరిషత్ అధ్యక్షురాలిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించగా, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎన్. వెంకటరమణ నవంబర్ 25వ తేదీన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ కు నవంబర్ 10వ తేదీన నోటీసు జారీ చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఎన్. వెంకటరమణ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 15 మంది ఎంపీటీసీలకు గాను నలుగురు గైరు హాజరు కాగా 11 మంది హాజరయ్యారు. హాజరైన 11 మంది అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. సెప్టెంబర్ 25న



ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లయింది. ఈ సందర్భంగా ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎన్. వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన అవిశ్వాస తీర్మానం సమావేశంపై నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని చెప్పారు. అనంతరం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగ్గులోతు మోహన్ రావు విలేకరులతో మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షురాలి భర్త ఎంపీటీసీలను నిర్లక్ష్యం చేస్తూ ఎంపీపీ విధులలో జోక్యం చేసుకోవడంతో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. త్వరలోనే నియమ నిబంధనల ప్రకారం మండల పరిషత్ అధ్యక్షుని ఎన్నుకుంటామని చెప్పారు.

## ఘనంగా సుబ్బరాయుడు షష్టి ఉత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో బుధవారం షష్టి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. పిల్లలు, పెద్దలు ఉదయాన్నే శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పాలకొల్లు సుబ్బు రాయుడి గుడి, సంబేశ్వర ఆలయం,నాగరాజు పేట, లక్ష్మీపాలెం, దొడ్డిపట్ల తదితర ప్రాంతాల్లో జనం పోటుఎత్తారు.షష్టి ఉత్సవాలలో భాగంగా తిరుణాళ్లకు అత్యంత ప్రాధాన్యత ఉంది. పిల్లలు పెద్దలు తిరుణాలలో పాల్గొని వారికి కావాల్సిన ఆట వస్తువులు వినియోగ వస్తువులు కొనుగోలు చేసుకుని తీసుకున్నారు. మంగళవారం రాత్రి కూడా సుబ్రమణ్య స్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల దేవస్థానం వద్ద వద్దభక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేసారు.

## ఘనంగా గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో ఉమెన్ వాలీబాల్ అంతర్ కళాశాల పోటీలు

ప్రజా భూమిప్రతినిధి–దెందులూరు

ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల గోపన్నపాలెం నందు బుధవారం జరిగిన ఆది కవి నన్నయ యూనివర్సిటీ వుమన్ వాలీబాల్ అంతర్ కళాశాలల పోటీలకు ముఖ్య అతిథిగా గౌరవ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పాల్గొని ప్రారంభించారు. ఈ పోటీలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోగల ఐదు జిల్లాల నుండి వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ డిగ్రీ కళాశాల నుండి



12 టీములు రావడం జరిగినది. ఈ టీములకు బుధవారం ,గురువారం పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలలో ప్రతిభ కనపరిచిన వివిధ కళాశాల నుండి చేసిన క్రీడాకారుల నుండి యూనివర్సిటీ టీం ఎంపిక చేయబడుతుంది .ఈ ఎంపిక చేయబడిన టీంకు పది రోజులు కోచింగ్ ఇచ్చిన అనంతరం మద్రాస్ లో గల ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నందు జరుగు సౌజన్య అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు పంపించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియల్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి గోపన్న పాలెంకు సంబంధించి అనేకమంది కూటమి నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి బ్న సెక్రెటరీగా డాక్టర్ వై పోలిరెడ్డి వ్యవహరించారు .ఈ కార్యక్రమానికి అబ్జర్వర్ గా విష్ణు కాలేజ్ భీమవరం పిడి అయిన పవన్ వ్యవహరించారు.

## కుక్కునూరు మండల పాఠశాలలలో ముమ్మరంగా ఎఫ్ ఎల్ ఎన్ సర్వేలు



ప్రజాభూమి ప్రతినిధి–కుక్కునూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ ఎల్ ఎన్ మరియు జి ఎఫ్ ఎల్ ఎన్ సర్వేలో భాగంగా కుక్కునూరు మండలంలో అన్ని పాఠశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కుకునూర్ మండల విద్యాశాఖ అధికారి ఎం కృష్ణ ప్రసాద్ తెలియజేశారు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రాథమిక చదువు మరియు లెక్కల నైపుణ్యాలు ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా చేరేలా చేయటమని పిల్లల యొక్క అక్షరాలను గుర్తించటం పదాలు చదవటం వారి యొక్క నైపుణ్యత మరియు అంకెలు గుర్తించటం లెక్కలలో కూడికలు తీసివేతలు అన్నియు పిల్లల ఎలా చేస్తున్నారు ప్రతి విద్యార్థి యొక్క తరగతి వారీగా ప్రస్తుత స్థాయి తెలుసుకోవడం ఏ స్కూలులో ఎక్కువ సహాయం కావాలో గుర్తించడం డేటా ఆధారంగా ప్లానింగ్ శిక్షణ మానిటరింగ్ చేయడం సంవత్సరం చివరి ఫలితాలతో పోల్చడానికి ఈ యొక్క ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్ సర్వే ఉపయోగపడుతుందని ఎంఈఓ తెలిపారు ప్రతి విద్యార్థి యొక్క నైపుణ్యాన్ని తెలుసుకోవడానికి ఎనిమిద దశలుగా ప్రణాళికలు రూపకల్పన చేయటం జరిగిందని ఆ రూపకల్పన ప్రకారం అన్ని కార్యక్రమాలు కొనసాగిస్తామని మార్చి 2026 నాటికి ప్రతి విద్యార్థి ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాలు సాధించే విధంగా చూస్తామని తెలిపారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థుల ప్రస్తుత స్థాయి తెలుసుకోవడం 100 రోజుల ప్లాన్లు ఆ నైపుణ్యాలను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఎంఈఓ కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## మోడీ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం....

### సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

ప్రజా భూమిప్రతినిధి–బుట్టాయిగూడెం

మోడీ పాలనలో రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని ఏలూరు జిల్లా సిపిఐ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విమర్శించారు. మండలంలోని కోట రామచంద్రపురం ఐటిడిఏ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ భారతీయులందరూ అన్ని విధాల సమానమైన స్వాతంత్ర జాతి అనే అధునాతన ధర్మాన్ని ఆవిష్కరించిన గ్రంథం మన రాజ్యాంగం అని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసానికి, పాలనా విలువలకి ప్రతిరూపం మన రాజ్యాంగం అన్నారు. రాజ్యాంగం పట్ల ప్రజలు తమ బాధ్యతను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాజ్యాంగం ప్రజలకు హక్కులతో పాటు ప్రాథమిక బాధ్యతలను కూడా నిర్దేశిస్తుందన్నారు. రాజ్యాంగ దినోత్సవం ఒకరోజు వేడుకతో మిగిలిపోకుండా నిరంతరం మన మదిలో మెదిలేలా ఆలోచన చేయాలన్నారు. మనల్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే మార్గదర్శి మన రాజ్యాంగం అనే నిజాన్ని నెమరు వేసుకునే సందర్భం కావాలన్నారు. అయితే నేడు రాజ్యాంగం ప్రజల బతుకులకు ఆయుధం అన్న సత్యం మరుగున పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగం పాలక పార్టీల చేతుల్లో కీలుబొమ్మలాగా మారిపోయిందని విచారం వ్యక్తం చేశారు. రాజ్యాంగం జాతి మొత్తాన్ని ఒకే తాటి మీదకు తీసుకొచ్చే ఐక్యతారాగంలా ఉండేలా అందరం కంకణబద్ధులై నడుచుకోవాలని పిలుపునిచ్చారు.అప్పుడే రాజ్యాంగ దినోత్సవ వేడుకకు అర్థం ఉంటుందన్నారు. ఉప విద్యా శాఖ అధికారి రవి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజలకు



అవసరమైన హక్కులు విధులు,ఆదేశిక సూత్రాలను రూపొందించింది అన్నారు.ప్రజలకు వర్తించే విధులను కూడా అందరూ పాటిస్తూ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని కాపాడుతూ నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బాడిస రాము,ఐటీడీఏ ఏ ఎం ఓ కె.శిరమయ్య, ఐటీడీఏ మేనేజర్ టి. ప్రకాష్, వైటిసి మేనేజర్ ఇజ్రాయిల్ రాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ అలంకరణ



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

75 వ భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం పట్టణము నందుగల పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి అలంకరణ చేశారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పిల్లి రాంబాబు ,భరత్ కుమార్‌ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామచంద్రపురం బార్ అసోసియేషన్, ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సుందరంగా అలంకరణ చేసి తీర్చిదిద్దారు.ఈసందర్భంగా రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ రాజ్యాంగ పీఠికను చదువుతూ ఉండగా కార్యక్రమానికి విచ్చేసిన సభ్యులంతా ప్రమాణం చేసారు.

## డిసెంబర్ 13 జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయండి

### సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

వచ్చేనెల డిసెంబర్ 13 న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ కే.వెంకటేశ్వరరావు కోరారు.ఈమేరకు బుధవారం సాయంత్రం సబ్ కోర్టులో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. సివిల్ కేసులు ,రాజీ చేయదగ్గ క్రిమినల్ కేసులు, భార్య భర్తల వివాదాల కేసులు పరిష్కారం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ నిజాం శారద,, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.



నాగేశ్వరరావు నాయక్, ఏజిపి లకాని పద్మ కమల కుమారి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవెల్లి గోపాలరావు, కార్యదర్శి బొడ్డు వరాహ నరసింహమూర్తి, వైస్ ప్రెసిడెంట్ గోవర్ధన మల్లేశ్వరరావు, స్పోర్ట్స్ సెక్రటరీ సాదే నారాయణరావు, ట్రెజరర్ చింతపల్లి శ్రీనివాసు,మాజీ అధ్యక్షులు దోమలపాటి సత్యనారాయణ, మాజీఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ,, న్యాయవాదులు సూరంపూడి గంగాధరం, వెలగల నరేంద్ర కుమార్ రెడ్డి,కె.వి. సత్యవాణి,కటకం అబ్బురం, బండి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజలకు అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం దినోత్సవ కార్యక్రమమును బుధవారం రావులపాలెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా ఆర్ఐ నరేష్, ప్రిన్సిపాల్ జగదీష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క చిత్రపటమునకు నివాళులు అర్పించి, భారత రాజ్యాగం దేశ అభివృద్ధికి రాజ్యాంగం ఎంతో సహకరించిందని పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, జాతీయ సమైక్యతను రక్షించిదని తెలిపారు.



ప్రిన్సిపల్ పాఠశాల విద్యార్థులచే భారత రాజ్యాంగ ప్రవేశిక ను చదివించారు. ప్రైమరీ విభాగంలో సోషల్ వీక్ డే త్రీ ఇండియన్ కాన్స్టిట్యూషన్ డ్రైవ్ లో భాగంగా, రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్ నుండి రావులపాలెం సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జి జి .కుమారి, అకాడమిక్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జ్ వైఎస్ఎన్ మూర్తి, ప్రి ప్రైమరీ ఇంచార్జి రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కామి రెడ్డి నానికి రాష్ట్ర నేతల సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి–దెందులూరు



వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరు సునీల్ కుమార్ వైఎస్ఆర్సిపి యువజన విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షునిగా నియమితులైన రామిరెడ్డి నానిని తణుకు పార్టీ సమావేశంలో సత్కరించారు. పార్టీ యువజన విభాగం బలోపేతం నాయకులు, కార్యకర్తలు మధ్య సమన్వయం కృషి చేయాలని రాష్ట్ర నాయకులు సూచించారని కామిరెడ్డి నాని అన్నారు .

## భారత కరెన్సీ పై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

### –దెందులూరు జెడ్పీటిసి నిట్టా లీలా నవకాంతం

ప్రజా భూమి ప్రతినిధి–దెందులూరు



భారత కరెన్సీ పై భారతరత్న డాక్టర్ అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని రాజ్యాంగ ఫలాలు దేశంలో ప్రతి ఒక్కరికి అందాలని దెందులూరు జడ్పీటిసి నిట్టా లీలా నవకాంతం అన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఆమె భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ దేశం కోసం దేశ ప్రజలందరి హక్కులు పరిరక్షణ స్వేచ్ఛ స్వాతంత్రం అభివృద్ధి సంక్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేసి రూపొందించిన రాజ్యాంగం ఫలాలు ప్రతి ఒక్కరికి అందిన నాడే ఆయనకు ప్రతి ఒక్కరూ అర్పించే ఘన నివాళి అవుతుందని అన్నారు. చరిత్ర ఉన్నంతకాలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మేధస్సు స్ఫూర్తి ఘనకీర్తి నిలిచిపోతుందన్నారు.ద

## కొత్త పట్టిసీమ పంచాయితీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి – పోలవరం



పోలవరం మండలం కొత్త పట్టిసీమ పంచాయతీలో సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం పంచాయతీలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ముందుగా రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగం పునాదులు వేసిందన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి రాజ్యాంగం సమాన అవకాశాలు కల్పించిందన్నారు. సమ సమాజ స్థాపనకు బాటలు వేసి అన్ని వర్గాల వారికి స్వేచ్ఛ స్వతంత్రం, సమానత్వం కల్పించింది అని కొనియాడారు. రాజ్యాంగం ఆమోదించిన ఈరోజు నవంబర్ 26న ఘనంగా జరుపుకోవడం గర్వకారణంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ, కార్యదర్శి కోటా ప్రసాద్, మాజీ సొసైటీ అధ్యక్షులు, వైకాపా నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు వలవల వరలక్ష్మి, వలవల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## హాసన్ బాధలో ఘనంగా షష్టి మహోత్సవం

- రథం మీద పురవీధుల్లో తిరిగిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి.
- బారిగా తరలివచ్చిన జన సందోహం.
- భక్తులకు అన్న సమాధాన కార్యక్రమం ఏర్పాటు.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో షష్టి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఈసందర్భంగా ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించారు, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సామంచి సత్యనారాయణ మూర్తి రథోత్సవాన్ని



ప్రారంభించారు. చింతపల్లి వీరభద్రరావు చోడిశెట్టి వీరభద్రరావు, చక్కా చిన సోమరాజు వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం ఈఓ షష్టి మహోత్సవం కార్యక్రమాలను పర్యవేక్షించగా, ద్రాక్షారామ స్టేషన్ ఎస్ ఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు స్వామి వారిని దర్శించి గ్రామస్థులు అందరికీ షష్టి మహోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన సేవా రత్న కరాటం ప్రవీణ్

ప్రజాభూమిప్రతినిధి - అమలాపురం

రాజోలు పర్యటన నేపథ్యంలో స్తానిక రైతు కరాటం ప్రవీణ్ తెలియజేస్తూ ఉప్పుటేరు వల్ల రాజోలు నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో ఉన్న నష్టపోయిన కొబ్బరి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని. స్థానిక రైతు ఆంధ్ర సేవారత్న కరాటం ప్రవీణ్ కోరారు. గత ఎక్కువ ఏళ్లుగా పరిసర ప్రాంతాలలో తమకున్న భూములు కొబ్బరి చెట్లు మాడిపోయి. ఆర్థికంగా నష్టపోయామని ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉప్పుటేరు నిర్మూలనకు కృషి చేసి స్థానిక రైతులకు ఆర్థిక సహాయం అందజేయాలని. పర్యటనకు విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గంగమల్ల ఏసుబాబు, పెనుమాల ఏడుకొండలు, కాకులపాటి రాజేష్,బాలనాగ సూరజ్, తదితరులు పాల్గున్నారు ,



## శ్రీనివాసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో రాజ్యాంగా దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - కాట్రేనికోన



అమలాపురం సమీపంలో చెయ్యేరు నందు గల శ్రీనివాసాఅటాన మస్ ఇంజనీరింగ్ కళాశాలలో మై భారత్ కోనసీమ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కళా శాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డివిఎస్ఎస్ వర్మ మాట్లాడు తూ 2015 నవంబర్ 19న... కేంద్ర ప్రభుత్వం... నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ... గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ... 2015 అక్టోబర్ 11న ముంబైలో... సమానత్వ జ్ఞాపిక దగ్గర డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పునాది రాయి వేస్తూ... ఈ ప్రకటన చేశారు అని తెలి పారు. రాజ్యాంగ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడిగా వ్యవహరిం చారు అని. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషిం చారు అని పేద బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారు. తన జీవితాన్ని ధారపోశారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుంది. చిన్నప్పటి నుంచి అంబేద్కర్ ఎన్ని కష్టాలు పడ్డారో, కష్టపడి ఎలా చదువుకున్నారో... ఈ రోజుల్లో చాలామందికి తెలియదు. అందువల్ల ఆయన జీవితం లోని ముఖ్య ఘట్టాలను నవంబర్ 26న విద్యర్థులు, ప్రజలకు తెలిసేలా, కాలేజీలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తాయి అని ఈ సందర్భంగా ఓ చిన్న విషయాన్ని చర్చించుకుందాం... అంటూ అంబేద్కర్ కాలంలో... ఎవరైనా విదేశాలకు పడవల్లో వెళ్తే... ఆయన వారు తిరిగి వచ్చేటప్పుడు కొన్ని పుస్తకాలు తెమ్మని కోరేవారు. అలా విదేశాలకు వెళ్లకుండానే అక్కడి లైబ్రరీల్లోని ఎన్నో పుస్తకాల్ని చదివేశారు అంబేద్కర్. అంతలా ఆయఅధ్యాపకులు పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులకు ఎస్సే రైటింగ్ క్విజ్ కార్యక్రమాలను ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే సురేష్ బాబు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు పాలకవర్గ సభ్యులు సందీప్ మై భారత్ మెంబర్ కాశిన ఫణింద్ర, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నేత డి ఎన్ వి ప్రసాద్ విడుదల

### మాజీ ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి ,జడ్పీటిసి ,పార్టీ నేతల పరామర్శ





ప్రజాభూమి ప్రతినిధి - దెందులూరు

వైఎస్ఆర్సిపి సీనియర్ నేత పోతునూరు కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ డిఎన్ వి ప్రసాద్ (బజ్జి) బుధవారం జైలు నుంచి విడుదలయ్యారు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి ఫోన్లో పరామర్శించారు .ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పార్లమెంట్ డివిఆర్కే చౌదరి యువజన విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు కామిరెడ్డి నాని, దెందులూరు జడ్పీటిసి నిట్టా లీలానవకాంతం, ఏలూరు జడ్పీటిసి మండల సరస్వతి కొండలరావు, పోతునూరు గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్, (నాని) పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు జానంపేట బాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటి సుధాకర్, బల్ల విజయ్ కుమార్ పండు, కొవ్వలి కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మిన రాము, పోతునూరు ఎంపీటీసీ సున్నా నరేష్ పార్టీ నాయకులు మేడికొండ కృష్ణారావు, ఏసుబాబు, బత్రాజు సత్యనారాయణ, సున్నా ఫణి, బోను శివ, కుంచాడ పండు, బుద్ధ అర్జున ,రమేష్ ,మండల యువజన విభాగం అధ్యక్షులు గోరిపర్తి శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలు పరామర్శించారు.

## రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

### వైయస్ఆర్సీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నౌడు వెంకటరమణ




ప్రజాభూమి ప్రతినిధి - దెందులూరు

రాజ్యాంగ ఫలాలు దేశంలో ప్రతి ఒక్కరికి అందాలని వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నౌడు వెంకటరమణ అన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఆయన భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం దేశ ప్రజలందరి హక్కులు పరిరక్షణ స్వేచ్ఛ స్వాతంత్రం అభివృద్ధి సంక్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేసి రూపొందించిన రాజ్యాంగం ఫలాలు ప్రతి ఒక్కరికి అందిన నాడే ఆయనకు ప్రతి ఒక్కరూ అర్పించే ఘన నివాళి అవుతుందని వెంకటరమణ అన్నారు. చరిత్ర ఉన్నంతకాలం డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ మేధస్సు స్ఫూర్తి ఘనకీర్తి నిలిచిపో తుందన్నారు.

## బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాభూమి - బుట్టాయగూడెం



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం కళాశాలలో నిర్వహించిన ఈకార్యక్రమం లో ముందుగా రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం ప్రిన్సిపాల్ డా. మణీంద్రరావు విద్యార్థు లనుద్దేశించి ప్రసం గిస్తూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగం పునాదులు వేసింద న్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి రాజ్యాంగం సమాన అవకాశాలు కల్పిం చిందన్నారు. సమ సమాజ స్థాపనకు బాటలు వేసి అన్ని వర్గాల వారికి స్వేచ్ఛ స్వతంత్రం, సమానత్వం కల్పించింది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మర్రి వెంకటేశ్వరరావు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని డా. అంబేద్కర్ కి నివాళులర్పించారు.

## ఉన్నత విలువలు కల్గినదే మన భారత రాజ్యాగం

### ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని డిప్యూటీ కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ అన్నారు. 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ కమిషనర్ ఎన్ వి వి మాట్లాడుతూ దేశ పౌరులందరికీ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 న ఆమోదించబడిన సందర్భంగా అందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగమనేది ఒక దిక్సూచి లాంటిదని కుల మత లింగ ప్రాంత భాష వివక్ష లేకుండా దేశ పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు. అన్ని దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వందేళ్ల ముందు చూపుతో ఓ బలమైన రాజ్యాంగాన్ని రూపొందించారని వెల్లడించారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ వివరించారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రవేశికను అందరి చేత చదివించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎస్.ఈ. పి. వెంకట్రావు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్ డిసిపి కృష్ణారావు ఏసీపీ శ్రీధర్ డిపిఆర్ఓ శైలజ మేనేజర్ ఎస్ సీతారాం అకౌంటెంట్ రామశాస్త్రి తదితర అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## షష్టి ఉత్సవాలకు భారీ బందోబస్తు

### ముదినేపల్లి ప్రజా భూమి ప్రతినిధి : ఆలయంలో పరిశీలిస్తున్న ఎస్సై



ప్రజాభూమి ప్రతినిధి - ముదినేపల్లి

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా ముదినేపల్లి మండలం సింగరాయపాలెం గ్రామంలో జరగబోవు షష్టి బందోబస్తుకు ఈరోజు కైకలూరు రూరల్ సీఐ వి రవికుమార్ బందోబస్తుకు వచ్చిన పోలీస్ సిబ్బందికి మరియు మహిళా పోలీసులకు మరియు వాలంటీర్స్ గా పని చేయడానికి వచ్చిన విద్యార్థులకు బందోబస్తులో చేయవలసిన విధులను గురించి తెలుపుతూ మరియు వారికి నియమించిన బందోబస్తు ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి షష్టి ఉత్సవాలలో ఎటువంటి ఇబ్బందులు కలుగుకుండా,మరియు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా , ఎటువంటి దొంగతనాలు చదువుకుండా,తగు సూచనలు సలహాలు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో కైకలూరు రూరల్ సీఐ వి .రవికుమార్ ముదినేపల్లి ఎస్ఐ వి రామచంద్ర రావు మండవల్లి ఎస్ఐ సిహెచ్ రామచంద్ర రావు కైకలూరు ఎస్ఐ రాంబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి ఉత్సవాలకు వ్యాపారస్తులు సహకరించాలి



ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

ఆత్రేయపురం - ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఆత్రేయ పురం, ఉచ్చిలి కాలువ రేవు నందు గల పుత రేకుల షాపుల యజమానులతో తహశీల్దార్ టి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే సంక్రాంతి సంబరాలకు సంబందించి కాలువ రేవు నందు నిర్వహించు పడవల పోటీలకు పూతరేకుల షాపులవారు ట్రాఫిక్ , పరిశు భ్రత, స్వచ్ఛమైన నెయ్యి విషయంలో సహక రించవలసినదిగా తెలియజేసారు. వ్యాపార స్తులు తమ సహకారం ఉంటుందని, ఎటు వంటి ఇబ్బందులకు గాని, క్వాలిటీ విషయం లో రాజీ పడకుండా మంచి పూతరేకులు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో వెంకట రామన్, గ్రామ రెవెన్యూ అధికారులు పంచాయతి కార్యద ర్శులు పూతరేకుల షాపుల యజమానులు పాల్గొన్నారు.

## భారతదేశ పౌరులకు రక్షణగా నిలిచిన భారత రాజ్యాంగం



ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

సార్వభౌమ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా భారతదేశ పౌరులకు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం రక్షణగా నిలిచిం దని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రేచర్లపేట నందు నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ విగ్రహానికి కొండబాబు స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసిబుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొం డబాబు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య శక్తికి, దేశ ఐక్యతకు కవచమని, భారతదేశంలోని ప్రతి పౌరుని హక్కులను కాపాడే గ్రంథం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమని, దేశ ప్రజలకు న్యాయం స్వేచ్ఛ సమానత్వం అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం1949 నవంబర్ 26 తేది న ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాబత్తుల అప్పారావు బూరిగ ఆశీర్వాదం ఎండీ ఖాన్ అంబటి చిన్న పలివెల రవి అనంత కుమార్ బంగారు సత్యనారాయణ బుంగా నాగరాజు దౌర్ల చిట్టిబాబు కోలా ఎల్లారావు బొడ్డుపల్లి నాని వరప్రసాద్ బత్తిన ఉమా సాదే సత్తిబాబు, లిఖితపూడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో ఎంపీ హరీష్ మాధుర్

### కొత్తపేట డీఎస్పీ మురళి మోహన్ కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరైన ఎంపీ హరీష్ బాలయోగి



ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

రావులపాలెం - డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం సీఆర్సీ ఫంక్షన్ హాల్లో జరిగిన కొత్తపేట డీఎస్పీ సుంకర మురళి మోహన్ కుమార్తె నిశ్చితార్థ వేడుకకు అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు కేవి సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.


## ఉప్పలగుప్తంలో కోటి సంతకాల సేకరణలో సర్పంచ్ కడిమి చిన్నవరాజు

ప్రజాభూమిప్రతినిధి - ఉప్పలగుప్తం



ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (మధురపెట) గ్రామంలో స్థానిక సర్పంచుల సమైక్య అధ్యక్షుడు సర్పంచ్ కడిమి చిన్నవ రాజు మొసలి శ్రీను ( ఎమ్మెస్సార్ ) మొసలి శ్రీనివాస్ (వైయస్ ) మధుర రాజు ధోనిపాటి చిరంజీవి పండు రాజు. యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు,

## ఘనంగా జగన్మోహినికేశవ స్వామి ఆలయ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

ఆత్రేయపురం - ర్యాలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి వీర విధేయులు, మొదటి నుండి పార్టీ కి వెన్నెముకగా ఉంటూ, పార్టీ అధికారానికి రావడానికి తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేసిన, ఎమ్మెల్యే బండారు ముఖ్య అనుచరుడు, ర్యాలి గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ మెర్ల నాగయ్య జన్మదిన వేడుకలు పాలింగి రవిచంద్ర (విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్. కొత్తపేట సబ్ డివిజన్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రధానోపాధ్యాయులును సన్మానించిన సమనస శాస్త్రవేత్తలు

ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వన్నె చింతలపూడి సమనస నందు పాఠశాల ప్రధానోపాధ్యా యులు గుబ్బల నాగ సత్య నారాయణని మరి యు పదవ తరగతి విద్యార్థు లైన ఉంద్రా జవరపు భవ్యశ్రీ జ్యోత్స్న, సోరపల్లి శశివదన లను పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. వీరు ఈనెల 18 నుండి 23 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ లో జరిగిన 52వ రాష్ట్రీయ బాలల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025లో మన ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం తరుపున పాల్గొని, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి క్రీడాకారులను అభినందిం చారు, ఈ ఎగ్జిబిషన్లో భారతదేశంలో వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన సుమారుగా 267 ప్రాజె క్టులలో ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్లిన మల్టీపర్పస్ సైకిల్ మిల్ అక్కడ ప్రభు త్వ అధికారులు, సైంటిస్టుల, రాజకీయ నాయకుల అభిమానా న్ని పొంది వారిచే మన్ననలు పొం దిన సందర్భంగా ఈ టీముకు పాఠశాల మరియు విద్యా కమిటీ తాజా మాజీలు వీరిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమ మున కు పాఠశాల కమిటీ చైర్మన్ ఎలిపే ముత్యాల బాబు అధ్యక్షత వహించగా పాఠ శాల మాజీ చైర్మన్ కుంచే వెంకట పాల్గొన్నారు.

# రైతుల పరిస్థితి చూస్తే కడుపు తరుక్కుపోతుంది

**రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వంరైతులను నిట్టనిలువునా ముంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం రైతుల మీద చంద్రబాబు నాయుడుకు చిత్తశుద్ధి లేదు**

**పంట కొనుగోళ్ల కోసం 7740 కోట్లు ఖర్చు చేశాం**

**18 నెలల కాలంలో 16 విపత్తులు వచ్చాయి**

**బ్రాహ్మణపల్లి లో అరటి పంటను పరిశీలించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్**

ప్రజాభూమి,పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటనలో భాగంగా రెండవ రోజు బుధవారం బ్రాహ్మణపల్లి గ్రామ సమీ పంలోని అరటి తోటలను రైతులతో, నాయకులతో, కలసి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూపంటల కొనుగోళ్ల కోసం వైకాపా ప్రభుత్వంలో7740 కోట్లు అక్షరాల, కోవిడ్ సమయంలో కూడా రైతులు రైతులు వదిలేయకుం డా ఆదుకున్న ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అన్నా రు. గత ప్రభుత్వంలో దాదాపుటను 25 వేల రూపా యలు అరటికాయలు పలికే ఉన్నారు. 2000 రూపాయలు కడిగే నాధుడే కరువయ్యారని ఆయ న అన్నారు. రైతులు పండించిన పంట చెట్ల పైననే మాగి కుళ్ళిపోతున్నాయన్నారు. అయినా కూడా ఈ ప్రభుత్వానికి రైతుల మీద కనికరం లేదన్నారు. గత ప్రభుత్వంలో అరటికాయల కోసం ప్రత్యేక రైళ్లను నడిపే వాళ్ళమన్నారు. అనంతపురం నుండి ఢిల్లీకి, 2020లో ఎక్స్పోర్ట్ అరటి పండించే అవార్డు అందుకున్నామన్నారు. ఈరోజు రైతుల పరిస్థితి చూస్తే కడుపు తరుక్కుపోతుందన్నారు. చంద్రబా బు నాయుడు హయంలో ఇలాంటి దారుణమైన పరిస్థితులు చూడాల్సి వచ్చింది అన్నారు. రైతుల ను దగా చేస్తున్న ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వ మన్నారు. చంద్రబాబు నాయుడుకు రైతుల పైన చిత్తశుద్ధి లేదన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో పంటల కొనుగోళ్ల కోసం 7740 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. కోవిడ్ సమయం లో కూడా రైతులను ఆదుకున్న ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వంలో అరటికాయ లు టన్ను 25 వేల రూపాయలు పలికేవని. ఇప్పుడు కనీసం 2,000 రూపాయలు అన్న కూడా తీసుకునే వ్యాపారస్తుదే కరవయ్యాలన్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారి వంక చూడడమే లేదన్నారు. ప్రభుత్వ గత ప్రభుత్వంలో అరటి చీని కోసం ప్రత్యేక రైళ్లను అనంతపురం నుండి ఢిల్లీ వరకు నడిపేవారుమన్నారు. పులివెం దుల బ్రాహ్మణ పల్లె గ్రామ సమీపంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మించినప్పటికీ కరెంటు బిల్లులు ఎక్కువ అవుతా యని ఈ ప్రభుత్వం వాటిని వాడకపోవడం చాలా దారుణం అన్నారు. 2020, 2022లో ప్రభుత్వంలో అరటికాయలు ఎక్స్పోర్ట్ అందించడంలో సెంట్రల్ గవర్నమెంట్ నుండి అవార్డు కూడా తీసుకోవడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు హయంలో ఇలాంటి దారుణమైన పరిస్థితులు చూడాల్సింది పరిస్థితి నెలకొందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఓ పక్క చీనీ రైతులు చీని కాయలకు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోపక్క పండించిన ఉల్లి పంటకు కనీసం గిట్టుబాటు ధర కూడా లేకపోవ డంతో రైతులు పొలాల్లోనే ఎర్రగడ్డలను అలానే వదిలేయడం, కొంతమంది రైతులు మేకలకు వదిలివేయడం, మరి కొంతమంది రైతులు అలాగే ట్రాక్టర్లతో సేధాలు చేయడం జరుగుతుందన్నారు. ఇవన్నీ చూస్తున్నా కానీ ప్రభుత్వానికి చీమకుట్టి నట్టు కూడా లేదన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఇంత దయనీయంగా ఉన్నా కూడా చంద్రబాబు నాయుడు రైతుల గురించి పట్టించుకోకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఉన్న అరటి ధరలు ఈ ప్రభుత్వంలో ఎందుకు లేవని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు కనీసం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారు అన్నారు. కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలో 16 విపత్తులు వచ్చాయన్నారు. రైతులు లక్షలు పెట్టుబడి పెట్టి పంట పండిస్తే కోతకొచ్చే సమయానికి గిట్టుబాటులో ధర లేకపో వడంతో చాలామంది రైతులు అప్పులపాలై అప్పులు కట్టలేక మరణించడం కూడా జరిగింద న్నారు. రాష్ట్రంలో ఇన్ని జరుగుతున్నా కూడా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన ట్లు వ్యవహరిస్తున్నదని ఆయన అన్నారు. కనీసం రైతులకు ఇన్సూరెన్స్ కనిపించడంలో కూడా ప్రభు త్వం విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎరువులు విత్తనాలు సకాలంలో అందించలే కపోయింది అన్నారు. గత ప్రభుత్వంలో ఆర్బికే కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు విత్తనాలు అందించడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం లో రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయనీయం గా మారిందన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు కళ్ళు తెరిచి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎస్వి సతీష్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి, బలరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, గ్రామ ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి

### - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

ప్రజాభూమి, వేంపల్లె



ప్రతి విద్యార్థి భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. బుధవారం ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమార స్వామి గుప్తా మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం నవంబర్ 26న సంవిధాన్ దివస్ గా జరుపుకుంటారన్నారు. ప్రజాస్వామ్యానికి బలమైన పునాది దేశ రాజ్యాంగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ డా.రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, అధికారులు రత్నకుమారి, కోటేశ్వరి, గోవర్ధన్, తిరుపతిరెడ్డి, సుబ్బరాయుడు, కళ్యాణ్ చక్రవర్తి, వార్డెన్ విమల, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ యు-14 బాలుర హాకీ జాతీయ జట్టుకు ఎంపికైన జగన్మోహన్



ప్రజాభూమి,పులివెందుల

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలుర హాకీ జట్టుకు పులివెందుల కు చెందిన సి.జగన్ మోహన్ ఎంపికయ్యారు. తిరుపతి జిల్లా చంద్రగిరి లో ఈ నెల 22 నుండి 25 వరకు జరిగిన స్టేట్ హాకీ ఛాంపి యన్షిప్ లో కడప డిస్ట్రిక్ట్ తరుపున పులివెందుల నుండి సి. జగన్ మోహన్ పాల్గొని ప్రతిభ చూపి విన్నర్ గా నిలిచారు . అక్కడ జరిగిన పోటీలలో అద్భుతమైన ఆటను కనపరచి జగన్ మోహన్ , నేషనల్స్ కు ఎంపికయ్యారు. డిసెంబర్ 22 నుండి 27 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్ లో జరగబోయే నేషనల్ హాకీ పోటీలల్లో జగన్మోహన్ పాల్గొననున్నారు. ప్రతిభ చూపిన జగన్ మోహన్ ను స్వామి వివేకానంద స్కూల్ డైరెక్టర్, ఎన్. సాయి చరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్, సి. వెంకట రమణ రెడ్డి, పి.ఈ.టి. గణేష్ సిబ్బంది అభినందించారు.

## ఆమ్ఆద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం



ప్రజాభూమి, వేంపల్లె

ఆమ్ఆద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, కో కన్వీనర్ దాదాపీర్ లు అన్నారు. బుధవారం స్థానిక పులివెందుల రోడ్డులో పార్టీ సభ్యులతో కలిసి వేడుక చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆమ్ఆద్మీ పార్టీ సామాన్య వ్యక్తుల పార్టీ అని, 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు వెల్లడించారు. అలాగే భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం అని అన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత కలిగినది మన రాజ్యాంగం, నేడు రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందన్నారు. ఆర్థిక సామాజిక, రాజకీయ రుగ్మతలను రాజ్యాంగం తొలగించిందని, అయితే అంబేద్కర్ ఆశయాలను పాలకులు కాల రాస్తోన్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆమ్ఆద్మీ పార్టీ సభ్యులు పీరుబాషా, ఖదీర్, అల్లాబకష్, గౌస్, బాబ్జీ, అహ్మద్, రఫీ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### - పంచాయతీ రాజ్ డీఈ సుధాకర్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



సిసి రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పంచాయతీ రాజ్ డీఈ సుధాకర్ రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్ కి ఆదేశించారు. బుధవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జడ్పీ నిధుల కింద రూ. 10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రోడ్డు వ్యవస్థ అధ్వానంగా తయారై ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, సిసి రోడ్డు నిర్మాణం పూర్తైతే ఆ ఇబ్బందులు తొలగిపోతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికీ పదవీ విరమణ తప్పదు

### - పదవి విరమణ కార్యక్రమంలో తులసిరెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

ప్రభుత్వ ఉద్యోగికీ పదవి విరమణ తప్పదని మాజీ రాజ్యసభ సభ్యుడు డా.ఎన్.తులసి రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం శివమునెమ్మ పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దాదాపు 42 ఏళ్ల పాటు ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయురాలుగా విద్యా రంగానికి శివమునెమ్మ ఎంతో సేవా చేశారన్నారు. పదవి విరమణ అనంతరం తన శేష జీవితాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని తులసి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు వల్లెపు బాబ్జీ, టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, ఎస్టీయూఏపీ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధవృద్ధులకు అల్పాహారం

### - కేక్ కటింగ్, స్వీట్లు, పండ్లు పంపిణీ

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు వైసిపి మండల కార్యద ర్శులు పోలేపల్లి గణేష్, కమతం రాజా లు వెల్లడించారు. బుధవారం స్థానిక జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలాభివృద్ధికీ, ప్రజా సమస్యల పరిష్కారానికి జడ్పీటీసీ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. నిత్యం ప్రజాసేవే లక్ష్యంగా ముందుకెళ్లి, ప్రజాధినేతగా పేరు ప్రఖ్యాతలను సొంతం చేసుకున్నట్లు తెలిపారు. నిండు నూరేండ్లు సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు భారతీ, కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామాంజనేయరెడ్డి, ఈశ్వర్, మధు, ముత్యాల అంజీ తదితరులు పాల్గొన్నారు.



## విద్య ,ఐటీ శాఖ మంత్రిని కలసిన పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల టౌన్



విద్య , ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ను కడప పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి బుధవారం కలిశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం లోని సొంత మండలమైన వేముల మండల అభివృద్ధికి సంబంధించి పలు విషయాల మీద , జూనియర్ కాలేజీ ,ఐటిఐ కాలేజీలో సౌకర్యాలు అభివృద్ధి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాల గురించి ఆయనకు వివరించారు.

అదేవిధంగా వెటర్నటి హాస్పిటల్ అభివృద్ధికి సంబంధించిన విషయాలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా వేముల మండలంలో పలు గ్రామాలలో అత్యధికంగా ముస్లింలు ఉన్నారు కాబట్టి వారికి న్యాయం చేసే విధంగా వేముల మండలం ముస్లిం సోదరుల కోరిక మేరకు షాది ఖానా నిర్మించిఇవ్వాలని ఆయనను కోరినట్లు తెలిపారు. ఇందుకు లోకేష్ బాబు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. అదేవిధం గా ప్రభుత్వానికి కొంతమంది అధికారులు చెడ్డ పేరు తేస్తున్నారని చెప్పడంతో లోకేష్ బాబు సంబంధిత అధికారుల పై విచారణ జరిపి అటువం టి అధికారుల మీద చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## “చలి పెరుగుతోంది..జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం దగ్గర్లోనే!”



చలికాలంలో ఆరోగ్య రక్షణ:డాక్టర్ అరిఫుల్లా సూచనలు

ప్రజాభూమి తొండూరు:

దేశవ్యాప్తంగా చలికాలం తీవ్రత రోజురోజుకూ పెరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ అరిఫుల్లా హెచ్చరించారు. బుధవారం స్థానిక పీహెచ్సీలో విలేకరులతో మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా పగటి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయని తెలిపారు. ఉదయం సుమారు 8 గంటల వరకు పొగమంచు కమ్ముకున్నట్లే ఉండటం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం మరింత పెరుగు తుందని పేర్కొన్నారు.వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు చలికాలంలో ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత వరకు బయటకు వెళ్లడాన్ని తగ్గించుకోవాలని, చిన్న చిన్న అసౌకర్యాలైనా వెంటనే వైద్యుడిని సంప్రదించాలని ఆయన కోరారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణపాయం కూడా సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.టైఫాయిడ్, డెంగీ, చికెన్గున్యా, మలేరియా వంటి వ్యాధులు ఈ కాలంలో విస్తరించే అవకాశమున్నందున తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని డాక్టర్ అరిఫుల్లా సూచించారు.

## దేశ ఐక్యతకు పునాది భారత రాజ్యాంగం

### - అధ్యాపకుడు డా.బాలగొండ గంగాధర్



ప్రజాభూమి, వేంపల్లె

దేశ ఐక్యతకు పునాది భారత రాజ్యాంగం అని స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం అధ్యాపకుడు డా.బాలగొండ గంగాధర్ అన్నారు. బుధవారం కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్. నాగేంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనుభవిస్తూ సమాజంలో ఆలోచనలు కలిగేలా మార్గదర్శకులు కావాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పై విధ్యార్థులకు అవగాహన

### - ప్రిన్సిపాల్ నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె



హెచ్ఐవి ఎయిడ్స్ పై విధ్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర వెల్లడించారు. బుధవారం కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హాజరై మాట్లాడుతూ హెచ్ఐవి ఎలా వ్యాపించి ఎయిడ్స్ గా మారుతుందో వివరించారు. అలాగే హెచ్ఐవి రాకుండా ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, సోకినంతరం చేపట్టాల్సిన వాటిపై ఏఎన్ఎం దేవి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా.సుధాకర్, అధ్యాపకులు డా.ఓబుల్ రెడ్డి, రామకృష్ణ, షఫివుద్దీన్, కళాశాల పీడీ తేజేంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ దూదేకుల విభాగం జిల్లా అధ్యక్షులు గా సుంకేసుల బాదుల్లా కు అవకాశం కల్పించాలి

ప్రజాభూమి,పులివెందుల టౌన్



వైకాపా దూదేకుల జిల్లా అధ్యక్ష లుగా సుంకేసుల బాదుల్లాకు అవకాశం కల్పించాలని దూదేకుల సంఘ నాయకులు కోరారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో దూదేకుల పొలిటికల్ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ వైస్సార్సీపీ నాయకులు సరితాల ఫకృద్దీన్ మాట్లాడుతూరాష్ట్రంలో దూదేకుల కు వైస్సార్సీపీ లో ప్రత్యేకంగా ఒక సెల్ ( విభాగం ) ఏర్పాటు చేసి గుర్తింపు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డి కి ,ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి కి, సంఘం తరుపు ప్రత్యేక కృతజ్ఞత లు తెలియజేస్తున్నామన్నారు. కడప జిల్లా వైస్సా ర్సీపీ దూదేకుల విభాగం అధ్యక్షులు గా కడప సుంకేసుల బాదుల్లా కు ఇవ్వాలనిఆయన కోరారు. బాదుల్లా గత 20 సం లనుండి దూదేకుల సంఘా నికి ఎనలేని సేవ చేశారన్నారు.అంతేకాకుండ వైస్సార్సీపీ కి 8 సం లనుండి కష్టపడి అన్ని నియోజకవర్గలలో పార్టీ కోసం పని చేశారన్నారు. మా కులస్తులలో చైతన్యం నింపి వైస్సార్సీపీ వైపు వచ్చే విధంగా పని చేస్తున్నా బాదుల్లా కు కడప జిల్లా వైస్సార్సీపీ దూదేకుల విభాగం గా అధ్యక్షులు గా నియమించాలని వైస్సార్సీపీ జిల్లా పి.రవీంద్ర నాథ్ రెడ్డి కి,ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలోజిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట బాబు, గంగులు, టైలర్ సంఘం అధ్యక్షుడు బాదుల్లా, లింగాల నభీ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - ఎంపీటీసీల మధ్య కేక్ కటింగ్

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె మండలం జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఎంపీటీసీ దంపతులు పద్మా జయలక్ష్మి, రాజ్ కుమార్ లు వెల్లడించారు. బుధవారం స్థా నిక ఎంపిడిఓ సభాభవనంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ లు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి అహర్నిశలు మండలాభివృద్ధికీ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారన్నారు. నిండు నూరేండ్లు సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, మెహతాబ్, మాజీ ఎంపీటీసీ హబిబుల్లా, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను వాడపల్లి రావాలని ఆహ్వానం



**ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వాడపల్లి స్వామి వారి చిత్రపటంతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు.**

**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**

ఆత్రేయపురం – రాజోలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ శివకోడు హెలిప్యాడ్‌కు చేరుకోగా, కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆయనను ప్రత్యేకంగా కలిసి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటంతో పాటు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి ఆహ్వానించామని, త్వరలో వస్తానని ఉపముఖ్యమంత్రి తెలిపినట్లు ఎమ్మెల్యే బండారు తెలిపారు.

## అమలాపురంలో 77వ రాజ్యాంగ దినోత్సవం

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి ,**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మద్దాలవారిపేట (14 వార్డు కౌన్సిలర్ ) నాగరపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 77వ రాజ్యాంగ దినోత్సవ%శీ% ఘనంగా జరిగిందని తెలిపారు. కౌన్సిలర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో అతి గొప్ప రాజ్యాంగం అనదే అని 77 ఏలుగా ఎన్నో రాజకీయ సంక్షోభాలను తట్టుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత ప్రతిష్టను సముచితంగా నిలిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొలపర్తి వెంకటేశ్వరరావు గూటం సాయి, మాకే వెంకటేశ్వరరావు అశోక్.మాకే సిద్దు. గంటి బాబ్జి కాట్రూ మహేష్. కంది కట్ల రమణ.వరసాల అంబెద్కర్. జేడీ. తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో రాష్ట్రాభివృద్ధి




**జిల్లాకు అదనంగా 100 కోట్లు ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ హరీష్ బాలయోగి ,**

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి ,**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రాన్ని అభివృద్ధికి బాటలు వేసినట్టు అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడితే ఇప్పుడు పల్లె పండుగ 2.0 తో మరింత అభివృద్ధి చెందనుందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజోలు ప్రారంభించిన పల్లె పండుగ 2.0 తో అభివృద్ధి మరింత వేగం పెరుగుతుందన్నారు. ఈ 2.0 లో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు అదనంగా 100 కోట్లతో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని, జిల్లాకు అదనపు నిధులు ప్రకటించిన పవన్ కళ్యాణ్ కు ఎంపీ హరీష్ బాలయోగి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవాల్లో పాల్గొన్న ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**ప్రజా భూమి ప్రతినిధి శంఖవరం**



శంఖవరంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి షష్టి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దివ్యాశీస్సులు కోరుకుంటున్నానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.ఈ మహోత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతి ఒక్కరు భాద్యత గుత్తెరిగి ఉండాలి.

**ఏలేశ్వరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత**

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



ఏలేశ్వరం నందు భారత రాజ్యాంగ దినోత్సవం ను ఎన్ఎస్ఎస్ డిపార్ట్మెంట్ ఒఫ్ పోలిటికల్ సైన్స్ ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత అద్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు భారత రాజ్యాంగం అనేది భారతదేశ అత్యున్నత చట్టమని , ఇది దేశ పరి పాలన, ప్రభుత్వ వ్యవస్థ, ప్రాథమిక హక్కులు, బాధ్యతలు మొదలైన వాటిని నిర్దేశిస్తుందని . ఇది ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమని అన్నారు. ఇందులో 25 భాగాలు, 448 ఆర్టికల్స్, మరియు 12 షెడ్యూల్‌లు ఉన్నాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ దీనిని రూపొందించిందని, ఇది 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని, భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులతో పాటుగా భాద్యతలు కూడా సక్రమంగా నిర్వహించాలని కోరారు అన్ని వర్గాల ప్రజలకు శ్రీరామ రక్ష భారత రాజ్యాంగమని విద్యార్థులు చట్టాలు, ఆర్టికల్స్ పై అవగాహన కలిగి ఉండాలని, భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డా. బి .ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు రాజ్యాంగ పై క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ భారత రాజ్యాంగాన్ని ప్రతి విద్యార్థి గుత్తిరికి వ్యవహరించాలన్నారు. అనంతరం రాజ్యాంగ ప్రతిజ్ఞ విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమమలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ పోలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ అద్యాపకులు డా. శివప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు ఇతర అద్యపకులు వి రామ రావు , క. సురేశ్. వీరభద్ర రావు, ఎస్కే మదీనా, శ్రీ లక్ష్మి , కె బంగార్రాజు, మేరి రొసిలిన పుష్పా సతీశ్ మరియు అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ ధర్మ రాజు దివ్య,రామలక్ష్మి కమల కళావతి పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పలగుప్తంలో మోటూరి నూతన గృహప్రవేశ వేడుకలు ,

**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తంలో మోటూరి వారి నూతన గృహ ప్రవేశ వేడుకకు హాజరై, శుభా కాంక్షలు తెలియ జేసిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ , అమలాపురం అసెంబ్లీ కో–ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ ,ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి (పార్లమెంటరీ ) ఒంటెద్దు వెంకయ్య నాయుడు, కార్యదర్శి పొగాకు శ్రీను ,జూన్నూరి వెంకటేశ్వ రరావు సర్పంచ్ కడిమి చిన్నవరాజుజెడ్పీటీసీ కొనుకు గౌతమి ఎంపీపీ ఇళ్ల శేషారావు కొనుకు బాపూజీ తిక్క ప్రసాద్ కుడుపూడి బాబు కుడుపూడి భాగ్యలక్ష్మి అంబికా శ్రీను వంగ గిరిజా తదితరులు పాల్గొన్నారు.

## కుంజ శ్రీను పై జరిగిన దాడిని ఖండించిన ఆదివాసీ గిరిజన సంఘం

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**




ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కుంజ శ్రీను పై జరిగిన దాడిని, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, క్వారీ విషయమై గత కొంత కాలంగా వివాదం నెలకొని ఉందని అట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటివరకు అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోవడం దారుణమని, దీనిని ఆసరాగా చేసుకున్నటువంటి గుత్తేదారులు అక్రమాలను ప్రశ్నిస్తున్నటువంటి ఆదివాసి నాయకుని పై దాడికి ప్లాన్ చేసి ఆదివాసీలనే దాడి చేయించే విధంగా చేసి భయ భ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని అన్నారు. ఫిఫ్త్ మరియు సిక్స్త్ షెడ్యూల్ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆదివాసి చట్టాలను అధికారులే తుంగలో తొక్కి చర్యలు తీసుకోకుండా ఉండడం వల్లే నేడు ఆ గ్రామంలో గొడవలు సృష్టించబడుతున్నాయని, తక్షణమే అధికారులు స్పందించి క్వారీ అక్రమాల విషయంపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్య పరిష్కరించ వలసినటువంటి అధికారుల ఉదాసీన వైఖరి వల్లనే నేడు సమస్యలు వస్తున్నాయని వెంటనే దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, దాడి చేసినటువంటి వారిని కఠినంగా శిక్షించాలని పత్రికా ప్రకటనలో కోరారు. ఈకార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్, పునెం. ప్రదీప్ కుమార్, బాబు బోరయ్య, పులి.బోజ్జి, మొట్టు, రాజయ్య, పోడియం శ్రీరామ్ మూర్తి, పూసం రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## కుండలేశ్వర స్వామికి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సతీమణి ప్రత్యేక పూజలు

**కాట్రేనికోన, ప్రజా భూమి ప్రతినిధి**



కాట్రేనికోన మండల పరిధిలో కుండలే శ్వరంలో పార్వతీ సమేత కుండలేశ్వర స్వామి ఆలయంలో నరసాపురం ఎంపీ కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ సతీమణి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ మర్యాదలతో దేవస్థానం ఈఓ సూర్య వెంకట దుర్గా అధర్వంలో ప్రధాన అర్చకులు కామేశ్వర రావు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ ఉన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవం

**. ప్రజాభూమి ప్రతినిధి. పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో షష్ఠి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా తాటిపర్తి ఆలయం పురోహితులు ఆకుండి ప్రభాకర్ శాస్త్రి ఉదయం నుండి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు పురోహితులు ఆకొండి ప్రభాకర్ శాస్త్రి మాట్లాడుతూ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారు మహిమగల శక్తివంతులు అని ఒక నమ్మకం ముందు రోజు రాత్రి నుంచి మహిళలు గుడిలో ఒక రాత్రి నిద్ర చేసినట్టయితే పిల్లలు లేని వాళ్ళకి సంవత్సరం తిరక్కుండగానే పిల్లలు పుడతారని నమ్ముతారు భక్తులు .అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించారు, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం షష్ఠి మహోత్సవం కార్యక్రమాలను సీ.ఏ. శ్రీనివాస్ ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ స్వామి వారిని దర్శించి గ్రామస్థులు అందరికీ షష్ఠి మహోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.


## శ్రీనివాసాఅటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో రాజ్యంగా దినోత్సవ వేడుకలు



**కాట్రేనికోన ప్రజా భూమి ప్రతినిధి**

అమలాపురం సమీపం లో చెయ్యేరు నందు గల శ్రీనివాసాఅటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో మై భారత్ కోనసీమ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డివిఎన్ఎస్ వర్మ మాట్లాడుతూ 2015 నవంబర్ 19న... కేంద్ర ప్రభుత్వం... నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ... గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ... 2015 అక్టోబర్ 11న ముంబైలో... సమానత్వ జ్ఞాపిక దగ్గర డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పునాది రాయి వేస్తూ... ఈ ప్రకటన చేశారు అని తెలిపారు రాజ్యాంగ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడిగా వ్యవహరించారు అని. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారు అని పేద బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారు. తన జీవితాన్ని ధారపోశారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుంది. చిన్నప్పటి నుంచి అంబేద్కర్ ఎన్ని కష్టాలు పడ్డారో, కష్టపడి ఎలా చదువుకున్నారో... ఈ రోజుల్లో చాలా మందికి తెలియదు. అందువల్ల ఆయన జీవితంలోని ముఖ్య ఘట్టాలను నవంబర్ 26న విద్యర్థులు, ప్రజలకు తెలిసేలా , కాలేజీలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తాయి అని ఈ సందర్భంగా ఓ చిన్న విషయాన్ని చర్చించుకుందాం... అంటూ అంబేద్కర్ కాలంలో... ఎవరైనా విదేశాలకు పడవల్లో వెళ్తే... ఆయన వారు తిరిగి వచ్చేటప్పుడు కొన్ని పుస్తకాలు తెమ్మని కోరేవారు. అలా విదేశాలకు వెళ్లకుండానే అక్కడి లైబ్రరీల్లోని ఎన్నో పుస్తకాల్ని చదివేశారు అంబేద్కర్. అంతలా ఆయఅధ్యాపకులు పాల్గొన్నారున పట్టుపట్టి చదువుకున్నారు. అందుకే రాజ్యాంగ నిర్మాతగా ఆయనే సరైన వారు అని అంతా భావించారు. ఇలాంటి ఎన్నో ప్రేరణాత్మక ఘటనలు ఆయన జీవితంలో ఉన్నాయి.అని తెలపారు ఆపే రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులకు ఎస్సే రైటింగ్ క్విజ్ కార్యక్రమాలను ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే సురేష్ బాబు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు పాలకవర్గ సభ్యులు సందీప్ మై భారత్ మెంబర్ కాశిన ఫణింద్ర, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**

మండల కేంద్రం రేకపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసినందుకు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్ణాంధ్ర నిర్మాత భావితరాలకు దిక్సూచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ ఇదే రేఖపల్లి గ్రామంలో పోలవరం నిర్వాసితులకు న్యాయం జరగాలంటే గిరిజనులకు అందుబాటులో ఉండే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ప్రకటిస్తానని చెప్పిన మాట ప్రకారం నెరవేర్చినందుకు మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని, ముమ్మాటికి మంచి ప్రభుత్వం ఇది మన ప్రభుత్వం అనే విధంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతుందని బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ అభివృద్ధి సమపాలల్లో అందించుతున్నటువంటి ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మరొక్కసారి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, ఎంపీటీసీ వాళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, లక్ష్మణ్, సుబ్బారావు, శివ, ముత్యాల భాను, అచ్చిరాజు, పులి సాహెబ్, కోట్ల శ్రీను, ముత్యాల చంద్రశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



ఏలేశ్వరంలో గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ చంద్ర శారద ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి మండల విద్యా శాఖ అధికారి బి.అబ్బాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్రా ప్రదేశ్ ప్రభుత్వం ప్రదర్శించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని కళాశాల అధ్యాపకులతో కలిసి విద్యార్థినులు వీక్షించారు. అనంతరం వ్యాస రచన ఉపన్యాస చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథుల చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థుల చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా మాట్లాడిన యం ఈ ఓ బి. అబ్బాయి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి హృదయమని విద్యార్థులు అందులోని హక్కులు బాధ్యతలు తెలుసుకొని మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శారద మాట్లాడుతూరాజ్యాంగం అందించే సమానత్వం స్వేచ్ఛ న్యాయం వంటి విలువలు ప్రతి విద్యార్థి ఆచరణలో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు పై గోతులను పూడ్చిన జన సైనికులు

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



మండల పరిధిలోని చిన్నమట్టపల్లి గ్రామంలో శిరమయ్య గుంపుకు వెళ్లే రోడ్డు చాలా దారునమైన గోతులు పడి ఉండటంతో తిరిగే వాహనాలకు, గ్రామ ప్రజలందరికి చాలా ఇబ్బందిగా ఉండటంతో ఈ సందర్భంగా సేవ దృక్పధంతో గ్రామంలో ఉన్న జనసేన పార్టీ, జనసైనికులు కారం సత్తిబాబు తన సోదరుడు కారం నాగేంద్ర తో పాటు హోటల్లో మట్టి పోసి తాత్కాలిక మరమ్మత్తు చేయడం జరిగింది. ఈ విషయం పై గ్రామస్తులు, మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ వారిని అభినందించారు. అలాగే మండలం లోని రోడ్డు నిర్మాణం, మరమ్మత్తులకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ద్రుష్టికి, తీసుకువెళ్తామని తెలియ జేశారు.

## కోటిన్నర రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తుల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**



అమలాపురం నుండి చల్లపల్లి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతులు పనులను బుధవారం సవరప్పాలెం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఎస్ యానం బీచ్ లో జనవరిలో జరిగే సంక్రాంతి సంబరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సుమారు కోటిన్నర రూపాయలతో రోడ్డు మరమ్మతులు చేయించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం రూరల్ టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయి బాబు,నడింపల్లి ఉదయబాబు, ఏరుబండి వెంకటేశ్వరరావు, సత్తి శ్రీను, సత్తి అనిల్,సత్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు ,

## అగ్ని బాధిత కుటుంబాలకు రేకులు ఐరన్ పైపులు వితరణ

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**




మండలంలోని సీతంపేట గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇళ్లు పూర్తిగా దగ్ధమై బాధితులు కట్టుబట్టలతో రోడ్డున పడ్డ విషయం తెలుసుకున్న, జెకేసి ట్రస్ట్ చైర్మెన్, ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ బాధితులకు రేకులు, ఐరన్ పైపులు లను బుధవారం వితరణగా పంపించగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, సరఫరాజు, సాయి, గణేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న సేవలో ప్రభుత్వం కార్యక్రమం లో సర్పంచ్ రమేష్ కుమార్



**కాట్రేనికోన ప్రజా భూమి ప్రతినిధి :**

రైతన్న సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని ఉప్పుడి గ్రామంలో సర్పంచ్ రంబాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వం రైతులకు చేస్తున్న కార్యక్రమం ల వివరాలు తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సర్పంచ్ రమేష్ తెలిపారు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని మృదుల,గ్రామ కమిటీ అధ్యక్షులు మాగాపు పట్టాభి, నీటి సంఘం అధ్యక్షులు బండారు యేసు, సెక్రటరీ గంటి శ్రీనివాస్, పలువురు రైతులు పాల్గొన్నారు

## రైతన్న సేవలో మంచి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ

**డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం ములగపూడి లో**




**ప్రత్తిపాడు ఎమ్మెల్యే పరుపుల రాజ్యసభ సభ్యులు సానా**

**ప్రజా భూమి ప్రతినిధి రౌతులపూడి**

అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా ములగ పూడి గ్రామం లో కార్యక్రమం లో భాగంగా లబ్ధిదారులతో కలిసి బుధవారం ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం లక్ష్యాలు, ప్రయోజనాలను రైతులకు వివరించారు.ప్రభుత్వం ప్రతి ఏడాది రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ విత్తనాలు ఎరువులు సమయానికి కొనుగోలు చేసుకునేలా చేయడంతో పాటు, ఆర్థిక భారం తగ్గేలా చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు తోట నవీన్, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి సరిపల్లి రాజేష్, మండల పార్టీ ప్రెసిడెంట్ తమరాల సత్యనారాయణ, టిడిపి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.